GRAMMAR

సరళమైన భాష, అధునాతన శైలి,
వినూత్న పరిజ్ఞానము, విశేష
బోధనా పద్ధతులను మేళవించి;
6th to 10th స్టాండర్డ్ వారికే కాక....
"ఆంగ్ల వ్యాకరణము"ను
ఆర్జించుకొనగోరే
భాషాభిమానుల కొరకు......
ప్రత్యేకంగా రూపొందించిన
శీలనాత్మక...
సత్ప్రామాణిక
గ్రంథము"/.

425
KOT

'Janapriya'

ENGLISH GRAMMAR

('జనప్రియ' ఇంగ్లీష్ గ్రామర్)

ప్రచురణల రిజిస్ట్రారు
Registrar of Publications
JUN 1999
Andhra Pradesh, Hyderabad
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు

ముంగర కోటేశ్వరరావు, M.A.,

ఎడిటర్ : జనప్రియ పబ్లికేషన్స్,

తెనాలి-522 201.



☎ 08644-23037

JP PUBLICATIONS

జనప్రియ పబ్లికేషన్స్,
అగ్నికుల క్షత్రియుల వారి వీధి-II,
కొత్తపేట, తెనాలి-522 201.

'Janapriya' ENGLISH GRAMM

By : Mungara Koteswara Rao,

ముద్రణ : ఆగస్టు 1997.	Edition : **AUGUST, 1997.**
ఆస్తి హక్కులు : జనప్రియ పబ్లికేషన్స్, తెనాలి వారివి.	All rights reserved by : **Janapriya Publicatio** Tenali.
వెల : రూ॥ 24-00.	**Price :** Rs. 24-00.
ముఖ చిత్రము : వి. ఎస్. ప్రకాష్, విజయవాడ-3.	Cover Design : **V. S. PRAKASH,** Vijayawada-3.
ముద్రణ : జనప్రియ ప్రింటర్స్, తెనాలి-522 201.	Printed at : **Janapriya Printers,** Tenali-522 201.
ముఖచిత్ర ముద్రణ : సౌందరమ్ ప్రింటర్స్, చెన్నై-21.	Cover Printers : **Soundaram Printers,** Chennai-21.

ప్రతులకు : (Phone No. : 23037) For Cc

Janapriya Publications,

Agnikula Kshatriyula vari Street-II,

Ganganammapet, TENALI-522 201.

Acc No 21011

CONTENTS (విషయ సూచిక)

విషయము :	పేజ్
English Alphabet (ఆంగ్ల అక్షరమాల)	5
Sounds of Letters (అక్షర ధ్వనులు)	7
Syllable (గుణితాక్షరము)	9
Parts of Speech (భాషా భాగములు)	10
Articles (నిర్దేశ్యక విశేషణములు)	16
Kinds of Nouns (నామవాచకముల రకములు)	18
Kinds of Verbs (క్రియల రకములు)	20
Kinds of Pronouns (సర్వనామముల రకములు)	23
Kinds of Adjectives (విశేషణముల రకములు)	28
Kinds of Adverbs (క్రియా విశేషణముల రకములు)	30
Kinds of prepositions (విభక్త్యర్థకముల రకములు)	36
Kinds of Conjunctions (సముచ్చయముల రకములు)	40
Kinds of Sentences (వాక్యముల రకములు)	43
Subject and Predicate (కర్త మరియు ఆఖ్యాతము)	45
Phrases and Clauses (వాక్య భాగములు మరియు వాక్యాంగములు);	
Kinds of Phrases (వాక్యభాగముల రకములు)	47
Kinds of Clauses (వాక్యాంగముల రకములు)	49
Clauses and Sentences (వాక్యాంగములు మరియు వాక్యములు)	54
Number (వచనము);	
From Singular Form to Plural Form (ఏకవచన రూపము నుండి బహువచన రూపమునకు)	58
Gender (లింగము);	
From Masculine Gender to Feminine Gender (పుం లింగము నుండి స్త్రీ లింగమునకు)	62
Case (విభక్తి);	
Kinds of Cases (విభక్తుల రకములు)	64
Usage of Apostrophe (అపోస్ట్రఫీ ప్రయోగము)	67
Usage of Capital Letters (పెద్ద అక్షరముల ప్రయోగము)	69

విషయము : పేజీ | విషయము :

Silent Letters (అనుచ్చారిత అక్షరములు) 70
Active Voice and Passive Voice (కర్త్రర్థక మరియు కర్మార్థకము) 73
From Active Voice to Passive Voice 74
From Passive Voice to Active Voice 75
Direct Speech and Indirect Speech (ప్రత్యక్షభాషణ మరియు పరోక్ష భాషణ) 76
From Direct Speech to Indirect Speech 77
Verb-Complement (క్రియ-సమ్మానము) 82
Verb-Mood (క్రియ-రీతి) 83
Tense (క్రియాకాలము) 85
Kinds of Tenses (క్రియా కాలముల రకములు) 86
Participle (అసమాపక క్రియ) 88
Kinds of Participles (అసమాపక క్రియల రకములు) 89
Gerund (తుమున్నర్థకము) 99
Usage of Tenses 91
Tense Charts (క్రియాకాల పట్టికలు) 94
Conjugation of Verbs (క్రియారూప వి[illegible]) 95
Degrees of Comparison (తారతమ్య భావస్థితులు)
Formation of Degrees (భావస్థితుల నిర్మాణము)
Comparison Adverbs (క్రియావిశేషణముల పోలిక)
Punctuation Marks (విరామ చిహ్నములు) 1
Usage of Punctuation Marks (విరామ చిహ్నముల ప్రయోగము) 1
Same words in Different Parts of Speech (వివిధ భాషాభాగములలో అవే పదములు) 1
Formation of words (పదముల స్వరూపము);
Formation of Nouns (నామవాచకముల స్వరూపము) 1
Formation of Verbs (క్రియల స్వరూపము) 1
Formation of Adjectives (విశేషణముల స్వరూపము) 12
Diminutives (సూక్ష్మార్థక నామవాచక పదములు) 12
Confused words (తికమక పెట్టు పదములు) 13
Stress on Syllables (గుణితాక్షరముల మీద ఒత్తిడి) 13
Figures of Speech

J.P. ENGLISH GRAMMAR
(జనప్రియ ఇంగ్లీష్ గ్రామర్)

ENGLISH ALPHABET (ఆంగ్ల అక్షరమాల)

ఆంగ్ల భాషకు అక్షరములు (Letters)- 26. వీటినే.... "Alphabet (అక్షరమాల)" అని అంటారు. ఇవి రెండు రకములు: 1] Print Letters(అచ్చు అక్షరములు), 2] Script Letters (వ్రాత అక్షరములు)!

అచ్చు అక్షరములను- కేవలము పుస్తకములు వగైరా అచ్చువేయుటకు మాత్రమే ఉపయోగిస్తారు. ఇవి తిరిగి రెండు రకములుగా విభజింపబడి ఉన్నాయి. (a) Capital Letters (పెద్ద అక్షరములు), (b) Small Letters (చిన్న అక్షరములు)! వీటిని- ఈ క్రింద చూడండి!!

1] (A) Print Capital Letters(అచ్చు పెద్ద అక్షరములు):-

A B C D E F G H I J K L M N O P
Q R S T U V W X Y Z

(B) Print Small Letters (అచ్చు చిన్న అక్షరములు) :-

a b c d e f g h i j k l m n o p q r s
t u v w x y z

వ్రాత అక్షరములను- కేవలము వ్రాయుటకు మాత్రమే ఉపయోగిస్తారు. వియును రెండు రకములుగా విభజింపబడి ఉన్నాయి. (a) Capital Letters, (b) Small letters. వీటిని- ఈ క్రింద చూడండి!

2] (A) Script Capital Letters (వ్రాత పెద్ద అక్షరములు):-

A B C D E F G H I J K L M N O P Q
R S T U V W X Y Z

(B) Script Small Letters (వ్రాత చిన్న అక్షరములు):-

a b c d e f g h i j k l m n o p q r s t u v w x y z

ఏ మాటలోని అక్షరములనైనను- తెలుగులో.... ఏ అక్షరమునకు ఆ అక్షరముగా.... విడివిడిగా వ్రాస్తాము గాని.... ఆంగ్లపదములలోని అక్షరములను- కలిపి వ్రాయాలి. పదమునకు, పదమునకు మధ్యన మాత్రము- కొంచెము space (ఖాళీ) వదలాలి.

కొన్ని అక్షరముల సముదాయమును- "పదము (word)" అని అంటారు. సాధారణముగా ఏ ఆంగ్ల పదమునందైనను రెండు లేక అంతకంటే ఎక్కువ అక్షరములు ఉంటాయి. ఐతే.... ఆంగ్లభాషలో "I (నేను)", "A(ఒక)" అను రెండు 'ఏకాక్షర పదములు (Single letter words)' వుండుట విశేషము!

వాక్య ప్రారంభపదమునందలి మొదటి అక్షరమునూ మరియు మనుష్యులు, పట్టణములు, దేశములు, నదులు మున్నగు పదములకు ముందున్న మొదటి అక్షరమునూ- 'Capital letter'గా వ్రాయాలి.

ఆంగ్లభాష నందలి- 26 అక్షరములు....ఉచ్చారణను అనుసరించి- రెండు రకములుగా పిలువబడు చున్నవి. 1] Vowels (అచ్చులు), 2] Consonants (హల్లులు)!

Vowels : "A, E, I, O, U" అను ఈ ఐదు అక్షరములు- అచ్చులు! ఇవి తమంతట తామే ఉచ్చరింపబడగలవు.

Consonants : అచ్చులు కాని మిగతా 21 అక్షరములు- హల్లులు! ఇవి తమంతట తాముగా ఉచ్చరింపబడలేవు.

Semi-Vowels (ఉభయాక్షరములు లేదా అర్థ అచ్చులు) : "y, w" అను రెండు అక్షరములు- అచ్చులవలెను, హల్లుల వలెను ధ్వనించుటవలన....వీటిని "ఉభయాక్షరములు" అని అంటారు.

ఉదా॥ : 1] "Water(వాటర్); Walk (వాక్); Yard (యార్డ్); You(యు)" అను పదములయందు- పైరెండు అక్షరములు మొదట వచ్చుటవలన.... 'హల్లులు'గా ధ్వనించుచున్నవి.

2] "My (మై); sky (స్కై); Paddy (ప్యాడీ); Happy (హేపీ అను పదముల యందు-'y' చివర వచ్చుటవలన....'అచ్చు'గా ధ్వనించుచున్నది.

3] "Few (ఫ్యూ); Bow (బో); Vow (వో); Jaw (జా)" అను పదములయందు- 'w' ముందు అచ్చుతో కలసి వచ్చుటవలన. 'అచ్చు'గా ధ్వనించుచున్నది.

Sounds of Letters (అక్షర ధ్వనులు) :

1] Vowel Sounds (అచ్చు ధ్వనులు) : ఆయా అచ్చులు- ఏ విధముగా ధ్వనించునదీ.... ఈ క్రింది పట్టికలో గమనించండి!

Vowel	*Sound*	*Example* (ఉదాహరణము)
A :	ఏ	rate (రేట్), date (డేట్).
	ఆ	card (కార్డ్), part (పార్ట్).
	యా	cat (క్యాట్), hand (హ్యాండ్).
E :	అ	pearl (పర్ల్), learn (లర్న్).
	ఈ	treat (ట్రీట్), seat (సీట్).
	ఎ	red (రెడ్), bed (బెడ్).
I :	అ	first (ఫస్ట్), bird (బర్డ్).
	ఇ	pin (పిన్), stick (స్టిక్).
	ఐ	kind (కైండ్), kite (కైట్).
O :	ఆ	cot (కాట్), box (బాక్స్).
	ఉ	book (బుక్), look (లుక్).
	ఊ	stool (స్టూల్), root (రూట్),
	ఓ	stone (స్టోన్), close (క్లోజ్).
	ఔ	mouse (మౌస్), house (హౌస్).
U :	అ	cut (కట్), shut (షట్).
	ఉ	push (పుష్), put (పుట్).
	యూ	duty (డ్యూటీ), tutor (ట్యూటర్).

2] Consonant sounds (హల్లు ధ్వనులు): ఆయా హల్లులు- ఏ యే విధముగా ధ్వనించునదీ.... ఈ క్రింది పట్టికనందు గమనించండి!

హల్లు :	ధ్వని :	ఉదాహరణ :
B :	బ్	bottle (బాటిల్), baby (బేబీ).
C :	స్	notice (నోటీస్), city (సిటీ).
	క్	chemist (కెమిస్ట్), copper (కాపర్).
	చ్	cheap (చీప్), chicken (చికెన్).
	ష్	Machine (మెషీన్), chivilry (షివల్రీ).
D :	డ్	down (డౌన్), day (డే).
F :	ఫ్	finger (ఫింగర్), fate (ఫేట్).
G :	గ్	dog(డాగ్), goat (గోట్).
	జ్	merge (మెర్జ్), urge (అర్జ్).
	ఫ్	laugh (లాఫ్), enough (ఇనఫ్).
H :	హ్	horse (హార్స్), hot (హాట్).
J :	జ్	jump (జంప్), jolly (జాలీ).
K :	క్	key (కీ), kick (కిక్).
L :	ల్	lock (లాక్), long (లాంగ్).
M :	మ్	monkey (మంకీ), mice (మైస్).
N :	న్	name (నేమ్), neck (నెక్).
P :	ప్	post (పోస్ట్), pen (పెన్).
	ఫ్	graph (గ్రాఫ్), phone (ఫోన్).
Q :	క్వ్	quit (క్విట్), quite (క్వైట్).
R :	ర్	roof (రూఫ్), road (రోడ్).
S :	స్	school (స్కూల్), slate (స్లేట్).
	ష్	shot (షాట్), state (స్టేట్).
T :	ట్	tea (టీ), ticket (టికెట్).
	థ్	thick (థిక్), thing (థింగ్).
	ద్	that (దట్), there (దేర్).
	ష్	mention (మెన్షన్), section (సెక్షన్).

V :	వ్	vote (వోట్), vacant (వేకెంట్).
W :	వ్	ward (వార్డ్), well (వెల్).
X :	క్స్	fix (ఫిక్స్), six (సిక్స్).
	జ్	Example (ఎగ్జాంపుల్), Examination (ఎగ్జామినేషన్).
Y :	య్	joy (జాయ్), yard (యార్డ్).
	ఈ	forty (ఫోర్టీ), copy(కాపీ).
	ఐ	by (బై), type (టైప్).
Z :	జ్	Zebra (జీబ్రా), Zeal (జీల్).

SYLLABLE(గుణితాక్షరము):- పలుకదగిన 'ఒక అచ్చుగల- అక్షర సముదాయము'ను గానీ, 'ఒక్కసారిగా ఉచ్ఛరించదగిన మాట'నుగానీ, 'మాటలోని భాగము'నుగానీ- "syllable (సిలబుల్)" అని అంటారు. ఒకే అచ్చుతోగానీ లేదా అచ్చు ధ్వనినిచ్చు అచ్చుల సముదాయముతో గానీ లేదా అచ్చు ధ్వనితో వున్న హల్లులతో గానీ- 'syllables' ఏర్పడుతాయి. పదమును- ఉచ్చరించునపుడు.... ఆ పదమును- 'syllables'గా విడదీసిన ఎడల.... పలుకుటకు, సులభముగా ఉంటుంది. ఇదే విధముగా.... పదములను వ్రాయునపుడు- spelling సులువుగా అర్థమౌతుంది. ఉదాహరణకు.... ఈ క్రింది పదములను- syllablesగా ఎలా విడదీసినదీ గమనించండి!

1] shower (sho-wer=ష-వర్), 2] power (po-wer=ప-వర్), 3] beyond (be-yond=బి-యాండ్), 4] brother (bro-ther=బ్ర-దర్), 5] either (ei-ther=ఐ-దెర్), 6] examination (exa-mi-na-tion=ఎగ్జా-మి-నే-షన్).

పై పదములలో.... 1 నుండి 5 వరకు- రెండు syllables గాను, ఆరవ పదము- నాలుగు syllables గాను విడదీయబడినవి. cat, rat, out, put, dog, మొ॥నవి- "ఒకే అచ్చుతో ఏర్పడి, ఒకే syllableతో కూడిన మాటల"ని గ్రహించవలెను.

PARTS OF SPEECH
(భాషా భాగములు)

ఆంగ్ల భాషనందలి పదములన్నియు- ఆ యా వాక్యములందు ఉపయోగించ బడిన విధమును బట్టి.... ఎనిమిది భాగములుగా విభజింపబడినాయి. వీటినే.... "Parts of Speech (భాషా భాగములు)" అని అంటారు.

1] Noun (నామవాచకము), 2] Verb(క్రియ), 3] pronoun(సర్వనామము), 4] Adjective (విశేషణము), 5] Adverb (క్రియా విశేషణము), 6] preposition (విభక్త్యర్థకము), 7] conjuction (సముచ్చయము), 8] Interjuction (భావోద్రేక ప్రకటనార్థకము)" అను ఈ ఎనిమిదీ- భాషాభాగమునందలి ఎనిమిది భాగములు!

1] NOUN(నామవాచకము) :- మనుష్యులు, జంతువులు, పట్టణములు, నదులు, దేశములు మున్నగువాటి నామము(పేరు)లను తెలుపు పదములను- "నామవాచకములు (Nouns)" అని అంటారు.

(నిర్వచనము) *Definition*:- A noun is the name of a person, place or thing etc.

ఉదా॥ :- 1] Suman (సుమన్)= మనిషి పేరు! 2] India (ఇండియా)= దేశము పేరు! 3] Godavari (గోదావరి)= నది పేరు! 4] Tenali (తెనాలి) పట్టణము పేరు! 5] Chair (కుర్చీ)=వస్తువు పేరు! ఉదాహరణకు ఈ క్రింది వాక్యములను గమనించండి!

1] **Rama** is a good **boy** (రాముడు మంచి బాలుడు).

2] **Sita** sings well (సీత చక్కగా పాడుతుంది).

3] The **book** is in the **bag** (పుస్తకము సంచిలో ఉన్నది).

4] **Mangoes** are sweet (మామిడి పండ్లు- తీయన)!

5] **Tenali** is a big **town** (తెనాలి పెద్ద పట్టణము)!

పై వాక్యములనందలి "Rama, boy, Sita, book, bag, mangoes, Tenali, town" అను పదములు- "Nouns" అని అర్థమైనది కదూ!

2] VERB (క్రియ) :- చేతలను, స్థితులను, కలిగియుండుటను తెలియజేయు పదములను- "verbs (క్రియలు)" అని అంటారు.

Def. :- A word which expresses doing, being or possessing is called a verb!

ఉదా॥ :- 1] eat (తినుట)='చేత(పని)'ని తెలియజేస్తున్నది. 2] is (ఉన్నది) = 'స్థితి'ని తెలియజేస్తున్నది. 3] have (కలిగియుండు)= 'కలిగి యుండుట'ను తెలియజేస్తున్నది. 4] kill (చంపుట)='పని'ని తెలియ జేస్తున్నది. 5] was (ఉండెను)='స్థితి'ని తెలియ జేస్తున్నది. ఉదాహరణకు- ఈ క్రింది వాక్యములను గమనించండి!

1] The ball **is** round (బంతి గుండ్రముగా ఉన్నది).

2] Who **sits** on the bench (బల్లమీద కూర్చున్నది ఎవరు)?

3] Gopi **killed** a bird (గోపి పక్షిని చంపాడు).

4] He **owns** a building (అతడు ఒక మేడను కలిగియుండెను).

5] The maid **brings** water (పనిమనిషి నీరు తెచ్చును).

పై వాక్యములందలి- "is, sits, killed, owns, brings" అను పదములు- 'verbs' ఎలా ఐనదీ తెలిసినది కదూ!

3] PRONOUN(సర్వనామము) :-

నామవాచకములకు బదులుగా ఉపయోగించు పదములను- "Pronouns(సర్వనామములు)"అని అంటారు. ఒకే నామవాచకమును- పదే పదే వాడనవసరము లేకుండా.... ఇవి సాయపడతాయి.

Def.: A pronoun is a word which is used instead of a noun.

ఉదాహరణకు- ఈ క్రింది ప్రయోగము (Usage) లను చూడండి!

1] He (అతడు), It (అది, దానిని) :-

Ex.: Suresh bought an apple. **He** gave **it** to Ramesh (సురేష్ ఏపిల్‌ను కొన్నాడు. అతడు దానిని రమేష్‌కి ఇచ్చాడు).

పై వాక్యమునందు- "He" అనునది- 'Suresh'కు బదులుగాను, "it" అనునది- 'an apple' కు బదులుగానూ ఉపయోగించబడినవి.

2] She (ఆమె), Her (ఆమెయొక్క):-

Ex. :Ravali has a Maruthi Car. **She** presented **it** to **her** sister (రవళికి- మారుతికార్ ఉన్నది. ఆమె దానిని- తన సోదరికి బహూకరించినది). "She" అనునది- Ravali కి బదులుగానూ, "It" అనునది- "Maruthi

car" కు బదులుగాను, "her" అనునది- Ravi కి బదులుగానూ ఉపయోగించబడినవి.

3] They (వారు) :-

Ex.: Raju and Ranjith are friends! **They** are Cricketers (రాజు మరియు రంజిత్‌లు స్నేహితులు! వారు- క్రికెట్ ఆటగాళ్ళు)!!

"They" అనునది- Raju and Ranjith లకు బదులుగా వాడబడినది.

ఉదాహరణకు- ఈ క్రింది మరికొన్ని వాక్యములను పరిశీలించండి!

1] **I** am a boy (నేను బాలుడను)! 2] **you** are a teacher (మీరు- ఉపాధ్యాయులు)! 2] **He** went to Tenali (అతడు తెనాలి వెళ్ళాడు). 4] **She** is a dancer (ఆమె నర్తకి)! 5] **They** are playing tennis (వారు- బంతులాట ఆడుతున్నారు).

పై వాక్యమునందలి- "I, you, He, She, They" అను పదములను.... నామవాచకములకు బదులుగా ఉపయోగించబడిన "Pronouns"అని గ్రహించారు కదూ!

4] ADJECTIVE (విశేషణము) :- నామవాచకముల యొక్క గుణమునుగానీ లేదా పరిమితిని గానీ లేదా సంఖ్యను గాని తెలియజేయు పదములను "Adjectives" అని అంటారు.

Def.:-An Adjective is a word which tells the quality, quantity or number of a noun.

ఉదా॥ :- 1] Red (ఎరుపు), 2] Little (కొంచెము), 3] Five (ఐదు), 4] Beautiful (అందమైన), 5] Big (పెద్ద), 6] Soft (మెత్తని).

ఉదాహరణకు- ఈ క్రింది వాక్యములను గమనించండి!

1] Swetha is a **beautiful** girl (శ్వేత- అందమైన అమ్మాయి)!

2] The Earth is **round** (భూమి గుండ్రముగా ఉన్నది).

3] There are **thirty** boys in the class room(తరగతి గదిలో- ముప్పది మంది బాలురు ఉన్నారు).

4] Anand is a **short** boy (ఆనంద్- పొట్టిబాలుడు)!

5] Yammuna is a **good** dancer (యమున- మంచి నర్తకి)!

పై వాక్యముల యందలి- "beautiful, round, thirty, short, good" అను పదములను- Adjectives గా ఎలా ఉపయోగించినదీ గ్రహించారు కదూ!

5] ADVERB(క్రియా విశేషణము):- "ఎప్పుడు, ఎక్కడ, ఎలా, ఎంత వరకు" అను క్రియల పరిమితినీ; విశేషణముల పరిమితినీ లేదా ఇతర క్రియా విశేషణముల పరిమితిని గురించి తెలియజేయు పదములను- "Adverbs" అంటారు.

Def. :-An Adverb is a word which describes a verb, an adjective or another adverb.

Ex.:- 1] Chitra sings **sweetly** (చిత్ర- తీయగా పాడుతుంది). ఈ వాక్యములోని.... "sings" అను verb ను- "sweetly" అను adverb- విశేషించి తెలుపుచున్నది.

Ex.:- 2] Sasi is a **very** good girl (శశి- చాల మంచి బాలిక)! ఈ వాక్యమునందలి... "good" అను adjective ను- "very" అను adverb విశేషించి తెలుపుచున్నది.

3] Jayaram teaches **very loudly** (జయరాం బిగ్గఱగా బోధిస్తాడు). ఈ వాక్యమునందలి "loudly" అను Adverb ను- "very" అను క్రియా విశేషణము విశేషించి తెలుపుచున్నది. ఉదాహరణకు- ఈ క్రింది కొన్ని వాక్యములను పరిశీలించండి!

1] Sujatha came **yesterday** (సుజాత- నిన్న వచ్చినది). 2] The child is crying **loudly** (బిడ్డ బిగ్గఱగా ఏడుస్తున్నది). 3] My mother walks **very slowly** (మా అమ్మ- చాల నెమ్మదిగా నడుస్తుంది). 4] Vandana writes **well**(వందన- చక్కగా వ్రాస్తుంది). 5] Ramya loves Raghu **deeply** (రమ్య....రఘును- గాఢముగా ప్రేమిస్తున్నది). ఈ వాక్యములలోని "yesterday, loudly, very, slowly, well, deeply" అను పదములు- Adverbs గా ఎలా ఉపయోగించబడినవో.... గ్రహించారు కదూ!

6] Preposition (విభక్త్యర్థకము):- దాదాపుగా తెలుగు 'విభక్తి ప్రత్యయము' అన్నియు- prepositions గా పనిచేస్తాయి. తెలుగులో.... ఈ ప్రత్యయములు- నామవాచకమునకు గాని, సర్వనామ పదమునకు గాని తరువాత వస్తాయి. గానీ ... ఆంగ్లభాషలో ఐతే.... ముందే వస్తాయి. నామవాచకమునకు, నామ వాచకమునకు మధ్యనగల సంబంధమును లేక సర్వనామము, విశేషణమునకు మధ్యన గల సంబంధమును లేక నామవాచక, సర్వనామ పదములకూ- మరోభాషాభాగ పదము

నకు మధ్యనుగల సంబంధమును తెలుపు పదములను.... "prepositions" (విభక్త్యర్థక పదములు)"అని అంటారు (A preposition is a word which shows the relationship between a noun or pronoun and some other word).

Ex.:- 1] The pen is **in** the pocket (కలము జేబులో వున్నది). ఈ వాక్యములోని.... "pen", "pocket" అను రెండు noun ల మధ్యనున్న సంబంధమును- "in" అను preposition తెలియజేస్తున్నది.

2] Sudha is kind **to** me (సుధ నాపట్ల సానుభూతితో వున్నది). ఈ వాక్యము లోని "me" అను pronoun, కు, "kind" అను adjective నకు మధ్య గల బాంధవ్యమును- "to" అను preposition సూచించు చున్నది.

3] Kaveri came **from** Mumbai (కావేరి ముంబాయి నుండి వచ్చెను). పై వాక్యములోని- "came" అను verb నకు, "Mumbai" అను noun కు మధ్యగల సంబంధమును- "from" అను preposition తెలియజేయుచున్నది.

ఉదాహరణకు- ఈ క్రింది మరికొన్ని వాక్యములను గమనించండి!

1] The sun rises **in** the east (సూర్యుడు తూర్పున ఉదయించును). 2] He spoke **to** his brother (అతడు తన సోదరునితో మాట్లాడెను). 3] I met Santhi **at** the college gate (నేను కాలేజ్ గేట్‌వద్ద శాంతిని కలిసి కొన్నాను). 4] She fell **into** the river (ఆమె నదిలోకి పడిపోయినది). 5] The tree is **near** the compound wall(చెట్టు ప్రహరీగోడకు దగ్గరగా వున్నది). ఈ వాక్యములందలి- "in, to, at, into, near" అను పదములు ఎట్లు prepositions గా మారినదీ అర్థమైనది కదా!

7] Conjunction (సముచ్చయము):- రెండు లేక అంతకంటె ఎక్కువ మాటలను లేక వాక్యములను కలుపుటకు ఉపయోగించు పదములను "conjun. ctions" అంటారు.(A conjunction is a word which is used to join words or sentences together).

Ex.:- 1] Preethi **and** Sruthi are sisters (ప్రీతి మరియు శ్రుతి సోదరీమణులు)! ఈ వాక్యములో- "Preethi", "Sruthi"అను మాటలను "and" అను పదము కలుపుచున్నది.

2] Give me a pen **or** pencil (కలము లేదా సీసపు పుల్లను నాకు ఇవ్వండి)! ఈ వాక్యము నిజమునకు- "Give me a pen", "Give me a pencil" అను రెండు వాక్యముల కలయిక! ఈ రెండు వాక్యములను- "or" అను పదము ఒకే వాక్యముగా కలుపుతున్నది.

3] Padma is clever **but** lazy (పద్మ తెలివైనదే గాని ... సోమరి)! ఈ వాక్యము- "Padma is clever", "Padma is lazy" అను రెండు వాక్యముల కలయిక! "but" అను పదము- రెండు వాక్యములనూ కలుపుచున్నది. మరింత అవగాహనకు ఈ క్రింది వాక్యములను కూడ పరిశీలించండి!

1] Suseela **and** Janaki are good singers (సుశీల మరియు జానకి మంచి గాయనీ మణులు)! 2] Use pen **or** pencil (కలము లేక సీసపు పుల్లను ఉపయోగించుము)! 3] Shyam is poor **but** honest(శ్యామ్ పేదవాడు గానీ.... నిజాయతీపరుడు)! 4] The train started **before** I reached the railway station (నేను రైల్వే స్టేషన్ చేరుటకు ముందుగానే ... ట్రెయిన్ బయలుదేరినది. 5] **When** the teacher entered the class, the students got up (ఉపాధ్యాయుడు- తరగతి గదిలోనికి ప్రవేశించగానే.... విద్యార్థులు నిలబడ్డారు). ఈ వాక్యములందలి.... "and, or, but, before, when" అను పదములు- 'conjunctions' గా ఎట్లు ఉపయోగించబడినవో అవగాహనమైనది కదూ!

8] Interjection (భావోద్రేక ప్రకటనార్థకము) :- అకస్మాత్తుగా కలుగు సంతోషము, సంతాపము, భయము, ఆశ్చర్యము మున్నగు మానసిక భావములను ప్రకటించుటకు ఉపయోగపడు పదములను- "Interjections" అని అంటారు. (An Interjection is a word which expresses sudden feelings like surprise, sorrow, fear, joy, etc.,).

Ex.:- 1] **Alas!** She is dead (అయ్యో! ఆమె చనిపోయినదే)!? ఈ వాక్యములో "Alas" అను పదము- సంతాపమును తెలియజేస్తున్నది.

2] **Hurrah!** Padma wonthe championship (శభాష్! పద్మ పోరాట బహుమతిని గెలుచుకొన్నది)!! ఈ వాక్యములో "Hurrah" అనుపదము- సంతోషమును తెలియజేసున్నది.

3] **Ah!** How beautiful is this building (ఆహా! ఈ మేడ ఎంత బాగున్నది)!? ఈ వాక్యములో.... "Ah" అను పదము- ఆశ్చర్యమును తెలియ జేస్తున్నది. ఈ క్రింది మరికొన్ని ఉదాహరణలను కూడ గమనించండి!

1] **Alas!** Is it your mother who met in the accident (అయ్యో! ప్రమాదములో చిక్కుకున్నది- మీ అమ్మగారేనా)?! 2] Oh! Are You the new typist (ఓహో! నీవేనా.... క్రొత్త టైపిస్టువి)?! 3] Hurrah! you have got the state rank(శభాష్! నీవు రాష్ట్రస్థాయిని తెచ్చుకొన్నావ్)!! ఈ వాక్యము లలో.... "Alas, Oh, Hurrah" అను పదములు- 'Interjections' గా ఎలా ఉపయోగించబడినవో.... అర్థమైనది కదూ!

Articles (నిర్దేశ్యక విశేషణములు)

"A or An" మరియు "The"అను ఈ మూడు పదములు- Adjectives ఐనను.... ఆంగ్ల భాషలో వీటి ప్రాధాన్యతను గుర్తించి, వీటికి ఒక ప్రత్యేక స్థానమును కల్పించి, "Articles=(వస్తువులు)"అను పేరు పెట్టారు. కొంతమంది ఆంగ్ల వ్యాకరణ పండితులు- ఏకముగా వీటిని.... తొమ్మిదవ భాషాభాగము (9th Parts of speech) గా పేర్కొనుటయూ జరిగినది (ఈ అభిప్రాయము- అంగీ కార యోగ్యము కాదు గానీ....వీటి ప్రాధాన్యత అట్టిది).

Kinds of Articles :- నిర్దిష్టత, అనిర్దిష్టతలను అనుసరించి- వీటిని రెండు విధములుగా విభజించారు. 1] "A or An" అనునవి Indefinite (అనిర్దిష్టత) Article, 2] "The"అనునది- Definite (నిర్దిష్టత) Article.

ఈ Articles ను- ఏ ఏ సందర్భములలో.... ఎలా ఉపయోగించుకోవాలో తెలిసికొనే ముందు.... ఈ క్రింది అంశములను గమనించండి!

దాదాపు ఆంగ్లభాషలోని పదములన్నియు "a, e, i, o, u" అను ఐదు అచ్చులతో ఏర్పడినవే! దరిదాపుగా- ఏదో ఒక అచ్చు లేకుండా.... ఆంగ్లపదములు ఏర్పడవు. ఐతే.... చాల అరుదుగా.... "cry, fry, fly, sky" వంటి కొన్ని పదములు మాత్రము.... అచ్చులు లేకుండా ఏర్పడుట ఒక విశేషము! ఆంగ్ల పద ములలోని అక్షరములు- 'అచ్చుధ్వని'ని లేదా 'హల్లు ధ్వని'ని కలిగి ఉంటాయి. పదముల యందలి తొలి అక్షరముల ఉచ్చారణ ధ్వనిని బట్టి.... articles వాడుక ఉండును.

Usage of 'A' or 'An' ('ఎ' లేదా 'యాన్' ల ఉపయోగము):-

1] అచ్చుతోగాని లేక అచ్చుధ్వనితో గాని ప్రారంభించబడు 'Singular Number Common Noun(ఏకవచన జాతి నామవాచకము)' లకు ముందు- 'An'ను ఉపయోగించాలి.

Ex.:- An eye, An ass, An orange, an umbrella, an idol etc.

2] హల్లుతో గానీ, హల్లు ధ్వనితో గానీ ప్రారంభింపబడు 'ఏకవచన జాతినామవాచక' పదములకు ముందు- 'A' ను ఉపయోగించాలి. Ex. :- A bench, A chair, A donkey, A fox, A soldier, A union (యూనియన్) etc.

3] ఏ నామవాచక పదమైనను "H" అను హల్లుతో ప్రారంభింపబడి, ఉచ్చారణలో....ఆ 'H'- పలుకనప్పుడు.... ఆ పదమునకు ముందు-'An'ను ఉపయోగించాలి. *Ex.* :- An *honest* (ఆనెస్ట్) man, An *hour* (అవర్), An *heir* (ఎయర్) etc.

4] "U" అను అచ్చుతో ప్రారంభింప బడిననూ లేదా "యూ" అని ఉచ్చరింపబడెడు నామవాచక పదములకు ముందు- "A"ని ఉపయోగించాలి. *Ex.* :- A *unifom* (యూనిఫామ్), A *university* (యూనివర్శిటీ), A *European* (యూరోపియన్) etc.

5] **"One"** అను పదము- అచ్చుతో ప్రారంభింపబడిననూ ... ఉచ్చారణలో "వన్" అను హల్లు ధ్వని వచ్చుటవలన....దీనికి ముందు- 'A'ని ఉపయోగించాలి.
Ex. :- A one (వన్) rupee note, A one (వన్) rupee coin etc.

Usage of 'The' (ది/ద ఉపయోగము):-

1] సృష్టిలో.... ఏకత్వమును తెలుపు nouns కు ముందు- 'The'ని ఉపయోగించాలి. *Ex.*:- The Sun, The Moon, The Earth, The Sky etc.

2] సముద్రములు, పర్వతములు, నదులు, అఖాతములు మున్నగువాని పేర్లకు ముందు- 'The' ని ఉపయోగించాలి. *Ex.*:- The Atlantic (సముద్రము), The Himalayas (పర్వతములు), The Ganges (నది), The Bay of Bengal (అఖాతము) etc.

3] ప్రసిద్ధ గ్రంథముల పేర్లకు ముందు- 'The' ని ఉపయోగించాలి. *Ex.* :- The Bible, The Koran, The Ramayan, The Mahabharath etc,

4] 'జాతి ప్రవృత్తి 'ని- ఏక మొత్తముగా నిర్దేశించి చెప్పు ఏక వచన నామవాచకము లకు ముందు.... 'The'ని ఉపయోగించాలి *Ex.* :- The cow is a domestic animal.

5] "ఫలానా వ్యక్తి" లేదా "ఫలానా వస్తువు" అను అర్థము వచ్చు పదములకు ముందు- 'The' ని ఉపయోగించాలి. *Ex.*:- The book you presented me was too good.

6] Superlative degree (అత్యున్నతస్థితి)లో వున్న adjective కి ముందు- 'The' ని ఉపయోగించాలి. *Ex.*:- Mumbai is the most populated city in India. 7] "The" అనునది-అచ్చుకు ముందుగానీ, అచ్చు ధ్వనికి ముందుగానీ వచ్చిన ఎడల.... "ది" అని పలకాలి. *Ex.* :- The (ది) egg.The honest (ది ఆనెస్ట్) 8] "The" అనునది- హల్లుకు ముందుగానీ, హల్లుధ్వనికి ముందుగానీ వచ్చిన ఎడల...."ద" అని పలకాలి. *Ex.*: The (ద) poor. The (ద) usage.

Kinds of Nouns (నామవాచకముల రకములు)

Nouns ను- వాక్యములయందు వాడు పద్ధతిని బట్టి . వీటిని- ఐదు రకములుగా విభజించారు. అవి ఏవనగా.... 1] Proper Noun, 2] Common Noun, 3] Collective Noun, 4] Material Noun, 5] Abstract Noun, ఈ ఐదింటిలో.... మొదటి నాలుగు రకములను- "Concrete Nouns (స్వరూప నామవాచకములు)" అని అంటారు.

1] Proper Noun (వ్యక్తి లేక సంజ్ఞా నామవాచకము) :- ప్రత్యేకముగా ఒక వ్యక్తికి గానీ, ఒక పట్టణమునకు గానీ లేదా ఒక స్థలము, వస్తువు, దేశము, నది మున్నగు వానికి చెందు పేరులను మాత్రమే- "Proper Nouns" అని అంటారు. *Ex.*:- Ramani (రమణి)=ఒక వ్యక్తి పేరు! Delhi (ఢిల్లీ)= ఒక పట్టణము పేరు! India(ఇండియా)=ఒకదేశము పేరు! Akbar (అక్బర్)= ఒక చక్రవర్తిపేరు!

2] Common Noun (జాతి నామవాచకము) : ఒకే జాతికి చెందిన- ప్రతివారికీ, ప్రతిదానికీ, ప్రతి వస్తువుకూ వర్తించు పేరులను- "Common Nouns" అని అంటారు. *Ex.*:- cat, rat, city, town, table, chair, girl, boy, man, woman etc.

3] Collective Noun (సమూహ నామవాచకము):- మనుష్యులు, జంతువులు లేదా వస్తువుల సమూహమును తెలుపు పేరులను- "Collective Nouns" అని అంటారు. *Ex.:-* Army (సైనికుల సమూహము)! Crowd, Mob (మనుష్యుల సమూహములు)! Herd, Flock (జంతువుల సమూహము)! Pack, Bunch (వస్తువుల సమూహము)!

4] Material Noun (ద్రవ్య లేక పదార్థ నామవాచకము):- ముద్దగా ప్రోగుగా, సుద్దగా, కుప్పగా, ద్రవముగా, వాయువుగా విడిపోకుండా వున్న పదార్థ ముల పేరులను-"Material Nouns" అని అంటారు. *Ex.:* Oil, Milk, Gas, Gold, Silver, Mud, Water, Iron, Coal, Sand, Chalk Rice, Paddy, Wheat etc.

5] Abstract Noun (గుణ నామవాచకము):- పిరికి తనము, మంచి తనము, పొదుపరి తనము మున్నగు గుణముల పేరులను; శాస్త్రములు లేక కళల పేరులను; పరుగు, నడక, చూపు మున్నగు పనుల పేరులను; కుంటితనము గ్రుడ్డితనము, ముసలితనము వగైరా స్థితుల పేరులను- "Abstracts nouns" అని అంటారు. ఉదాహరణకు- ఈ క్రింది పదములను చూడండి!

1] goodness (మంచితనము), hardness (గట్టితనము), whiteness (తెల్ల దనము), redness (ఎఱ్ఱదనము) మున్నగునవి గుణముల పేర్లు!

2] movement (చలనము, కదలిక); walk (నడక), sight (చూపు), theft (దొంగతనము) మున్నగునవి పనుల పేర్లు!

3] Childhood (చిన్నతనము), oldness (ముసలితనము), poverty (పేద రికము), richness (సంపన్నత్వము) మున్నగునవి స్థితుల పేర్లు!

4] music (సంగీతము), dance (నృత్యము), literature (సాహిత్యము) మున్నగునవి కళల పేర్లు!

5] Grammer (వ్యాకరణము), Geogrophy (భూగోళము), Palmistry (హస్తరేఖాశాస్త్రము) మున్నగునవి శాస్త్రముల పేర్లు!

Note (గమనిక) : సాధారణముగా ఈ Abstract Nouns- 'Adjectives', 'Verbs', 'Common Nouns' నుండి ఏర్పడతాయి. ఉదాహరణకు ఈ క్రింది పట్టికను గమనించండి!.

Adjective (విశేషణము) :	*Abstract Noun* (గుణనామము)
good (మంచి)	goodness (మంచితనము)
old (ముసలి)	oldness (ముసలితనము)
hard (గట్టి)	hardness (గట్టితనము)
poor (పేద)	poverty (పేదరికము)

Verb (క్రియ) :	*Abstract Noun* :
see (చూచు)	sight (చూపు)
think (ఆలోచించు)	thought (ఆలోచన)
obey (విధేయత చూపు)	obedience (విధేయత)
grow (పెరుగుట)	growth (పెరుగుదల)

Common Noun (జాతి నామము) :	*Abstract Noun* :
child (శిశువు)	childhood (శైశవదశ)
friend (మిత్రుడు)	friendship (మైత్రి)
slave (బానిస)	slavery (బానిసత్వము)
man (మనుష్యుడు)	manhood (మనుష్యత్వము)

Kinds of Verbs (క్రియల రకములు)

చేయు పనినిబట్టి, వాటి స్వభావమును అనుసరించి- 'క్రియల'ను.... ఎనిమిది రకములుగా విభజించారు. అవి ఏవనగా.... 1] **Transitive verb** (సకర్మక క్రియ), 2] **Intransitive verb** (అకర్మక క్రియ), 8] **Finite verb** (సమాపక క్రియ), 4] **Infinitive verb** (అసమాపక క్రియ), 5] **Weak verb** (దుర్బల క్రియ), 6] **Strong verb** (ప్రబల క్రియ), 7] **Principal verb** (ముఖ్య క్రియ), 8] **Auxiliary verb** (సహాయక క్రియ)!

1] Transitive Verb:- 'కర్త (subject)' చేయు పనియొక్క ప్రభావమును- 'కర్మ (object)' కు చెందునట్లుగా ఉపయోగించబడు క్రియలను.... "**Transitive Verbs** (సకర్మక క్రియలు)"అని అంటారు. అనగా....కర్మ సాయముచే అర్థమునిచ్చు క్రియలు! ఉదాహరణకు- ఈ క్రింది వాక్యములను చూడండి!

1] Radha *gives* tea to her guests (రాధ ఆమెయొక్క అతిథులకు

తేనీరు ఇస్తుంది). ఈ వాక్యములో.... 'కర్త' (Radha) చేసిన పని- 'ఇచ్చుట (gives)'! ఈ క్రియ- "her guests (ఆమెయొక్క అతిథులు)" అను కర్మకు చెందినది.

2] Revathi *reads* the Ramayana everyday (రేవతి ప్రతిరోజూ రామాయణమును చదువుతుంది). ఈ వాక్యములో.... 'కర్త (Revathi)' చేసిన పని- చదువుట (reads) ! ఈ క్రియ- "The Ramayana (రామాయణము)" అను కర్మకు చెందినది.

2] Intransitive Verb:- కర్మ సహాయము లేకుండానే అర్థమునిచ్చు క్రియలను- "Intransitive Verbs (అకర్మక క్రియలు)" అని అంటారు. ఉదాహరణకు- ఈ క్రింది వాక్యములను గమనించండి!

1] Ooha *weeps* loudly(ఊహ బిగ్గరగా ఏడుస్తుంది). ఈ వాక్యములో.... కర్మలేదు. ఐనను.... క్రియ అర్థము నిచ్చుచున్నది.

2] Usha *runs* fast (ఉష వేగముగా పరుగెత్తుతుంది). ఈ వాక్యములో- కర్మ లేకపోయిననూ ... క్రియ అర్థము సంపూర్ణముగానే వున్నది.

3] Finite Verb :- ఏ క్రియా పదము లేనిదే ...వాక్యార్థము పూర్తికాదో.... అట్టి క్రియాపదము(verb)లను "Finite Verbs (సమాపక క్రియలు)" అని అంటారు. ఈ క్రింది ఉదాహరణ వాక్యములను చూడండి!

1] They **go** to office (వారు ఆఫీస్‌కు వెళతారు). ఈ వాక్యములో.... క్రియాపదము- 'go'! ఇది లేకున్నచో- "They to office (వారు ఆఫీస్‌కు....)" ఔతుంది. ఈ వాక్యము అర్థరహిత మగును.

2] The girls **play** chess (బాలికలు చదరంగము ఆడుతారు). ఈ వాక్యములో- "play" అను క్రియాపదము లేకున్న.... వాక్యార్థము పూర్తికాదు.

4] Infinitive Verb :- 'Simple present tense'రూపములకు ముందు- "to" అను 'preposition' ను కలుపుటచే ఏర్పడు క్రియా పదము (verb) లను.... "Infinitive Verbs" అని అంటారు. ఈ క్రింది ఉదాహరణలను చూడండి!

1] I like *to go* to cinemas (సినిమాలకు వెళ్ళుట నాకు ఇష్టము)!

2] Her habit is *to rise* early [illegible]

3] *To walk* short distances is a good exercise (కొద్దిదూరములను నడచుట మంచి వ్యాయామము)!

5] Weak Verb :- ఏ ముఖ్య క్రియాపదమైనను- present tense నుండి, past tense రూపమును పొందునపుడు '-d', '-ed' '-t' మున్నగు suffix లలో.... ఏదో ఒక దానిని చేర్చుకొనిన అట్టి క్రియలను-"Weak Verbs (దుర్బల క్రియలు)" అని అంటారు. ఉదాహరణకు- ఈ క్రింది పట్టికను చూడండి!

Present Tense		*Past Tense*	*adding Suffix*
1] walk	–	**walked**	(-ed)
2] talk	–	**talked**	(-ed)
2] believe	–	**believed**	(-d)
4] receive	–	**received**	(-d)
5] send	–	**sent**	(-t)
6] lend	–	**lent**	(-t)

6] Strong Verb :- ముఖ్య క్రియలు (Principal Verbs)- present tense నుండి- past tense రూపము పొందునపుడు....ఆ ముఖ్యక్రియల 'లోపలి అచ్చులు (inside vowels)' మారిన ఎడల.... అట్టి క్రియలను- "strong verbs (ప్రబల క్రియలు)" అని అంటారు.

Ex. :- 1] Come (present tense), Came (past tense). ఈ క్రియలో.... "o" అను లోపలి అచ్చు 'a' గా మారినది. 2] know (present tense), knew (past tense) ఈ క్రియలో "o" అను లోపలి అచ్చు- 'e'గా మారినది,

7] Principal Verb :- సహాయక క్రియల అవసరము లేకుండా.... తనకు తానుగా- స్వయముగా అర్థమును ఇవ్వగలిగిన క్రియలను- "principal verbs (ముఖ్య క్రియలు)" అని అంటారు.

Ex. :- Cow *eats* grass (ఆవు గడ్డిని తింటుంది). 2] Kumble *plays* cricket (కుంబ్లే క్రికెట్‌ను ఆడుతాడు). 3] Our grand-father *tells* stories (మా తాతగారు- కథలను చెప్పుతారు).

8] **Auxiliary Verb**:- ముఖ్యక్రియలు (principal verbs)- రకరకముల tense రూపములు పొందుటకు సహాయపడు క్రియలను.... "Auxiliary Verbs (సహాయక క్రియలు)" అని అంటారు.

అవి ఏవనగా ... "1] Be, 2] Have, 3] Do, 4] Can, 5] May, 6] Will, 7] Shall, 8] Must" అను ఈ క్రియల యొక్క రూపములతో.... "Need, Dare, Ought, Used" అను నాలుగు 'Anomalous Verbs' కూడా కలిసి; మొత్తము-24 Anomalous Finites (ఉపక్రియలు లేక సహాయక క్రియలు) ఏర్పడినాయి. ఈ పట్టికను క్రింద చూడగలరు.

సహాయక క్రియ :	రూపములు	సంఖ్య
1] Be=	is, am, are, was, were	5
2] Can=	can, could	2
3] Do=	do, does, did	3
4] May=	may, might	2
5] Have=	have, has, had	3
6] Will=	will, would	2
7] Shall=	shall, should	2
8] Must=	must	1
9] Need=	need	1
10] Dare=	dare	1
11] Ought=	ought	1
12] Used=	used	1
		24

Kinds of Pronouns (సర్వనామముల రకములు)-:

వాక్యములయందు- సర్వనామములు ప్రయోగింపబడు విధానమును బట్టి ... ఈ 'pronouns (సర్వనామములు)'- తొమ్మిది రకములుగా విభజింపబడినాయి. అవి ఏవనగా....1] Personal Pronouns, 2] Possessive Pronouns, 3] Relative Pronouns, 4] Demonstrative Pronouns, 5] Interro-

gative pronouns, 6] Distributive pronouns, 7] Indefinite pro. nouns, 8] Reflexive pronouns, 9] Reciprocal pronouns.

1] Personal pronouns (పురుషబోధక సర్వనామములు) :-
తమను గురించి గానీ, ఎదుటి వారిని గురించిగానీ, ఎక్కడోవున్న వారిని గురించి గాని (మనుష్యులకు బదులుగా) చెప్పబడుతున్న సర్వనామములను- "Personal pronouns" అని అంటారు. ఈ క్రింది ఉదాహరణలను చూడండి!

1] "I. we, my, me, mine, our, ours, us...." అనునవి- తమను గురించి తాము చెప్పుకొనునపుడు ఉపయోగించు పురుషబోధక సర్వనామములు.

2] "You, Your, Yours...." అనునవి- ఎదుటి వారిని గురించి చెప్పునపుడు ఉపయోగించు పురుషబోధక సర్వనామములు!

3] "he, him, his, she, her, hers, it, they, them, their, theirs, its...." అనునవి- ఎక్కడెక్కడో వున్నవారిని గురించి చెప్పునపుడు ఉపయోగించు personel pronouns!

Possessive pronouns (సంబంధార్థక సర్వనామములు):- కొన్ని సర్వనామములు- adjectives వలెనే.... వీటి తరువాత- nouns ను స్వీకరించవు. అట్లు స్వీకరించని సర్వనామములను- "possessive pronouns" అని అంటారు. అవి ఏవనగా.... mine, ours, hers, yours, theirs etc. ఉదాహరణకు- ఈ క్రింది వాక్యములను చూడండి!

1] This pen is *mine* (ఈ కలము నాది)! ఈ వాక్యములో- 'mine' తరువాత.... noun లేదు. ఈ వాక్యమును- అదే అర్థము వచ్చినప్పటికీ.... "This pen is my pen!" అని గానీ, "This is mine pen!" అని గానీ వ్రాయకూడదు.

2] This house is *theirs* (ఈ ఇల్లు వారిది)! ఈ వాక్యమును- ఇదే అర్థము వచ్చినప్పటికీ.... this house is their house" అనిగానీ, "This is theirs house" అని గానీ వ్రాయకూడదు.

Note (గమనిక) :- పై సర్వనామములను వ్రాయునపుడు "ours, hers, theirs, yours ..." అని వ్రాయాలేగానీ.... "our's, her's, your's...." అని apostrophe (') పెట్టి, వ్రాయకూడదు.

3] Relative Pronouns (సంబంధ సర్వనామములు):- రెండు వాక్యములను కలుపుట (relate)కు ఉపయోగించు సర్వనామములను- "Relative pronouns" అని అంటారు. అవి ఏవనగా .. who, whom, whose, which, that, what, as, but etc. ఇంకనూ వీటికి సంబంధించిన.... whatever, whoever, whichever, whosoever మున్నగు వానిని కూడ "Relative pronouns" అని అంటారు. ఈ క్రింది ఉదాహరణ వాక్యములను చూడండి!

1] That is the woman *who* stole my bangles (నా గాజులను దొంగిలించిన స్త్రీ ఆమే)! ఈ వాక్యములోని- "who" అను సర్వనామము- "That is the woman" మరియు "She stole my bangles' అను రెండు వాక్యములను కలుపుచున్నది.

2] This is the bride *whom* I wish to take (నేను స్వీకరించ అభిలషించిన వధువు ఈమే)! ఈ వాక్యములోని- "whom" అను సర్వనామము- "This is the bride" మరియు "I wish to take" అను రెండు వాక్యములను కలుపుచున్నది.

4] Demonstrative Pronouns (నిర్దేశ్యక సర్వనామములు):- ఫలానా వస్తువులు లేదా జంతువులను గురించి ప్రత్యేకముగా తెలుపు సర్వనామములను- "Demonstrative Pronouns" అని అంటారు. అవి ఏవనగా.... This, That, These, Those, Such etc. ఉదాహరణకు- ఈ క్రింది వాక్యములను చూడండి!

1] *This* is my box and *that* is yours (ఇది నా పెట్టె మరి అది నీది)! ఈ వాక్యములో.... "This", "That" అనునవి- "ఫలానా పెట్టె" అని తెలుపు సర్వనామములు!

Note (గమనిక) :- సమీపములో ఉన్నవాటిని తెలుపుటకు- "This (ఇది)" "These (ఇవి)" అను సర్వనామములను; దూరముగా ఉన్నవాటిని తెలుపుటకు- "That (అది)", "Those (అవి)" అను సర్వనామములను ఉపయోగిస్తారు.

2] *This* is the house where I was born (నేను జన్మించినది ఈ ఇల్లే)! ఈ వాక్యములో.... "This" అనునది- "ఫలానా ఇల్లు" అని తెలుపు సర్వనామము!

5] Interrogative Pronouns (ప్రశ్నార్థక సర్వనామములు):-
"Who (ఎవరు), whom (ఎవరిని), whose (ఎవరియొక్క), which (ఏది), what (ఏమిటి)" అను ప్రశ్నలు వేయుటకు ఉపయోగించు సర్వనామములను- "Interrogative pronouns" అని అంటారు.

Ex.:- 1] *Who* is your father (మీనాన్నగారు ఎవరు)? ఈ వాక్యములో.... "who" అను సర్వనామము- తండ్రి పేరు అడుగుటకు ఉపయోగపడినది.
2] *What* is your name (నీ పేరేమిటి)? ఈ వాక్యములో "what" అను సర్వనామము- పేరు అడుగుటకు ఉపయోగపడినది.

Note:- "Who" అనుసర్వనామము సాధారణముగా- మనుష్యులకునూ; "what" అనునది- వస్తువులకునూ; "which" అనునది- మనుష్యులకునూ, వస్తువులకునూ కూడ వర్తించును. ఉదాహరణకు- ఈ క్రింది వాక్యములు.... ఏ అర్థములో ఉపయోగపడుతున్నదీ గమనించండి!

1] "*Who* is she?" అను వాక్యములోని- "who" అనునది "What is her name (ఆమె పేరేమి)?" అను అర్థములో ఉపయోగించబడినది.
2] "*Which* is she?" అను వాక్యములోని- "which" అనునది "What is her point (ఆమె విషయము ఏమి)?" అను అర్థములో ఉపయోగింపబడినది.
3] "*What* is she?" అను వాక్యములోని "what" అనునది "What is her profession (ఆమె వృత్తి ఏమిటి?)" అను అర్థములో ఉపయోగింపబడినది.

6] Distributive pronouns (విభజనార్థక సర్వనామములు):-
వస్తువులకు గాని, మనుష్యులకుగాని.... 'పంపకము' చేయు సందర్భముగా ఉపయోగించు సర్వనామములను- "Distributive pronouns" అని అంటారు. అవి ఏవనగా.... Each, Either, Neither, Any, None మొదలగునవి.

Ex. :- 1] *Each* of the girls is given a mango (ప్రతి ఒక్క బాలికకు ఒక మామిడి పండు ఇవ్వబడినది). 2] *Either* of the boys must do it (బాలురలో ఎవరో ఒకరు దానిని తప్పక చేయాలి). 3] *Neither* of the two pens is good (రెండు కలములలో- ఏ ఒక్కటీ మంచిది కాదు).

Note :- పై సర్వనామములకు తరువాత వచ్చు క్రియలు గానీ, సర్వనామములు గానీ.... ఏకవచనములో మాత్రమే వుండాలి.

7] Indefinite pronouns (అనిర్దిష్ట సర్వనామములు):- "ఫలానా వస్తువు" లేదా "ఫలానా వ్యక్తి" అని నిర్దిష్టముగా తెలియజేయని- "అందరు, కొందరు, అంతా, కొంత" మొదలగు అర్థములు వచ్చేలా ఉపయోగించబడు సర్వనామములను- "Indefinite pronouns" అని అంటారు.

Ex. :- 1] *All* is well (అంతా బాగున్నది). 2] *Some thing* is better then *nothing* (అసలు లేని దాని కన్నా.... కొంత నయము). 3] *Nobody* knows that secret(ఆ రహస్యము ఎవరికీ తెలియదు). 4] *All* were awarded prizes (అందరూ బహుమతులను పొందారు). 5] *Many* of us went to the swimming pool (మాలో చాల మంది ఈత కొలనుకు వెళ్ళాము).

8] Reflexive pronouns (పునరాగమ లేదా దృఢతర సర్వనామములు) :- ఏ పనియొక్క ఫలితమునైనా.... ఆ పనిని- ఆ చేసిన వారే పొందిన సందర్భములోగానీ లేదా ఏ విషయమునైనా.... నొక్కి చెప్పవలసిన సమయములోగాని లేదా ఒక విషయమును తిరిగి చెప్పవలసినపుడుగానీ ఉపయోగించు సర్వనామములను- "Reflexive pronouns" అని అంటారు. వీటినే.... "Emphatic or Emphasizing pronouns" అని కూడ అంటారు.

Ex. :- 1] She hurt *herself* (ఆమెకు ఆమే గాయపడినది). 2] I hid *myself* in the room (నా అంతట నేనే గదిలో దాగుకొన్నాను). 3] She *herself* read the letter (ఆమెకు ఆమే ఉత్తరము చదివినది). 4] They *themselves* crossed the bridge (వారంతట వారే వంతెన దాటినారు). 5] We *oureelves* planned the project (మా అంతట మేము పథకమును రూపొందించాము).

Note :- ఏకవచనమునందున్న personal pronouns కు- "self" అను పదమును చేర్చుటవలన(*Ex.*:- my-myself; she- herself; he-himself) గానీ; ఇట్లే.... బహువచనము నందున్న వాటికి- "selves" అను పదమును చేర్చుటవలన (*Ex.*:-they-themselves; our-ourselves) గానీ.... 'Reflexive pronouns' ఏర్పడతాయి.

9] Reciprocal pronouns (పరస్పర సంబంధ సర్వనామములు) :- ఇరువురు వ్యక్తుల లేదా అంతకు మించిన [illegible]

మును గురించి తెలియజేయు సర్వనామములను- "Reciprocal pronouns" అని అంటారు.

Ex. :- 1] These two sisters loved *each other*(ఈ సోదరీ మణులిద్దరూ ఒకరినొకరు లేదా పరస్పరము ప్రేమించుకొన్నారు). 2] Students should help *one another* (విద్యార్థులు ఒకరి కొకరు సహకరించుకోవాలి).

Note :- ఇద్దరు వ్యక్తుల విషయములో ఐతే.... "each other" అను పదమునూ; అంతకంటె ఎక్కువ మంది విషయములో ఐతే.... "one another" అను పదమునూ ఉపయోగించాలి.

Kinds of Adjectives (విశేషణముల రకములు)

వాక్యములయందు.... అవి ఉపయోగించబడు పద్ధతినిబట్టి.... 'Adjectives' ను- ఆరు రకములుగా విభజించారు. అవి ఏవనగా.... 1] Qualitative Adjectives, 2] Quantitative Adjectives, 3] Numeral Adjectives 4] Distributive Adjectives, 5] Demonstrative Adjectives, 6] Interrogative Adjectives.

1] Qualitative Adjectives (గుణాత్మక విశేషణములు):- వస్తువులు, వ్యక్తులు మున్నగు గుణములను తెలియజేయు విశేషణములను- "Qualitative Adjectives" లేదా "Adjectives of Quality" అని అంటారు.

Ex. :- Sudhakar is an *honest* man (సుధాకర్ నిజాయతీ పరుడు)! 2] It is a *tall* tree (అది ఒక పొడవైన చెట్టు)! 3] Sakunthala is a *bold* woman (శకుంతల ధైర్యముగల స్త్రీ)! 4] We had an *old* house (మేము ఒక పాత ఇంటిని కలిగి యున్నాము).

2] Quantitative Adjectives(పరిమాణాత్మక విశేషణములు):- వస్తువుల యొక్క పరిమాణమును గురించి తెలియజేయు విశేషణములను- "Quantitative Adjectives" లేదా "Adjectives of Quantity" అని అంటారు. సాధారణముగా ఇవి.... "How much (ఎంత)?" అను ప్రశ్నకు- జవాబు చెప్పు సందర్భములో ఉపయోగించబడతాయి.

Ex. : 1] I have *little* money (నేను కొద్ది మొత్తమును లేదా పైకమును కలిగియున్నాను). 2] Sujatha got *sufficient* marks in Mathematics

(గణితములో సుజాత పరిసన్ని మార్కులను పొందినది). 3] Mohan eats *much* rice (మోహన్ ఎక్కువ అన్నము తింటాడు). 4] Aruna has *some* money in her purse (అరుణ తన రూకల సంచిలో.... కొంత డబ్బును కలిగియున్నది).

3] Numeral Adjectives (సంఖ్యా విశేషణములు):- వ్యక్తులు లేదా వస్తువుల సంఖ్యను గానీ లేదా వరుసను గురించి గానీ తెలియజేయు విశేషణములను "Numeral Adjectives" లేదా "Adjectives of Number" అని అంటారు. వీటిని తిరిగి.... రెండుగా విభజించారు. అవి ఏవనగా.... a) Definite Numeral Adjectives (నిర్దిష్ట సంఖ్యా విశేషణములు), b) Indefinite Numeral Adjectives (అనిర్దిష్ట సంఖ్యా విశేషణములు). వివరములకు ఈ క్రింది ఉదాహరణలను గమనించండి!

1] There are *three* members in that family (ఆ కుటుంబమునందు- "ముగ్గురు సభ్యులు ఉన్నారు). ఈ వాక్యములోని "three" అను adjective- "ముగ్గురి"ని- 'నిర్దిష్టము'గా తెలియజేయుటవలన.... ఇది "Definite Numeral Adjective"!

2] Kalpana is studying *second year* B.Com. Course(కల్పన-బి.కాం. కోర్సును- రెండవ సంవత్సరము చదువుచున్నది). ఈ వాక్యములోని "second year" అను adjective- "రెండవ సంవత్సరము"ని 'నిర్దిష్టము'గా తెలియ చేయుటవలన .. ఇది "Definite Numeral Adjective"!

3] *Several* students failed in mathematics (ఎందరో విద్యార్థులు గణితములో తప్పారు). ఈ వాక్యములోని- "several" అను adjective- 'అనిర్దిష్టము' గావున ... ఇది 'Indefinite Numeral Adjective'!

4] *Many* dead bodies were found in battle field (రణ రంగమున అనేక మృత దేహములు కనుగొనబడినవి). ఈ వాక్యములోని- "many" అను adjective- 'అనిర్దిష్టము' గావున.... ఇది- 'Indefinite Numeral Adjective!'

4] Distributive Adjectives (విభజనార్థక విశేషణములు):- వస్తువులను- ఒక్కటొక్కటిగా గానీ లేదా వ్యక్తులను- ఒక్కొక్కరుగా గానీ తెలియజేయు విశేషణములను ... "Distributive Adjectives" అని అంటారు.

Ex.:- 1] *Neither* team scored a goal (ఏ ఒక్క జట్టూ గెలుపు గమ్యము చేరలేదు). 2] *Either* book will help you for the c nation (ఏ ఒక్క పుస్తకమైననూ.... పరీక్షలో నీకు సాయపడుతుంది *Each* girl eats a mango (ప్రతి బాలిక ఒక మామిడి పండు తింటుంది

5] Demonstrative Adjectives (నిర్దేశ్యక విశేషణముల ఫలానా వ్యక్తిని గాని లేదా ఫలానా వస్తువును గురించి గాని తెలియజేయు పములను- "Demonstrative Adjectives" అని అంటారు.

Ex.:- 1] *Those* buildings are on the hill (ఆ మేడలు కొం పున్నవి). 2] *These* books are old (ఈ గ్రంథములు పాతవి). 3] girl is beautiful (ఆ బాలిక అందమైనది). 4] I need *this* bag సంచి నా అవసరము)!

6] Interrogative Adjectives (ప్రశ్నార్థక విశేషణము "What, which, whose" అను పదములు- 'Nouns'కు ముందు ప్రశ్నలుగా ఉపయోగింపబడినప్పుడు.... వీటిని "Interrogative Adject అని అంటారు.

Ex.:- *Whose* box is this(ఇది ఎవరి పెట్టె)? 2] *Which* girl go rank (ఏ బాలిక ఉన్నతిని పొందెను)? 3] *What* books do you like reading (చదువుకొనుటకు ఏ పుస్తకములను నీవు ఇష్టపడెదవు)? ఈ వాక్ లోని "whose, which, what" అను adjectives- "box, girl, bo అను nouns కు ముందు ఉంచబడి, ప్రశ్నార్థకములుగా ఉపయోగించబడ గ్రహించారు కదూ!

Kinds of Adverbs(క్రియా విశేషణముల రకము

క్రియావిశేషణములు- వాక్యములో ఉపయోగింపబడు విధానమును బ పన్నెండు రకములుగా విభజింపబడినవి. అవి ఏవనగా.... 1] Adverb Time, 2] Adverbs of Manner, 3] Adverbs of Quantity, Adverbs of Number, 5] Adverbs of Place, 6] Adverb Reason, 7] Adverbs of Affirmation, 8] Adverbs of Negat 9] Comparison of Adverbs, 10] Two forms of Adverbs, Interrogative Adverbs, 12] Relative Adverbs.

1] Adverbs of Time (కాల క్రియా విశేషణములు):- ఆయా పనులు జరుగు కాలమును - తెలియజేయు 'క్రియావిశేషణము'లను- "Adverbs of Time" అని అంటారు. సాధారణముగా ఇవి.... "ఎప్పుడు?" అను ప్రశ్నకు- జవాబులుగా ఉపయోగించబడతాయి. "Now, Then, Already, Early, Late, Soon, Immediately, Since, Ago, Before, Afterwards, Yesterday, To-day, To-morrow" అను Adverbs- ఎట్లు ఉపయోగింపబడినదీ....క్రింది వాక్యములను పరిశీలించి, గ్రహించండి!

1] Ramya will come *now* (రమ్య ఇప్పుడు రాగలదు). 2] *Already* the child is one year old (ఇప్పటికే ఆ బిడ్డకు ఏడాది వయస్సు)! 3] Pinakini Express is comming by one hour *late* (పినాకిని ఎక్స్ప్రెస్ ఒక గంట ఆలస్యముగా వచ్చుచున్నది). 4] My sister came *yesterday* (నా సోదరి నిన్న వచ్చినది). 5] I will meet you *to-morrow* (నేను నిన్ను రేపు కలసికోగలను).

2] Adverbs of Manner (రీతి క్రియా విశేషణములు):- ఆయా పనులు- "ఏ రీతిగా జరిగినదీ" తెలియజేయు క్రియా విశేషణములను.... "Adverbs of Manner" అని అంటారు.

Ex.:- 1] Chitra sings *sweetly* (చిత్ర మధురముగా పాడుతుంది). 2] Our grand mother walks *slowly* (మా నాయనమ్మ నెమ్మదిగా నడుస్తుంది). 3] Lalitha speaks *loudly* (లలిత గట్టిగా మాట్లాడుతుంది). 4] Jhansi Lakshmi Bai fought *bravely* (ఝాన్సీలక్ష్మిబాయి ధైర్యముగా పోరాడినది). ఈ వాక్యములలోని- "sweetly, slowly, loudly, bravely" అను మాటలు ఎట్లు 'Adverbs of Manner' అనవో.... గ్రహించారు కదూ!

Note :- సాధారణముగా.... 'Adjective'కు చివర "-ly" అను అంత్య ప్రత్యయము చేరుట వలన.... ఈ Adverbs అన్నియు ఏర్పడగలవు. *Ex*.: Bad-Badly; Sad-Sadly etc.

3] **Adverbs of Quantity** (పరిమాణ క్రియా విశేషణములు):-
ఆయా పనులు ఎంత (పరిమాణము) వరకు జరిగినవో.... తెలియజేయు క్రియా విశేషణములను- "Adverbs of Quantity" అని అంటారు. "Half, Partly, wholly, Almost, Little, Quite, Much" అను Adverbs- ఎట్లు ఉపయోగించబడినదీ.... క్రింది వాక్యములను పరిశీలించి, గ్రహించండి!

1] Swarna has finished *half* of the work (స్వర్ణ సగముపని పూర్తి చేసినది). 2] He is *partly* wrong(అతని తప్పు పాక్షికము)! 3] She took *little* time for cooking (వంటకు ఆమె కొద్ది సమయమే తీసికొన్నది). 4] She is *quite* happy with her husband (ఆమె తన భర్తతో పూర్తి సంతోషముగా ఉన్నది).

5] His preachings are *very* bad(అతని బోధనలు చాల చెడుగా నున్నవి).

4] **Adverbs of Number** (సంఖ్యా క్రియా విశేషణములు):-
ఆయా పనులు ఎన్నిసారులు జరిగినవో.... తెలియజేయుటకు సంబంధించిన క్రియా విశేషణములను- సాధారణముగా.... "Adverbs of Number" అని అంటారు. "Once, Twice, Again, Never, Often, Firstly, Secondly, Three-fold, Four-fold" అను Adverbs- ఎలా ఉపయోగించబడినదీ.... క్రింది వాక్యములను పరిశీలించి, గ్రహించండి!

1] Anand visited 'Madurai' **once** (ఆనంద్ మదురై ఒక్కసారే దర్శించాడు). 2] Sangeetha **often** goes to temple (సంగీత తరచుగా గుడికి వెళుతుంది). 3] We are expecting **three-fold** rise of our business (మేము మా వ్యాపారములో మూడింతల పెరుగుదలను ఆశిస్తున్నాము).
4] Gomathi came to our house **again** in the night (గోమతి మా ఇంటికి రాత్రి మరల వచ్చినది).

5] **Adverbs of Place**(స్థల క్రియా విశేషణములు):- ఆయా పనులు ఎక్కడ జరిగినవో.... తెలియజేయుటకు సంబంధించిన క్రియా విశేషణములను- సాధారణముగా ...."Adverbs of Place" అని అంటారు. "Here, There, Above, Below, Far, Near, Outside, Inside, Within, Without",

అను Adverbs లో.... కొన్నింటిని ఎలా ఉపయోగించినదీ.... ఈ క్రింది వాక్యములను పరిశీలించి, గ్రహించండి!

1] She went **there** (ఆమె అక్కడకు వెళ్ళినది). 2] He came here (అతడు ఇక్కడికి వచ్చాడు). 3] There is a book shop **near** the temple (గుడిదగ్గర పుస్తకముల దుకాణము ఉన్నది). 4] There is a canteen **inside** the Bus-station (వాహన ప్రయాణ ప్రాంగణము లోపల ఒక పానీయశాల వున్నది).

6] Adverbs of Reason (హేతు క్రియా విశేషణములు):- ఆయా పనులు జరుగుటకు సంబంధించిన కారణములను తెలియజేయు క్రియా విశేషణములను- సాధారణముగా.... "Adverbs of Reason" అని అంటారు. "As, Because, Hence, Therefore" అను Adverbs- ఎలా ఉపయోగించబడినదీ... ఈ క్రింది వాక్యములను పరిశీలించి, గ్రహించండి!

1] Kumar did not attend school, **because** he had fever (కుమార్ బడికి వెళ్ళలేదు, ఎందుచేతననగా అతడు జ్వరపడినాడు). 2] **As** she is fifteen she could no ballott (ఆమెకు పదిహేనేళ్ళే అగుటవలన.... ఎన్నికల పత్రమును వేయలేక పోయినది). 3] The director is ill, **hence** the meeting postponed (నిర్వాహకునకు- నలతగా ఉన్నందున.... ఆ సమావేశము వాయిదా పడినది). 4] Gopi is attending a marriage and is **therefore** unable to come (గోపి ఆ వివాహమునకు హాజరగుచున్నందు వలన ... అతడు రాలేక పోతున్నాడు).

7] Adverbs of Affirmation (స్థిర క్రియా విశేషణములు):- ఏదైనా ఒక పనికి గానీ లేదా పనులకు గానీ సంబంధించి "ఔను" అని తెలియజేయు క్రియా విశేషణములను- సాధారణముగా.... "Adverbs of Affirmation" అని అంటారు. "Yes, By all means, Surely, Certainly" అను Adverbs- ఎలా ఉపయోగించబడినదీ ... ఈ క్రింది వాక్యములను పరిశీలించి, గ్రహించండి!

1] **yes**, she is a good dancer (ఔను, ఆమె ఒక మంచి నర్తకి)! 2] **By all means** Amani is a suitable bride (అమని అన్ని విధములా

తగిన వధువు)! 3] **Surely** they will pass (కచ్చితముగా వారు కృతార్థు లౌతారు). 4] **Certainly** She will come (తప్పకుండా ఆమె రాగలదు

8] Adverbs of Negation (వ్యతిరేకార్థ క్రియా విశేషణములు పనులకు సంబంధించిన విషయములలో "కాదు" అను వ్యతిరేక అభిప్రాయముల తెలియజేయు క్రియా విశేషణములను- "Adverbs of Negation" అని అంటార "No, Not, notatall, any" అను Adverbs- ఎలా ఉపయోగించబడినదీ.. ఈ క్రింది వాక్యములను పరిశీలించి, గ్రహించండి!

1] He has **no** work (అతనికి పని లేదు). 2] They did **not** do the home work (వారు వారి ఇంటిపని చేయలేదు). 3] He is **not at all** good lawyer (అతడు ఏ విధముగానూ మంచి న్యాయవాది కాదు).

Note :- పై ఎనిమిది రకముల 'Adverbs' నూ- "Simple Adverbs (సాధారణ క్రియా విశేషణములు)" అని కూడ అంటారు.

9] Comparison of Adverbs (తర్తతమ లేదా తారతమ్య క్రియా విశేషణములు):- ఆయా పనుల స్థితి (Degree) కి సంబంధించి పోల్చి చెప్పబడు క్రియా విశేషణములను- "Comparison of Adverbs" అని అంటారు, "Fast, Long, Soon, Hard, Early, Late" అను Adverbsలో- కొన్ని ఎలా ఉపయోగించబడినదీ.... ఈ క్రింది వాక్యములను పరిశీలించి, గ్రహించండి! ఆయా 'degree (తారతమ్యము)' లను గమనించండి!!

1] a) Ramesh writes *fast* (రమేష్ వేగముగా వ్రాస్తాడు)— **positive degree** (భావార్థకస్థితి). b) Ramesh writes *Faster* than Suresh (రమేష్-సురేష్ కంటే.... అత్యంత వేగముగా వ్రాస్తాడు)—**Comparitive Degree** (తరభావము) c) Ramesh writes *fastest* of all (రమేష్-అందరి కంటే ... అత్యంత వేగముగా వ్రాస్తాడు) **Superlative Degree** (తమభావము)

2] a] Radha came *early* (రాధ పెందలాడే వచ్చినది)— **positive Degree.** b) Radha came *earlier* than Rajan (రాధ-రజని కంటే.... అతి పెందలాడే వచ్చెను)- **Comparative Degree** c) Radha came

earliest of all (రాధ- అందరికంటే.... అత్యంత పెందలాడే వచ్చినది)
Superlative Degree

10] Two forms of Adverbs(ద్విరూప క్రియా విశేషణములు):- రెండు రూపములను- కలిగియుండి, ఒక్కొక్క రూపమునకు- వేర్వేరు అర్థములు ఉండునట్లుగా....వాక్యములలో ప్రయోగించబడు క్రియా విశేషణములను- "Two forms of Adverbs" అని అంటారు."Late-Lately; Near-Nearly; Hard-Hardly; Loud-Loudly; Pretty-Prettily" అను Adverbs లో- కొన్ని ఎలా ఉపయోగించబడినదీ.... క్రింది వాక్యములను పరిశీలించి, గ్రహించండి!

1] a) Chandrika comes *late* to office (చంద్రిక కార్యాలయమునకు ఆలస్యముగా వస్తుంది). b) Hari go his job *lately* (హరి ఈ మధ్యనే ఉద్యోగమును పొందాడు).

2] a) Lavanya came *near* to Ramani(లావణ్య-రమణికి దగ్గరగా వచ్చినది). b) Sobhana and Padmini are *nearly* related (శోభన మరియు పద్మిని సమీప బంధువులు)!

3] a) Kamala studies *hard* (కమల కష్టపడి చదువుతుంది). b) Kanchana studies *hardly* due to domestic work (ఇంటిపని వుండుట చేత కాంచన అరుదుగా చదువుతుంది).

11] Interrogative Adverbs(ప్రశ్నార్థక క్రియా విశేషణములు): ప్రశ్నలు వేయుటకు ఉపయోగించబడు క్రియా విశేషణములను- "Interrogative Adverbs" అని అంటారు. "Why, When, Where, How"అను Adverbs- ఎట్లు ఉపయోగించబడినదీ.... క్రింది వాక్యములను పరిశీలించి, గ్రహించండి!

1] *Why* is she late (ఆమె ఎందుకు ఆలస్యముగా వచ్చెను)? 2] *When* did he come (అతడు ఎప్పుడు వచ్చెను)? 3] *Where* are you (నీవు ఎక్కడ వున్నావు)? 4] *How* deep is this well (ఈ బావి ఎంత లోతు ఉన్నది)?

12] Relative adverbs (సంబంధ క్రియా విశేషణములు):- ఏ క్రియా విశేషణములు- వీటికి- ముందుగల నామ వాచకముతో గల సంబంధ

మును గుర్తుచేస్తూ.... ప్రశ్నను ప్రవేశ పెడుతూ ఉపయోగింపబడతాయో... అ
వాటిని- "Relative Adverbs" అని అంటారు.

Ex.:- 1] Nahatha lōved his white horse *which* won the rac
(ఏదైతే పందెములో గెలిచినదో.... ఆ తన తెల్ల గుఱ్ఱమును నహతా ప్రేమించెను)
2] Soundarya came to her school *where* she studied in he
child hood (ఏ బడిలో ఐతే....తాను బాల్యములో చదివినదో.... ఆ తన బడి
సౌందర్య వచ్చెను). 3] Narayana got his 'I.P.S'. selection *whe*
exactly he expected (నారాయణ సరిగ్గా తను ఏమి కావాలనుకున్నాడో...
అతను ఆ 'భారత రక్షక భట వ్యవస్థ' ఎన్నికను అందుకున్నాడు). ఈ వాక్యము
లోని 'Adverbs' ఎలా ప్రయోగించబడినదీ అర్థమైనది కదూ!

Kinds of Prepositions (విభక్త్యర్థకముల రకములు)

వాక్యములలో ఉపయోగించు విధానము ననుసరించి.... 'Prepositions'ను
ఐదు రకములుగా విభజించారు. అవి ఏవనగా.... 1] Simple prepositions
2] Compound prepositions, 3] Phrase prepositions, 4] Parti
ciple prepositions, 5] Appropriate Prepositions.

1] Simple prepositions (సాధారణ విభక్త్యర్థకములు) :
సర్వసాధారణముగా ఉపయోగించు 'Prepositions'ను- "Simple Prepositions" అని అంటారు. "In (లో, లోపల); Into (లోనికి, లోపలకు); A (వద్ద), Till (వరకు); To (కు, కి); with (తో); of (యొక్క); B (ప్రక్కన); From (నుండి); On (మీద); upon (మీద); Near (దగ్గర) Over (పైన)" అను Prepositions లో- కొన్ని ఎలా ఉపయోగించబడినదీ... క్రింది వాక్యములను పరిశీలించి, గ్రహించండి!

1] My sister is studying *in* a school (నా సోదరి- ఒక పాఠశాలలో చదువుతున్నది).

2] The Maruthi Car *fell* into the river (ఆ మారుతీ శకటము నదిలో పడిపోయినది). 3] Sharmila is waiting *at* the bus-stop (షర్మిల వాహనములు నిలుపు స్థలము వద్ద వేచియున్నది). 4] We will work *from* morning *till* evening (మేము ఉదయము నుండి సాయంత్రము వఱకు పని చేస్తాము).

2] Compound Prepositions (సమ్మిశ్రిత విభక్త్యర్థకములు):- ఒక నామవాచకము (Noun) నకు గానీ, ఒక విశేషణము (Adjective) నకు గానీ లేదా ఒక క్రియా విశేషణము (Adverb) నకు గానీ ముందు.... "A","Be" 'In" అనునవి చేరుటవలన ఏర్పడు 'prepositions' ను- "Compound prepositions" అని అంటారు. "i) *A*long (వెంట, వెంబడి); *A*round (చుట్టును); *A*bout (సుమారు, గురించి); *A*bove (పైన), *A*cross (అడ్డముగా) etc. ii) *Be*low (క్రింద); *Be*neath(దిగువున, అడుగున); *Be*fore (ముందర), *Be*hind (వెనుక), *Be*side (ప్రక్కన) etc. iii) *In*side (లోపల)" అను prepositions లో- కొన్ని ఎలా ఉపయోగింపబడినదీ.... ఈ క్రింది వాక్యములను పరిశీలించి, గ్రహించండి!

1] There is a bridge *across* the river (ఆ నదికి అడ్డముగా వంతెన కలదు). 2] Raju wrote ten lines *about* the cow (ఆవును గురించి- రాజు పది పంక్తులు వ్రాసాడు). 3] Sailaja walked thrice *around* the temple (శైలజ గుడి చుట్టును మూడు ప్రదక్షిణములు చేసినది). 4] Sankar built a house *behind* Gandhi statue (గాంధి విగ్రహము వెనుక శంకర్ ఒక ఇంటిని నిర్మించాడు). 5] Vijaya Dasami will come *before* Deepavali (దీపావళికి ముందరే- విజయదశమి రాగలదు).

3] Phrase Prepositions(పదసముదాయ విభక్త్యర్థకములు):- రెండు లేదా అంతకంటే ఎక్కువ పదములు ఉండి, ఈ పద సముదాయములు- 'preposition' చేస్తున్న క్రియనే చేస్తున్న ఎడల....ఇట్టి వానిని- "Phrase-Prepositions" అని అంటారు.

"Infront of, In course of, In addition to, By virtue of, Because of, Away from, Along with" అను prepositions లో- కొన్ని ఎలా ఉపయోగించబడినదీ.... ఈ క్రింది వాక్యములను పరిశీలించి, గ్రహించండి!

1] *In additon to* physics he is teaching Chemistry (భౌతికశాస్త్ర నకు అదనముగా.... అతడు రసాయన-రసవాదశాస్త్రమును కూడ బోధించుచున్నాడ 2] *In front of* me Bhaskar is there in the queue (వచ్చినవారు పెట్టుకొని ఉన్న వరుసక్రమములో- నాకు ముందరగా భాస్కర్ వున్నాడ 3] *In course of* time he will change his mind (కాలగమనములో అత తన మనసును మార్చుకొంటాడు). 4] *Along with* his application sent his certificate copies also (అతడు తన దరఖాస్తుతో పాటుగా యోగ్యతా పత్రిక నకళ్ళను కూడ పంపాడు).

4] Participle Prepositions (క్రియాత్మక విభక్త్యర్థకములు వాస్తవమునకు- prepositions కాకపోయినప్పటికీ.... కొన్ని present par ciples- 'prepositions' వలె పనిచేస్తాయి. ఇట్టి పదములను "partici prepositions" అని అంటారు. "Regarding, considering, pendi అను ఈ prepositions- ఎలా ప్రయోగించబడినదీ.... ఈ క్రింది వాక్యము పరిశీలించి, గ్రహించండి!

1] *Considering* her experience she was selected at once (ఆ యొక్క అనుభవము దృష్ట్యా వెంటనే ఆవిడ ఎన్నిక చేయబడినది). 2] *Regarding* his application there is nothing in the letter (అతని దరఖాస్తు సంబంధముగా ఆ ఉత్తరములో ఏమీలేదు). 3] He was warned his officer about the files he kept in *pending* (పూర్తిచేయని వుంచబడిన కాగితముల దొంతర విషయములో- అధికారిచే అతడు హెచ్చరి బడ్డాడు).

5] Appropriate Prepositions (సముచిత విభక్త్యర్థకములు) నామవాచకములు, క్రియలు, విశేషణముల తరువాత ... తప్పనిసరిగా వచ్చే 'prepositions' ను- "Appropriate Prepositions" అని అంటా "Abide by (కట్టుబడి యుండు), Accountable to (జవాబు చెప్పుకోవ యుండు), Bound for (బయలు దేరుటకు), contented with (తృప్తి క యుండుట)" అను prepositions- ఎలా ఉపయోగించబడినదీ.... ఈ క్రిం వాక్యములను పరిశీలించి, గ్రహించండి!

1] All the players have to *abide by* the decision of their umpire (క్రీడాకారులు అందరూ.... మధ్యవర్తి నిర్ణయమునకు కట్టుబడి వుండాలి). 2] The clerks are *accountable to* their officer (గుమస్తాలు వారి అధికారికి జవాబు చెప్పుకోవలసి ఉంటుంది). 3] The Tamilnadu Express is *bound for* New Delhi (తమిళ్‌నాడు ఎక్స్‌ప్రెస్ న్యూఢిల్లీకి బయలు దేరుతుంది). 4] Gangaram is *contented with* his income (గంగారాం తన ఆదాయముతో తృప్తిని కలిగియుండెను).

ముఖ్య గమనిక:- పై ఐదు రకముల Prepositions తో పాటుగా.... ఈ క్రింది రెండు రకములునూ- వాడుకనందు గలవు.

1] Prepositions denoting point of Time (నిర్దిష్ట కాల సూచిక విభక్త్యర్థకములు) :- "ఫలానా సమయము" అని గానీ, "ఫలానా రోజు" అని గానీ, "ఫలానా నెల" అని గానీ.... నిర్దిష్ట కాలమును గురించి తెలియ చేయుమాటలకు ముందు వచ్చే- 'prepositions'ను- "Prepositions denoting point of Time" అని అంటారు. "By, From, Before, Since" అను prepositions ప్రయోగించబడిన విధమును- ఈ క్రింది వాక్యములలో గమనించండి!

1] You must come back *by* 4 o' clock(నాలుగు గంటలకు నిష్ప్రతప్పక వెనుకకు తిరిగి రావాలి). 2] Baby will go to school *from* 10th June (జూన్ పదవ తేదీ నుండి పాప బడికి వెళుతుంది). 3] I shall reach my native place *before* this weekend (ఈ వారాంతమునకు ముందే నేను మా ఊరు చేరుకోవాలి). 4] She has been working there *since* 1991 (ఆమె అక్కడ 1991 నుండి పని చేయుచున్నది).

2] Prepositions denoting period of Time (కాలవ్యవధి సూచిత విభక్త్యర్థకములు) :- ఒకపని జరిగెడు వ్యవధి (duration or period)ని గురించి తెలియజేయు పదములకు ముందు వచ్చే-'prepositions'ను- "Prepositions denoting Period of Time" అని అంటారు. "For, In, Within" అను prepositions- ఎలా ఉపయోగించబడినవీ ... ఈ క్రింది వాక్యములను పరిశీలించి, గ్రహించండి!

1] She shall be back *in* an hour(ఒక గంటలో ఆమె వెనుకకు వస్తుంది).
2] He applied leave *for* a week (అతడు ఒక వారమునకు సెలవు దర

ఖాస్తు పెట్టెను). 3] I have been working in this office *for* three years (మూడేళ్ళుగా నేను ఈ కార్యాలయముతో పనిచేయుచున్నాను). 4] You must construct this shed *within* a month (ఒక నెల లోపల మీరు ఈ పందిరిని నిర్మించి తీరాలి).

Note :- Period of Time కు సంబంధించిన prepositions ను- 'point of Time' ను తెలియజేయు మాటలకు ముందు వాడరాదు. ఇట్లే.... Point of Timeకు సంబంధించిన prepositions ను- 'Period of Time' ను తెలియ జేయు పదములకు ముందు ఉపయోగించకూడదు.

Kinds of Conjunctions

(సముచ్చయముల రకములు):

వాక్యములలో- సముచ్చయములను ఉపయోగించు అర్థమును బట్టిగానీ, రీతినిబట్టిగానీ.... వీటిని-నాలుగు రకములుగా విభజించారు. అవి వరుసగా....

1] Co-ordinating conjunctions, 2] Sub-ordinating Conjunctions 3] Correlative Conjunctions, 4] Phrase Conjunctions.

1] Co-ordinating Conjunctions(తుల్య సముచ్చయములు):- పూర్తి అర్థమును తెలియజేయు రెండు వాక్యాంగము (clause) లను- "Co-ordinate Clauses" అని అంటారు. ఇట్టి సమాన స్థాయిగల రెండు 'Co-ordinate Clause' లను కలుపు 'సముచ్చయము' లను- "Co-ordinating Conjunctions" అని అంటారు. "**And, But, Both, Also, Not, Yet, Therefore, Then, Too, Only**" అను 'Conjunctions' ఈ క్రింది వాక్యములలో ఎలా ఉపయోగించబడినదీ.... పరిశీలించి గ్రహించండి!

1] My sister is studying medicine *and* I am studying engineering (నా సోదరి వైద్య విద్యను చదువుతుంటే.... నేను యంత్ర విద్యను చదువు చున్నాను). 2] My father is in Chennai *and* my mother is in a Mumbai(మా నాన్న- చెన్నైలో ఉంటే ... మా అమ్మ- ముంబాయిలో వున్నది). 3] He is a good doctor *but* is not a good man (అతడు మంచి వైద్యుడే గానీ ... ఒక మంచి మనిషి కాదు). 4] Chitra is a Singer, Sobha

is a dancer *both* are friends (చిత్ర గాయని, శోభ నర్తకి ఇద్దరూ స్నేహితురాండ్రు)!

2] Sub-ordinating Conjunctions (అప్రధాన సముచ్చయములు):- ఒక 'Principle Clause' ను- ఒక 'Sub-ordinate Clause' తో కలుపుటకు ఉపయోగించు 'Conjunctions'ను- "Sub-ordinating Conjunctions" అని అంటారు.

Ex.:- Revathi failed in her examination *because* she did not study well (రేవతి పరీక్షలో తప్పినది ఎందుకంటే.... ఆమె బాగా చదువలేదు). ఈ వాక్యమునందలి- "Revathi failed in her examination" అనునది పూర్తి అర్థము నిచ్చుట చేత ... అది 'principel clause' ఐనది. 'she did not study well'. నకు- "ఆమె బాగా చదువలేదు" అని అర్థము! చదువనందువలన.... ఏమైనదీ తెలియకపోవుట వలన.... ఇది పూర్తి అర్థము నిచ్చుట లేదు. కనుక ... ఇది 'Sub-ordinate Clause' ఐనది. ఇట్టి ...'Principel Clause' మరియు 'Sub-ordinate Clause'లను కలుపుటవలన.... "Because" అనునది - 'Sub-ordinating conjunction' ఐనది.

Note: 'Principal clause' మీద ఆధారపడి మాత్రమే అర్థము నిచ్చు వాక్యాంగములను- "Sub-ordinate Clauses" అని అంటారు. ఈ 'Sub-ordinating conjunctions' ఎట్లు ఉపయోగించబడినదీ .. ఈ క్రింది వాక్యములను పరిశీలించి, గ్రహించండి!

1] *As* I am suffering from fever, I could not attend the school (నేను జ్వరముతో బాధపడుతున్నందువలన.... బడికి వెళ్ళలేక పోయాను). 2] *Though* he is poor, Gupta earned more properties (గుప్త పేదవాడు ఐనా ... అతడు బోలెడు ఆస్తులను సంపాదించెను). 3] Sekhar's dead-body was kept there *until* his son came (అతని కుమారుడు వచ్చేవరకూ.... శేఖర్ మృత దేహము అక్కడే పుంచబడినది). 4] You will not be appointed in this job *unless* you get your degree (నీవు సిపట్టా తెచ్చుకోకపోతే ... నీవు ఈ ఉద్యోగములో నియమించబడవు).

3] Conrrelative Conjunctions (పరస్పర సంబంధ సముచ్చయములు):- కొన్ని సందర్భములలో.... ఒకేసారిగా రెండు సముచ్చయములు

ఉపయోగించబడతాయి. ఇట్లు ఉపయోగింపబడు సముచ్చయములను ఇత "Correlative Conjunctions" అని అంటారు. "Either....or, ther....nor, Not only....but also, Though....yet" అను స చ్చయములు- ఈ క్రింది వాక్యములలో ఎలా ఉపయోగించబడినదీ గమనించ 1] *Eiether* attend the work *or* go home (పనైనా చెయ్యి లేదా ఇ కైనా వెళ్ళు)! 2] *Neither* the power of his father *nor* the mo of his brothers have saved him (అతని తండ్రి- అధికారముగానీ, స సోదరుల డబ్బుగానీ అతనిని రక్షించలేక పోయినవి). 3] He is *not onl* doctor *but also* a patient (అతనొక వైద్యుడు మాత్రమే కాదు ... రోగి కూడ)! 4] *Though* she is bliend, *Yet* she does her dut well (ఆమె గ్రుడ్డిదైనా.... తన బాధ్యతలను చక్కగా నిర్వర్తిస్తుంది).

4] Phrase Conjunctions (వాక్యభాగ సముచ్చయములు) కొన్ని సందర్భములలో.... కొన్ని 'phrase' లు- 'conjunctions' వలె యోగించబడతాయి. ఇట్టి వాటిని- "phrase conjunctions" అని అంటా "In order that, As soon as, As well as, Even if, As if" అ సముచ్చయములు- ఈ క్రింది వాక్యములలో ఎలా ఉపయోగించబడినదీ.... ప లించి, గమనించండి!

1] They studied well *in order that* they may get ranks in the entrance test (వారు బాగా చదివిన విధానమును బట్టి చూస్తే.... వారు వా ప్రవేశ పరీక్షలో ఉన్నతిని పొందవచ్చును). 2] The train will leave th station *as soon as* the guard is given green signal (గార్డ్ చేత ఎంత త్వరగా గ్రీన్ సిగ్నల్ ఇవ్వబడుతుందో.... అంత త్వరగా ట్రెయిన్ స్టేషన్ న వదలుతుంది). 3] Pakistan *as well as* India is the member country of SAARC (ఇండియా వలెనే పాకిస్తాన్ సార్క్ యొక్క సభ్యదేశము)! 4 *Even if* she resigns her job I will not execuse her behaviour (ఆమె తన ఉద్యోగమునకు రాజీనామా చేసినా సరే.... ఆమె ప్రవర్తనను నేను మన్నించేది లేదు). 5] She behaves always *as if* she was princess Daina (తానే ప్రిన్సెస్ డయానా అనట్లుగా.... ఆమె ఎప్పుడూ ప్రవర్తిస్తుంది)

Kinds of Sentences (వాక్యముల రకములు)

సంపూర్ణ అర్థమునిచ్చు 'మాట'కు గాని లేదా 'కొన్నిమాటల సముదాయము' నకు గాని- "వాక్యము (sentence)" అని పేరు! మనము- మనకు ఎదురుగా ఉన్నవారిని ఉద్దేశించి "(go వెళ్ళు)" అని అంటాము. ఇక్కడ-"You" అని అనక పోయిననూ.... "You go (నీవు వెళ్ళుము)" అను అర్థము వస్తున్నది. కాబట్టి.... ఇది వాక్యముగా పరిగణింపబడు చున్నది దీనిని- "ఏకపద వాక్యము (Single word Sentence)" అని అనవచ్చును. ఇట్లే...."Come here", "go there" మొదలగునవి కూడ అర్థవంతమైన వాక్యములుగా పేర్కొనబడుటవలన ... వీటిని "ద్విపద వాక్యములు (Double word Sentences)" అని అనవచ్చును. ఆంగ్ల వాక్యములు- ప్రధానముగా నాలుగు రకములు! అవి ఏవనగా.... 1] Assertive Sentences, 2] Interrogative Sentences, 3] Imperative Sentences, 4] Exclamatory Sentences.

1] Assertive Sentences (సమాధాన వాక్యములు):- ఒక విషయమును "ఔను" అనిగానీ, "కాదు" అనిగానీ తెలుపు వాక్యములను- "Assertive Sentences" అనిఅంటారు. ఈ వాక్యములను సాధారణముగా 'ప్రశ్న'లకు- 'జవాబు' చెప్పినట్లుగా భావించబడుటవలన ... వీటిని- "సమాధాన వాక్యములు" అని కూడ అంటారు.

1] Cat drinks milk (పిల్లి పాలు త్రాగును). ఈ వాక్యము ఒక విషయమును "ఔను" అని చెప్పుచున్నది. దీనిని "Does cat drink milk (పిల్లి పాలు త్రాగునా)?" అను ప్రశ్నకు సమాధానముగా భావించవచ్చును.

2]. She does not read English or Tamil (ఆమె ఆంగ్లము గాని, తమిళము గాని చదువలేదు). ఈ వాక్యము ఒక విషయమును- "కాదు" అని చెప్పుచున్నది. దీనిని "Does she read English or Tamil (ఆమె ఆంగ్లముగాని, తమిళముగాని చదువునా)?" అను ప్రశ్నకు సమాధానముగా భావించవచ్చును.

ఈ 'Assertive Sentences'- తిరిగి రెండు విధములుగా విభజింపబడినవి. a) Affirmative Sentences, b) Negative Sentences.

a) Affirmative Sentens (నిర్ధారణ వాక్యములు) :- ఒక విషయమును "ఔను" అని నిర్ధారించు వాక్యములను- "Affirmative Sentences" అని అంటారు.

Ex.:- 1] Shalini is a girl (షాలిని ఒక బాలిక)! 2] Chennai is a city (చెన్నై ఒక నగరము)!

b) Negative sentences (వ్యతిరేక వాక్యములు) :- ఒక విషయమును "కాదు" అని గాని, "లేదు" అని గాని వ్యతిరేకిస్తూ చెప్పు వాక్యములను "Negative Sentences" అని అంటారు. *Ex*.:- 1] She does not take tea (ఆమె తేనీరు తీసికోదు). 2] He is not a good man (అతడు మంచి మనిషి కాదు).

2] Interrogative Sentences (ప్రశ్నా వాక్యములు):- ప్రశ్నా రూపములో నున్న వాక్యములను- "Interrogative Sentences" అని అంటారు. *Ex*.:- 1] Who are you (నీవు ఎవరు)? 2] What are you doing (నీవు ఏమి చేస్తున్నావు)? 3] Where is your sister (మీ సోదరి ఎచ్చట నున్నది)? 4] May I go home (నేను ఇంటికి వెళ్ళవచ్చునా)?

3] Imperative Sentences (విధ్యర్థక/ప్రార్థనాపూర్వక/ఆజ్ఞార్థక వాక్యములు):- ఒక ఆజ్ఞనో....ఒక అభ్యర్థననో.... ఒక ప్రార్థననో.... ఒక సలహానో.... ఒక కోరికనో తెలుపు వాక్యములను- "Imperative Sentences" అని అంటారు. *Ex*.:-1] Stand up on the bench(బల్లమీద నిలబడుము) (ఆజ్ఞ)! 2] Please give me your book (దయచేసి నాకు మీ పుస్తకము నివ్వండి) (కోరిక)! 3] Kindly help us (దయతో మాకు సాయపడండి) (అభ్యర్థన)! 4] Turn to the left (ఎడమవైపు తిరుగుము) (సలహా)! 5] God, save my mother land(భగవాన్! నాజన్మభూమిని రక్షించు)(ప్రార్థన)!!

4] Exclamatory Sentences (ఆశ్చర్యార్థక వాక్యములు):- ఆశ్చర్యమును గాని లేదా హఠాత్తుగా కలిగిన- సంతోషము, సంతాపము మున్నగు భావాదులను తెలియజేయు వాక్యములను గానీ.... "Exclamatory Sentences" అని అంటారు. *Ex*.:- 1] What a fool I am (నేనెంత తెలివి తక్కువ వాడిని)!? 2] How beautiful these girls are (ఈ బాలికలు- ఎంత బాగున్నారు)?! 3] May god bless you (దేవుడు నిన్ను రక్షించుగాక)! 4] Alas! such lovely dog is dead! (అయ్యో! అంతటి ప్రియతమ కుక్క చనిపోయినదే)!?

NOTE:- నిర్మాణ క్రమము ననుసరించి- వాక్యములు మూడు రకములుగా విభజింపబడినాయి. అవి ఏవనగా- 1] Simple Sentence, 2] Complex Sentence, 3] Compound Sentence(వీటిని గురించి "Phrases & Clauses" అను అంశములో సోదాహరణముగా వివరించబడినది).

Subject and predicate
(కర్త మరియు ఆఖ్యాతము)

సాధారణముగా ప్రతి వాక్యమునూ- "1] Subject (కర్త), 2] Predicate (ఆఖ్యాతము)"- అను రెండు భాగములుగా విభజింకవచ్చును.

1] Subject :- ఏ వాక్యము నందైనను- 'Noun (నామవాచకము)' గాని, 'Pronoun (సర్వనామము)' గాని తప్పక ఉంటుంది. (అట్లు లేకుండుట అరుదు). ఆ noun లేదా pronoun ను గురించియే- ఆ వాక్యము చెప్పబడి ఉంటుంది. కనుకనే ∴ ఆ noun లేదా pronoun ను- "Subject (కర్త)" అని అంటారు.

2] Predicate :- వాక్యములో నుండెడు- 'Subject'ను గురించి వివరించు మిగతా 'వాక్యభాగము'ను- "Predicate" అని అంటారు. ఈ క్రింది ఉదాహరణలను గమనించండి!

Subject	*Predicate*
The ring (ఉంగరము)-	is made of gold (బంగారముతో చేయబడినది).
She (ఆమె)-	smiled (నవ్వెను).
Cat (పిల్లి)-	drinks milk (పాలు త్రాగును)
Chowdary (చౌదరి)-	is a rich farmer (మోతుబరి రైతు)!
Ravali (రవళి)-	wrote a letter (ఒక ఉత్తరము వ్రాసెను).

పై వాక్యములలో గల 'Subject' లనూ, వాటిని గురించి వివరించు 'predicate' లనూ గ్రహించారు కదూ!

ప్రతి 'predicate' లోనూ.... ఒక ముఖ్యమైన భాగము ఉన్నది. అది ఏమనగా.... "కర్త చేసిన పని" దీనినే- "Verb (క్రియ)" అని అంటారు. పై

వాక్యములలో- "is made, smiled, drinks, is, wrote" అనునవి క్రియలు! ప్రతి 'Predicate నందును- "Verb" అనునది తప్పనిసరిగా ఉంటుంది. క్రియే గాక .... 'Subject' చేయు పనిని- అనుభవించే పదము కూడ ఒకటి ఉంటుంది. ఈ 'అనుభవించే పదము'నే- "Object(కర్మ)" అని అంటారు. పై వాక్యములలో "gold, milk, farmer, letter" అనునవి కర్మలు!

Def.:- 1] ఒక పనిని చేయునది లేక చేయువాడు— కర్త (Subject)!

2] కర్త చేయుపని— క్రియ (verb)!!

3] ఆపనిని అనుభవించునది లేక అనుభవించువాడు—కర్మ(Object)!!!

ఇట్లు వాక్యములోని 'Subject'ను- ఒక భాగముగాను; 'Verb'మరియు'Object' అను కలిపి "predicate" అను మరొక భాగముగాను మొత్తము రెండు భాగములుగా విభజించియున్నారు. ఈ క్రింది పట్టికలోని- 'వాక్య విభజన'ను పరిశీలించి గ్రహించండి!

Subject	*Predicate*	
	Verb	*object*
The cow	eats	grass.
The pen	is	black.
Ranjith	killed	a tiger.
I	saw	an elephant
Gopal	speaks	Tamil.

సాధారణముగా.... "కర్త, క్రియ, కర్మ" అను మూడు భాగములు లేకుండా వాక్యములుండవు. ఐతే.... ఒక్కొక్కసారి 'కర్త' లేకుండా కేవలము 'క్రియ, కర్మ లతో మాత్రమే వాక్యము లేర్పడును.

Ex.:- 1] Come here (ఇక్కడకు రమ్ము)! 2] Go there (అక్కడకు పొమ్ము)! 3] Sit down (కూర్చొనుము)! 4] Stand up (నిలబడుము)! నిజమునకు ఈ వాక్యములకు ముందు- "You"అను "Subject" ఉండాలి......ఐతే కర్త లోపించిననూ.... పదములు అర్థవంతముగానే ఉన్నందువలన.... అవి 'వాక్యములు'గానే పరిగణింపబడు తున్నాయి.

ఇట్లే.... ఒక్కొక్కసారి 'కర్మ' లేకుండా.... 'కర్త, క్రియ'లతో మాత్రమే వాక్యము లేర్పడ గలవు. ఐనను.... అర్థవంతముగా ఉండుటవలన....ఇవి 'వాక్యములు'గా పేర్కొనబడినాయి. *Ex.*:- 1] She came (ఆమె వచ్చెను). 2]

They laughed (వారు నవ్వారు). 3] Sarika cooks (సారిక వండును) 4] Suman goes (సుమన్ వెళ్ళును).

NOTE :- 1] సాధారణముగా.... తెలుగు వాక్య నిర్మాణ పద్ధతిలో- "కర్త, కర్మ, క్రియ" అనునవి ఒక వరుస క్రమములో వస్తాయి. ఉదా॥ :- ప్రియ (కర్త) మామిడిపండ్లు (కర్మ) తింటుంది (క్రియ).

2] ఆంగ్ల వాక్య నిర్మాణము- తెలుగు వాక్య నిర్మాణమువలె ఉండదు. సాధారణముగా ఆంగ్లవాక్య నిర్మాణము- "కర్త, క్రియ, కర్మ" అను వరుస క్రమములో ఉంటుంది. *Ex*.:- priya (Subject=కర్త) eats (Verb=క్రియ) mangoes (Object=కర్మ).

PHRASES and CLAUSES

(వాక్య భాగములు మరియు వాక్యాంగములు)

ఆంగ్ల వాక్య నిర్మాణములో- "Phrase, Clause" అనునవి ముఖ్యపాత్ర వహిస్తాయి. ఇవి రెండునూ- వాక్యమునందలి భాగములే అనను.... 'Phrase' కన్నా ... 'Clause' శక్తివంతమైనది! అర్థవంతమైనది!!

1] Phrases (వాక్యభాగములు):- పూర్తి అర్థము నీయకున్ననూ.... కొంత అర్థమునిస్తూ....కర్తగాని, క్రియగాని లేని 'మాటల సముదాయము'లను లేదా 'వాక్య భాగముల'ను-"Phrases" అని అంటారు. ఉదాహరణకు ఈ క్రింది వాక్యములను గమనించండి!

1] Rekha waits *to receive a letter* (ఒక లేఖను స్వీకరించేందుకు రేఖ వేచియున్నది). 2] Shobha Naidu is a great dancer *having so many awards* (పెక్కు బహుమతులను పొందియున్న శోభానాయుడు ఒక గొప్ప నర్తకి)! 3] Gopal is a good teacher *for several Students* (ఎందరో విద్యార్థులకు గోపాల్ ఒక మంచి ఉపాధ్యాయుడు)! 4] Raghava teaches *in a right method* (సరైన పద్ధతిలో రాఘవ బోధించును).

KINDS OF PHRASES (వాక్యభాగముల రకములు):-వాక్యమునందలి- "Noun, Adjective, Adverb" అను వాటిని ఉపయోగించు పద్ధతిని బట్టి ... "Phrases"ను- మూడు రకములుగా విభజించారు. అవి ఏవనగా....

a) Noun phrases, b) Adjective phrases, c) Adverb phrases.

a) Noun phrases (నామవాచక వాక్యభాగములు):- కొన్ని వాక్యములయందు- 'కొన్ని మాటల సముదాయము' లేదా 'వాక్యభాగము' 'Noun' వలె పనిచేస్తుంది. అట్టి 'మాటల సముదాయము'ను- "Noun phrases" అని అంటారు. ఈ క్రింది ఉదాహరణలను చూడండి!

1] Kaveri expects *to deliver a child* (బిడ్డను ప్రసవించుటకు కావేరి నిరీక్షిస్తున్నది). ఈ వాక్యములో.... "Child" అను Noun- "expects" అను క్రియకు- 'object'గా పనిచేస్తున్నది. "Child" అను Noun- "to deliver a child" అను 'మాటల సముదాయము'గా విస్తరించబడి, 'Noun phrase' ఐనది.

2] Sulochana is carrying *a basket of flowers* (ఒక పూలబుట్టను సులోచన తీసికొని వెళుతున్నది). ఈ వాక్యములో.... "is carrying" అను క్రియకు 'objects'గా నున్న- "basket, flowers" అను 'nouns' విస్తరించబడి; "a basket of flowers" అను 'Noun phrase' ఐనది.

b) Adjective phrases (విశేషణ వాక్యభాగములు):- కొన్ని వాక్యముల యందలి- కొన్ని 'మాటల సముదాయములు'- 'Adjective' వలె పని చేస్తాయి. అట్టి వాటిని- "Adjective phrases" అని అంటారు. ఉదాహరణకు- ఈ క్రింది వాక్యములను గమనించండి!

1] The pen *on the table* is yours (మేజా బల్లమీద ఉన్న కలము నీది)! ఈ వాక్యములోని "on the table" అను పదముల సముదాయము- Adjectives కాకపోయిననూ.... "The pen" అను 'noun' యొక్క అర్థమును వివరించు విశేషణముగా నుండుటవలన....'Adjective phrase' ఐనది.

2] Gowtham is a political leader *who has a good character* (సచ్ఛీలుడైన గౌతమ్- ఒక రాజకీయ నాయకుడు)! ఈ వాక్యములోని "Leader" లేదా "Gowtham" అను 'Noun'ను గురించి విశేషణముగా చెప్పబడిన- "who has a good character" అనునది- 'Adjective phrase' ఐనది.

c) Adverb phrases (క్రియా విశేషణ వాక్యభాగములు):- ఏ వాక్యములోనైననూ ... ఒక 'మాటల సముదాయము (phrase)'- 'Adverb' వలె పనిచేసినపుడు . అట్టివాటిని- "Adverb phrases" అని అంటారు. ఈ క్రింది ఉదాహరణ వాక్యములను గమనించండి!

1] Anitha will come *in the morning* (అనిత ఉదయమువేళ వస్తుంది). ఈ వాక్యములోని.... "in the morning" అను phrase 'Adverb' వలె పని చేయుచున్నది.

2] Race horses will run *in swift manner* (పందెపు గుఱ్ఱములు వడి గల రీతిలో పరుగు లిడును). ఈ వాక్యములోని.... "in swift manner" అను phrase- 'Adverb' వలె పనిచేయు చున్నది.

2] Clauses (వాక్యాంగములు) :-

సంపూర్ణమైన అర్థము నిస్తూ.... కర్త, క్రియలను కలిగియున్న 'మాటల సముదాయము'లను లేదా 'వాక్యాంగము'లను- "clauses" అని అంటారు. ఈ క్రింది ఉదాహరణ వాక్యము లను గమనించండి!

1] Sudha expects *that she will get an award* (తానొక బహుమతి పొందుటకు సుధ నిరీక్షిస్తున్నది). ఈ వాక్యములో.... "that she will get an award" అనునది- 'phrase' వలె మాటల సముదాయమే ఐననూ.... ఇందులో "she" అను కర్త ఉండుటవలన మరియు "will get" అను క్రియ వుండుట వలన.... 'పూర్తి అర్థమునిచ్చు వాక్యాంగము' ఐనది. కాబట్టి ఇది- 'Clause'ఐనది

2] This is the bridge *that my father constructed* (మా నాన్నగారు నిర్మించిన వంతెన ఇది)! ఈ వాక్యములో.... "my father" అను కర్త, "con structed" అను క్రియ పూర్తి అర్థమునిస్తూ ఉండుటవలన...."that my father constructed" అనునది 'Clause' ఐనది.

KINDS OF CLAUSES (వాక్యాంగముల రకములు):-

వాక్య ములో clauses అమరిన పద్ధతిని బట్టి.... 'clause'లను- ప్రధానముగా రెండు రకములుగా విభజించారు. అవి ఏవనగా.... A) principal Clauses or Main Clauses, B) Sub ordinate Clauses.

A) PRINCIPAL CLAUSES or MAIN CLAUSES (ప్రధాన లేదా ముఖ్య వాక్యాంగములు):-

ఏదేని ఒక వాక్యములో ఒకటి కన్న ఎక్కువ 'clauses' ఉన్నపుడు.... వాటిలో- 'తనంతట తానుగా పూర్తి అర్థము నిచ్చు' Clause'లను- "principal Clauses" or "Main Clauses" అని అంటారు.

Ex.:- *Govind has a foreign car* which is very expensive (గోవింద్ చాల ఖరీదైన విదేశీ శకటమును కలిగియున్నాడు).

Def.:- సాధారణముగా ఒక వాక్యములో ఎన్ని 'క్రియ'లు ఉండునో.... అన్ని 'Clause'లు ఉండును. పై వాక్యములో- "has", "is" అను రెండు క్రియలు ఉన్నవి. "Govind has a foreign car" మరియు "which is very expensive" అను రెండు 'Clause'లు ఉన్నవి. ఐతే.... ఈ రెండింటిలో... "Govind has a foreign car (గోవింద్ ఒక విదేశీ శకటమును కలిగియున్నాడు)" అను 'Clause' మాత్రమే తనంతట తానుగా పూర్తి అర్థము నిచ్చుచుండుటవలన "Main Clause' ఐనది. "which is very expensive" (ఏది చాల ఖరీదైనదో)"... అను Clause సంపూర్ణ అర్థము నిచ్చుటలేదు.

B) SUB-ORDINATE CLAUSES (ఆధారిత వాక్యాంగములు):- తనంతట తానుగా పూర్తి అర్థము నీయలేక మరొక 'clause' మీద ఆధారపడి యుండు వాక్యాంగములను- "Sub-ordinate clauses" అని అంటారు.

Ex.:- Govind has a foreign car *which is very expensive* (గోవింద్ చాల ఖరీదైన విదేశీ శకటమును కలిగియున్నాడు). ఈ వాక్యములోని.... "which is very expensive" అను clause (క్లాజ్)- తనంతట తాను పూర్తి అర్థము నీయలేక.... "Govind has a foreign car" అను 'Main Clause' మీద ఆధారపడినది- కాబట్టి ... ఇది 'Sub-ordinate clause' ఐనది.

KINDS OF SUB-ORDINATE CLAUSES (ఆధారిత వాక్యాంగముల రకములు):- ఆయా వాక్యములలో- "Noun", "Adjective", "Adverb" అనునవి చేయు పనులను అనుసరించి- 'Sub-ordinate Clauses'" "1] Noun Clauses, 2] Adjective Clauses, 3] Adverb Clauses' అను మూడు రకములుగా విభజింపబడినవి.

1] Noun Clauses (నామవాచక వాక్యాంగములు):- ఒక వాక్యములో- 'Noun' చేయు పనిని విస్తరింపజేయునట్టి 'Clause' ను- "Noun Clauses" అని అంటారు.

Ex.:- 1] I know *that she is a good teacher* (ఆమె ఒక మంచి ఉపాధ్యాయిని అని నాకు తెలుసు)! 2] I differ from *what he says* (అతను చెప్పుదానిని- నేను విభేదిస్తున్నాను). 3] The fact is *that she is able to do the work* (ఆమె ఆ పని చేయుటకు సమర్థురాలనునది సత్యము)! 4] It is certain *that she will come to-morrow* (ఆమె రేపు వచ్చుట తప్పని సరి)!

NOTE :- సాధారణముగా.... "Noun Clauses" అనునవి- 'That'తో గాని, 'what'తో గాని ప్రారంభమౌతాయి.

2] **Adjective Clauses**(విశేషణ వాక్యాంగములు):- ఒక వాక్యములోని 'Noun'ను గాని లేదా 'pronoun'ను గాని- 'qualify' చేస్తూ వచ్చే 'clause' లను- అనగా 'Adjective' చేయుపనినే విస్తరించి చేయునట్టి 'clause' లను "Adjective Clauses" అని అంటారు.

1] She is the girl *whom I loved for the last three months* (గత మూడు నెలలుగా నేను ప్రేమించినది ఈ అమ్మాయినే)! 2] This is the pen *which I lost yesterday* (నిన్న నేను పోగొట్టుకొన్నది ఈ కలమునే)! 3] Sankar is a boy *who is both clever and mischievous* (తెలివి మరియు తుంటరి తనము రెండునూ గల బాలుడు శంకర్)! ఈ వాక్యములలోని "girl, pen, boy" అను 'Nouns'ను- ఆ తరువాత వచ్చిన 'adjective clauses' qualify చేస్తున్నాయి.

NOTE :- సాధారణముగా "adjective clauses" అనునవి- "who, which, whom" అను పదములతో ప్రారంభమౌతాయి. ఏ 'Noun'ను- qualify చేయునో.... ఆ Noun తరువాతనే.... 'adjective clauses' ఉంటాయి.

3] ADVERB CLAUSES(క్రియావిశేషణ వాక్యాంగములు):- ఒక వాక్యములోని 'Adverb' చేయు పనినే- విస్తరింపజేయు 'Clause'లను- "adverb clauses" అని అంటారు. వీటిని ఈ క్రింది పది విధములుగా విభజించారు. i) Adverb clause of Time, ii) adverb clause of place, iii) adverb clause of purpose, iv) adverb clause of Reason, v) adverb clause of condition, vi) adverb clause of compa-

rison, vii) adverb clause of result, viii) adverb clause of supposition, ix) adverb clause of concession; x) adverb clause of manner.

i) Adverb clause of Time (కాల సూచక క్రియావిశేషణ వాక్యాంగము):- కాలమును సూచించు 'Adverb clause'ను- "adverb clause of time" అని అంటారు.

Ex.:- *When the teacher enters*, the students stand (ఉపాధ్యాయుడు ప్రవేశించినప్పుడే విద్యార్థులు నిలబడతారు). ఈ వాక్యములోని adverb clause లోని "When" అను పదము- 'కాలము'ను సూచించు చున్నది.

ii) Adverb clause of place (స్థల సూచక క్రియా విశేషణ వాక్యాంగము):- స్థలమును సూచించు 'Adverb clause'ను- "adverb clause of place" అని అంటారు.

Ex.:- The woman searched *where she lost her purse* (తన రూకల సంచిని- పోగొట్టుకున్న చోటనే ఆమె వెతకినది). ఈ వాక్యములోని 'adverb clause' లోని "where" అను పదము- 'place'ను సూచించుచున్నది.

iii) Adverb clause of Purpose (ప్రయోజనాత్మక క్రియా విశేషణ వాక్యాంగము):- ప్రయోజనమును లేదా ఉద్దేశమును లేదా లక్ష్యమును సూచించు 'adverb clause' ను- "adverb clause of purpose" అని అంటారు.

Ex.:- Swetha serves hot *so that the guests may enjoy the dishes* (అతిథులు వంటకాలను ఆస్వాదించుట కొఱకు శ్వేత వేడివేడిగా వడ్డిస్తుంది). ఈ వాక్యములోని 'Adverb clause' లోని "so that" అను పదము 'ప్రయోజనము'ను సూచిస్తుంది.

iv) Adverb clause of Reason (హేతుసూచక క్రియా విశేషణ వాక్యాంగము):- హేతువును లేదా కారణమును సూచించు 'adverb clause'ను- "Adverb clause of Reason" అని అంటారు.

Ex. :- The building collapsed *because they did not constructit properly* (కట్టడము కూలిపోయినది ఎందుకంటే.... వారు దానిని సక్రమముగా కట్టలేదు). ఈ వాక్యములోని 'Adverb clause' లోని- "because" అను పదము 'కారణము'ను సూచిస్తూ ఉన్నది.

v) Adverb clause of Condition (నిబంధనాత్మక క్రియా విశేషణ వాక్యాంగము):- నిబంధనను సూచించు 'Adverb Clause'ను- "Adverb Clause of Condition" అని అంటారు. *Ex.*:- He will go *if his brother comes* (అతని సోదరుడు వచ్చినచో అతడు వెళతాడు). ఈ వాక్యములోని 'Adverb Clause'లోని "if"- అను పదము 'నిబంధన'ను సూచిస్తున్నది.

vi) Adverb clause of Comparison(తరతమ సూచక క్రియా విశేషణ వాక్యాంగము):- సరిపోల్చుటను సూచించు 'Adverb Clause'ను- Adverb clause of Comparison"అని అంటారు.

Ex.:- Pallavi is cleverer *than Padmaja* (పద్మజ కంటె- పల్లవి తెలివైనది). ఈ వాక్యములోని 'Adverb Clause' లోని "than" అను పదము 'తారతమ్యము'ను సూచిస్తున్నది.

NOTE :- 'క్రియ' లేకుండా 'Clause' వుండదు. "than Padmaja" అను clauseలో- 'క్రియ (Verb)' లేదు. "మరైతే.... ఎట్లు 'clause' ఐనది?" అను సందేహము కలుగుచున్నది. మనము- 'than Padmaja' తరువాత- 'is' వున్నట్లుగా భావించాలి. ఆంగ్లభాషలో ఇట్టి ప్రయోగములు సర్వసామాన్యము!

vii) Adverb clause of Result (ఫలితసూచక క్రియా విశేషణ వాక్యాంగము):- 'ఫలితము'ను లేదా 'పరిణామము'ను సూచించు 'Adverb Clause'ను- "Adverb clause of Result" అని అంటారు.

Ex.:- Savithri was so tired *that she could not cook* (సావిత్రి బాగా అలసిపోవుటవలన వంట చేయలేకున్నది). ఈ వాక్యములోని 'Adverb Clause' లోని- "that" అను పదము 'ఫలితము'ను సూచిస్తున్నది.

viii) Adverb clause of Supposition (ఊహాత్మక క్రియా విశేషణ వాక్యాంగము):- ఊహామీద ఆధారపడుటను సూచించు 'Adverb Clause'ను- "Adverb Clause of Supposition" అని అంటారు.

Ex.:- Even if it rains, I shall go (వర్షము కురిసినప్పటికీ.... నేను వెళ వలసినదే)! ఈ వాక్యములోని 'Adverb Clause' లోని- "Even if" అనున ఊహ మీద ఆధారపడుటను సూచిస్తున్నది.

ix) Adverb clause of Concession (వితరణ సూచక క్రియా విశేషణ వాక్యాంగము):- వితరణను సూచించు 'Adverb Clause'ను- "Adverb clause of Concesssion" అని అంటారు.

Ex.:- Though Latha is poor she is honest (లత పేదరాలు అయినప్పటికీ ఆమె నిజాయతీ గలది). ఈ వాక్యములోని 'Adverb Clause'లోని-"though" అను పదము 'వితరణ'ను సూచిస్తున్నది.

x) Adverb clause of Manner (విధాన సూచక క్రియా విశేషణ వాక్యాంగము):- 'విధానము'ను లేదా 'రీతి'ని సూచించు 'Adverb Clause'ను- "Adverb clause of Manner" అని అంటారు.

Ex.:- Please do *as I did yesterday* (నేను నిన్న చేసిన విధముగా చేయ వలసి చేయండి)! ఈ వాక్యములోని 'Adverb Clause' లోని- "as" అను పదము.... 'విధానము'ను సూచిస్తున్నది.

CLAUSES AND SENTENCES (వాక్యాంగములు మరియు వాక్యములు):- 'వాక్య నిర్మాణము (Construction of Sentence)' నను సరించి ఆంగ్ల వాక్యములు- "1] Simple Sentence, 2] Complex Sentence, 3] Compound Sentence" అను మూడు రకములుగా విభజింపబడి నాయి. ఈ "విభజన" అన్నది.... ఆయా వాక్యములలోని- phrase, clause ల వాడుకను బట్టి జరిగినది.

1] Simple sentence (సామాన్య వాక్యము):- 'Subject'తో పాటు.... ఒకే ఒక 'finite verb' కలిగియున్న వాక్యమును- "Simple Sentence" అని అంటారు.

Note :- "Finite Verb" అనగా... సంపూర్ణ అర్థమును కలిగి ఉన్న క్రియ సామాన్యముగా 'Simple Sentence'లో- 'clause' వుండదు. 'phrase' ఉండ వచ్చును. 'Kinds of Sentences' విభాగములో ఇంతకు పూర్వము వివరించ

బడిన నాలుగు రకముల వాక్యములను- 'Simple Sentences'గా పేర్కొన వచ్చును.

2] **Complex sentence** (సంక్లిష్ట వాక్యము):- ఒక 'Main Clause'ను మరియు ఒకటిగాని లేదా ఒకటి కంటె ఎక్కువగాని 'Sub-ordinate Clause'లను కలిగియున్న వాక్యమును-"Complex Sentence" అని అంటారు. ఈ క్రింది ఉదాహరణ వాక్యములను గమనించండి!

1] Let me know where you were studied (మీరు ఎక్కడ చదివి యున్నారో నన్ను తెలిసికోనివ్వండి)! ఈ వాక్యములో "Let me know" అను ఒక 'Main Clause' మరియు "Where you were studied" అను ఒక 'Sub-ordinate Clause'లు ఉన్నవి.

2] Give me your pen which is in your pocket (మీ జేబులో ఉన్నట్టి మీ కలమును నా కివ్వండి)! ఈ వాక్యములో- "Give me your pen"అను ఒక 'Main Clause' మరియు "Which is in your pocket" అను- ఒక Sub-ordinate Ciause లు ఉన్నవి.

3] **Compound Sentence** (మహావాక్యము) :- "Sub-ordinate Clause" అనునది- ఉన్ననూ, లేకున్ననూ.... రెండుగాని, అంతకంటె ఎక్కువ గాని- 'Main Clauses' ఉన్న వాక్యమును- "Compound Sentence" అని అంటారు. ఈ క్రింది ఉదాహరణలను చూడండి!

1] Rajesh was ill and therefore he was absent from office (రాజేష్ అస్వస్థుడు అగుటవలన ఆఫీస్‌కు హాజరు కాలేదు). ఈ వాక్యములో- "Rajesh was ill" మరియు "Therefore he was absent from office" అను రెండు 'Main Clauses' ఉన్నవి.

2] The examinations were over and hence the students vacated hostel (పరీక్షలు ఐపోయినవి గాబట్టి.... విద్యార్థులు వసతి గృహమును ఖాళీ చేసారు). ఈ వాక్యములో.... "The examinations were over" మరియు "Hence the students vacated hostel" అను రెండు 'Main Clauses' ఉన్నవి.

NOTE :- రెండు 'Main Clauses' ఉన్న 'compound sentence'ను-

కలిగియున్న 'compound sentence' ను- "Multiple Sentence అంటారు. పోతే.... 'simple sentence'ను- 'complex sentence' 'complex sentence'ను- 'compound sentence'గాను; 'simple tence'ను- 'compound sentence' గాను ఇలా.... "Sentence ను రకముల Sentences గా మార్చుటకు ఏమి చేయాలి?" అన్న వివరములను విభాగములో తెలిసికొందాము.

NUMBER (వచనము)

నామవాచక (Noun) పదములను- సంఖ్యాపరముగా.... 1] Sin Number, 2] Plural Number" అను రెండు రకములుగా విభజించారు

1] Singular Number (ఏకవచనము) :- ఒకటిగా ఉన్నట్లు జేయు- Ass (గాడిద), Pen (కలము), Box (పెట్టె), Woman మున్నగు నామవాచక పదములను- "Singular Number" అని అంటారు.

2] Plural Number (బహువచనము):-రెండుగా గాని లేదా కంటే ఎక్కువ సంఖ్యలో ఉన్నట్లు తెలియజేయు- Asses (గాడిదలు), (కలములు), Boxes (పెట్టెలు), Women (స్త్రీలు) మున్నగు నామ పదములను- "Plural Number" అని అంటారు.

FROM SINGULAR FORM TO PLURAL FO

(ఏక రూపము నుండి- బహు రూపమునకు):-ఏకవచన రూపములో 'Nouns'ను- బహువచన రూపములోనికి మార్చుటకు.... అనేక మార్గ ఉన్నవి. వీటిలో ముఖ్యమైన వాటిని ఈ క్రింద చూడండి!

1] సాధారణముగా.... 'Singular Number'లో ఉన్న చాల Nouns కు- చివర "s" అను అక్షరము చేర్చుటవలన.... అవి 'plural number' మారుతాయి.

Ex.:- 1] cat (పిల్లి)— cats (పిల్లులు). 2] dog (కుక్క)— d (కుక్కలు). 3] boy (బాలుడు)— boys (బాలురు). 4] girl (బాలిక) girls (బాలికలు). 5] pen (కలము)— pens (కలములు).

2] Singular Number లో వున్న కొన్ని నామవాచక పదములు- "s, ss, ch, x" అను అక్షరములతో పూర్తి ఔతాయి. అట్టి పదముల చివర- "es" అక్షరములను చేర్చుటవలన వీటికి- 'plural number' ...

Ex.:- 1] gas (వాయువు)— gases (వాయువులు). 2] bus (బండి)— buses (బండ్లు). 3] ass (గాడిద)— asses (గాడిదలు). 4] kiss (ముద్దు)— kisses (ముద్దులు). 5] bush (పొద)— bushes (పొదలు). 6] brush (కుంచె)— brushes (కుంచెలు). 7] branch (చెట్టుకొమ్మ)— branches (చెట్టు కొమ్మలు). 8] watch (గడియారము)— watches (గడియారములు). 9] box (పెట్టె)— boxes (పెట్టెలు). 10] pass (మార్గము)— passes (మార్గములు).

3] Singular Number లో ఉన్న కొన్ని నామవాచక పదములు- 'y'తో అంతమౌతూ ఉంటాయి. ఈ 'y'కి ముందు హల్లు ఉంటుంది. ఇట్టి పదములను 'plural number'లోనికి మార్చాలంటే....'y'ని తొలగించి, దీని స్థానములో.... "ies" అను అక్షరములను చేర్చితే.... సరిపోతుంది.

Ex.:- 1] city (నగరము)— cit*ies*(నగరములు). 2] body(శరీరము)— bod*ies* (శరీరములు). 3] country (దేశము)— countr*ies* (దేశములు). 4] story (కథ)— stor*ies* (కథలు). 5] family (కుటుంబము)— famil*ies* (కుటుంబములు). 6] lady (స్త్రీ)— lad*ies* (స్త్రీలు).

Note :- 'y'తో అంతమగు కొన్ని నామవాచక పదములలో.... ఈ 'y'కి ముందు- అచ్చు ఉంటుంది. ఇట్టి పదములకు చివర- కేవలము "s" అను అక్షరమును చేర్చితే చాలు.... అవి 'plural number' రూపమును పొందుతాయి.

Ex.:-key (తాళపు చెవి)—key*s* (తాళపు చెవులు). 2] monkey (కోతి)— monkey*s* (కోతులు) 3] ray (కిరణము)— ray*s* (కిరణములు). 4] kidney (మూత్రపిండము)— kidney*s* (మూత్రపిండములు). 5] journey (ప్రయాణము)— journey*s* (ప్రయాణములు). 6] play (ఆట)— play (ఆటలు).

4] సాధారణముగా...."o" అను అక్షరముతో అంతమయ్యే ఏకవచన నామవాచక పదములకు చివర.... "es" అను అక్షరములను చేర్చుటవలన ... అవి 'plural number'లోనికి మారుతాయి.

Ex.:- 1] mango (మామిడిపండు)—mango*es* (మామిడిపండ్లు). 2] hero (కథానాయకుడు)— hero*es* (కథానాయకులు). 3] echo (ప్రతిధ్వని)—

echoes (ప్రతిధ్వనులు). 4] valcano (అగ్నిపర్వతము)— valcanc (అగ్నిపర్వతములు) 5] buffalo (గేదె)— buffeloes (గేదెలు).

NOTE :- 'o'తో అంతమగు ఈ క్రింది 'nouns'కు మాత్రము- పై నియమః వర్తించదు. వీటికి "s" అను ఒక అక్షరమును చేర్చుట చేతనే.... ఇవి 'plur number' లోనికి మారుగలవు.

Ex.:- 1] photo (చిత్తరువు)— photos (చిత్తరువులు). 2] radio (ఆకా వాణి)— radios (ఆకాశవాణులు). 3] piano (సంగీతపు పెట్టె)— pianc (సంగీతపు పెట్టెలు). 4] bamboo (బొంగు)— bomboos (బొంగులు 5] canto (కాండము)— cantos (కాండములు).

5] 'f'తో గాని, 'fe'తో గాని అంతమగు 'Singular Number' నామవాచ పదములను- 'plural form' లోనికి మార్చాలంటే.... ఆ పదము చివరగల 'f లేదా 'fe'లను తీసివేసి; ఆ స్థానములో "ves" అను అక్షరములను చేర్చాలి.

Ex.:- 1] leaf (ఆకు)— leaves (ఆకులు). 2] loaf (రొట్టెముక్క)— loaves (రొట్టెముక్కలు). 3] life (జీవితము)— lives (జీవితములు). 4] knife (కత్తి)— knives (కత్తులు). 5] thief (దొంగ)— thieves (దొంగలు).

NOTE :- 'f'తో లేదా 'fe'తో అంతమగు ఈ క్రింది 'nouns'కు- పై నిబం ధన వర్తించదు. వీటికి- "s"అను అక్షరమును మాత్రము చేర్చితే చాలు.... plural forms ఏర్పడతాయి.

Ex.:- 1] hoof (డెక్క)— hoofs (డెక్కలు). 2] roof (ఇంటికప్పు)— roofs (ఇంటికప్పులు). 3] proof (నిదర్శనము)— proofs (నిదర్శన ములు). 4] dwarf (మఱుగుజ్జు)— dwarfs (మఱుగుజ్జులు). 5] safe (ఇనుప పెట్టె)— safes (ఇనుపపెట్టెలు). 6] strife (పోరాటము)— strifes (పోరాటములు).

6] కొన్ని నామవాచక పదముల లోపల ఉన్న 'అచ్చు' అక్షరములను మార్చుట వలన....'singular form' నుండి- 'plural form' నకు మారుతాయి.

Ex.:- 1] foot (పాదము)— feet (పాదములు). 2] tooth(దంతము)— teeth (దంతములు). 3] goose (బాతు)— geese (...

(మనుష్యుడు)— men (మనుష్యులు). 5] woman (స్త్రీ)— women (స్త్రీలు).

NOTE :- కొన్ని పదములకు-'అచ్చు'లతో పాటుగా....'హల్లు'లు కూడ మారుట విశేషము! *Ex*.:- 1] mouse (ఎలుక)— mice (ఎలుకలు). 2] louse (పేను)— lice (పేలు)!

7] కొన్ని నామవాచక పదములు ఎల్లవేళలా.... 'plural numbers' గానే ఉంటాయి. వీటికి- 'singular number' రూపములేదు.

Ex.:- 1] nuptials (గర్భాదానము); 2] measles (అమ్మవారు, పొంగు); 3] mumps (గవదబిళ్ళలు); 4] scissors (కత్తెర); 5] pincers (గ్రావణము); 6] annals (చరిత్ర), 7] obsequies (ఉత్తర క్రియలు), 8] spectacles (కళ్ళజోడు), 10] thanks (కృతజ్ఞతలు) etc.

8] కొన్ని నామవాచక పదములకు చివర- 's' ఉండి, ఇవి'plural numbers'గా కనిపిస్తాయి గానీ.... ఇవి ఎల్లవేళలా- 'singular number' రూపములోనే ఉంటాయి.

Ex.:- 1] politics (రాజకీయ శాస్త్రము), 2] physics (భౌతిక శాస్త్రము), 3] Mathematics (గణితశాస్త్రము), 4] Mechanics (యంత్రశాస్త్రము), 5] News (వార్త) etc.

9] కొన్ని Nouns- 'singular number' లోనూ, 'plural number'లోనూ, ఒకే విధముగా ఉంటాయి.

Ex.:- 1] sheep (గొఱ్ఱె/గొఱ్ఱెలు), 2] deer (లేడి/లేళ్ళు), 3] swine (పంది/పందులు), 4] cod (గండుమీను చేప/గండుమీను చేపలు), salmon (ఓజాతి చేప/ఓజాతి చేపలు) etc.

NOTE :- సంఖ్యాపదముల తరువాత వచ్చు ఈ క్రింది 'nouns' కూడ.... ఏకవచన మరియు బహువచన రూపములలో ఒకే విధముగా ఉంటాయి. 1] dozen (పంద్రెండు/లు), 2] gross (పంద్రెండు×పంద్రెండు/లు) 3] hundred (వంద/లు), 4] thousand (వేయి/వేలు) 5] score (ఇరువది/లు), 6] pair (జత/లు).

Ex.:- 1] This air cooler costs *three* thousand rupees (ఈ వాయు శీతల యంత్రము మూడువేయి/వేల రూపాయల ఖరీదు చేస్తుంది). 2] She sold *five* dozen eggs (ఆమె ఐదు పండ్రెండు/లు గ్రుడ్లు అమ్మినది).

10] ఈ క్రింద ఉదహరించిన కొన్ని 'nouns'.... రెండు లేదా మూడు పదముల కలయికతో ఏర్పడినవి. వీనిని "Compound Nouns" అని అంటారు. వీటికి 'బహువచన రూపము' రావాలంటే....ఆయా పదముల నందలి ముఖ్యమైన పదమునకు-"s"అను అక్షరమును చేర్చాలి. ఉదాహరణకు ఈ క్రింది 'సంయుక్త నామవాచకపదము'లను చూడండి!

1] Son-in-law (అల్లుడు)— son*s*-in-law (అల్లుండ్రు). 2] Daughter-in-law (కోడలు)— Daughter*s*-in-law (కోడండ్రు). 3] Step-son (సవతి కొడుకు)— step-son*s* (సవతి కొడుకులు). 4] Step-brother (సవతి సోదరుడు)— step-brother*s* (సవతి సోదరులు). 5] Maid-servent (సేవకురాలు)— Maid Servant*s* (సేవకురాండ్రు). 6] Commander in-chief (సేనాపతి)— Commander*s*-in-Chief (సేనాపతులు).

11] కొన్ని నామవాచక పదములకు చివరలో 's' లేనందు వలన.... అవి- 'singular numbers'గా కనిపిస్తాయి గానీ .. కాదు. అవి- 'plural number' లోనే ఉంటాయి.

Ex.:- people (ప్రజలు), poultry (కోళ్ళు), cattle (పశువులు) etc.

12] అక్షరములనుగానీ, అంకెలు లేదా సంఖ్యలను గానీ- 'singular number' నుండి 'plural number' కు మార్చాలంటే.... ఆ అంకెలకు పైన apostrophe (') గుర్తును ఉంచి, దీని ప్రక్కన s ను చేర్చాలి. ఈ క్రింది ఉదాహరణలను గమనించండి!

1] There are three *i's* and four *e's* in that sentence (ఆ వాక్యములో మూడు 'ఐ'లు మరియు నాలుగు 'ఇ'లు కలవు). 2] The teacher wrote two *6's* and three *12's* on the black board (ఉపాధ్యాయుడు నల్లబల్లమీద- రెండు 'ఆరు'లను మరియు మూడు 'పండ్రెండు'లను వ్రాసెను).

13] కొన్ని 'nouns'.... 'singular number'లో- ఒక విధమైన అర్థమునూ, 'plural number'లో- మరొక విధమైన అర్థమునూ ఇస్తాయి. ఈ క్రింది ఉదాహరణలను గమనించండి!

1] tin (తగరము)- tins (తగరపు డబ్బాలు). 2] iron (ఇనుము)- irons (సంకెళ్ళు). 3] copper (రాగి)- coppers (రాగి నాణెములు). 4] fish (చేప)- fishes (వేర్వేరు జాతి చేపలు). 5] quarter (నాలుగవ వంతు)- quarters (నివాసప్రదేశములు). 6] spectacle (దృశ్యము)- spectacles (దృశ్యములు, కంటి అద్దములు). 7] custom(ఆచారము)- customs (ఆచారములు, దిగుమతి పన్నులు). 8] colour(రంగు)-colours(రంగులు, జెండాలు). 9] people(జాతి,ప్రజలు)- peoples(జాతులు). 10] light(వెలుగు, దీపము)- lights (దీపములు). 11] force (శక్తి)- forces(సైనిక సమూహములు). 12] respect (గౌరవము)- respects (అభివందనములు). 13] good (మేలు)- goods (సరుకులు).

14] కొన్ని ఏకవచన నామవాచక పదములకు చివర "en" లేదా "ren" అను అక్షరములను చేర్చుటవలన గానీ, వాటిలోని అచ్చులను మార్చుటవలన గానీ అవి బహువచన రూపమును పొందుతాయి.

Ex.:- 1] ox (ఎద్దు)— ox*en* (ఎద్దులు). 2] child (బిడ్డ)— child*ren* (బిడ్డలు). 3] brother (సోదరుడు)— brother*s* (ఒకే తల్లికి జన్మించిన వారు) br*e*thr*en* (ఒకే సంఘమునకు చెందినవారు).

15] ఇతర భాషలనుండి- ఆంగ్లభాష స్వీకరించిన.... ఈ క్రింది 'Nouns' యొక్క- ఏకవచన, బహువచన రూపములను గమనించండి!

(A) 'Greek' భాషాపదములు:- 1] Axis (అక్షము)- Axes (అక్షములు). 2] Analysis (విభజనము)- Analyses (విభజనములు). 3] Basis (ఆధారము)- Bases (ఆధారములు). 4] Criterion (ప్రమాణము)- Criteria (ప్రమాణములు). 5] Crisis (సంకటస్థితి)- Crises (సంకటస్థితులు). 6] Hypothesis (ప్రమేయము)- Hypotheses (ప్రమేయములు).

(B) 'Heybrew' భాషాపదములు:- 1] Cherub (దేవదూత)- Cherubim (దేవదూతలు). 2] Seraph (గొప్ప దేవదూత)- Seraphim (గొప్ప దేవదూతలు).

(C) 'Italian' భాషాపదములు:- Bandit (బందిపోటు దొంగ)- Banditti, Bandits (బందిపోటు దొంగలు).

Gender (లింగము)

లింగభేదము ననుసరించి.... ఆంగ్లపదములను- "1] Masculine Gen 2] Feminine Gender, 3] Common Gender, 4] Neuter Gen అను నాలుగు రకములుగా విభజించారు.

1] Masculine Gender (పుంలింగము):- పురుషజాతిని తెలియజే 'Nouns'ను, 'Pronouns'ను- "Masculine Genders" అని అంట *Ex*.:- Boy (బాలుడు), Man (మనుష్యుడు), He (అతడు), His (అ యొక్క) Him (అతనిని) etc.

2] Feminine Gender (స్త్రీ లింగము):- స్త్రీజాతిని తెలియజేసే 'Nouns'ను, 'Pronouns' ను- "Feminine Genders" అని అంట *Ex*.:- Girl (బాలిక), Woman (స్త్రీ), She (ఆమె), Her (ఆమె యొక్క Hers (ఆమెది) etc.

3] Common Gender (ఉభయ లింగము):- పురుషజాతినిగాని, జాతిని గానీ; ఈ రెండింటిని గానీ తెలియజేయు- 'Nouns'ను, 'Pronouns'ను "Common Genders" అని అంటారు. *Ex*.: Doctor (వైద్యుడు), Lawyer (న్యాయవాది), Friend (మిత్రుడు/మిత్రురాలు), Thief (దొంగ), Pu (విద్యార్థి), Baby (పాప), Foe (శత్రువు), I (నేను), You (నీవు), Th (వారు), Them (వారిని) etc.

4] Neuter Gender (నపుంసక లింగము):- ప్రాణములేని వస్తువుల గానీ, అల్పప్రాణులను గానీ, ఆడ-మగ అంతుబట్టకుండా ఉన్న, వాటినిగా "Neuter Gender" అని అంటారు. *Ex*.:- Book (గ్రంథము), Pe (కలము), Chair (కుర్చీ), tree (చెట్టు), Building (మేడ), Bridg (వంతెన), It (అది/ఇది/దానిని/దీనిని), Ant(చీమ), Particle(అణువు/రేణువ పిసరు) etc.

From Masculine Gender to Feminine Gender (పుం లింగము నుండి స్త్రీ లింగమునకు):- సాధారణంగా.... కొన్ని 'పుంలింగ పదము'లును- కొన్ని మార్పులతో 'స్త్రీలింగ పదము'లుగా మారుతాయి. ఇట్టి కొన్ని పద్ధతులను ఈ క్రింది ఉదాహరణల ద్వారా పరిశీలించండి!

A) 'Masculine Gender' పదములకు చివరన- "ess" అను అక్షరములను చేర్చిన ఎడల ... అవి- 'Feminine Gender'గా మారుతాయి.

Ex.:- 1] Author (రచయిత)- Author*ess* (రచయిత్రి). 2] Poet(కవి)- Poet*ess* (కవయిత్రి). 3] Heir (వారసుడు)- Heir*ess* (వారసురాలు). 4] Priest (అర్చకుడు)- Priest*ess* (అర్చకురాలు). 5] Lion (సింహము)- Lion*ess* (ఆడు సింహము). 6] Host (విందు పెట్టువాడు)- Host*ess* (విందు చేయు స్త్రీ) 7] Patron (పోషకుడు). Patron*ess* (పోషకురాలు). 8] Gaint (రాక్షసుడు)- Gaint*ess* (రాక్షసి).

B) కొన్ని పుంలింగ పదములకు చివరనున్న- అచ్చునో, హల్లునో తొలగించి; "ess" అను అక్షరములను చేర్చిన ఎడల.... 'స్త్రీలింగ పదములు'గా మారుతాయి.

Ex.:- 1] Actor (నటుడు)- Actr*ess* (నటి). 2] Founder (స్థాపకుడు)- Foundr*ess* (స్థాపకురాలు). 3] Murderer (హంతకుడు)- Murder*ess* (హంతకి). 4] Prince (యువరాజు)- Princ*ess* (యువరాణి). 5] Tiger (పులి)- Tigr*ess* (ఆడుపులి). 6] Master (యజమాని)- Mistr*ess* (యజమానురాలు). 7] Emperor (చక్రవర్తి)- Empr*ess* (చక్రవర్తిని). 8] God (దేవుడు)- Godd*ess* (దేవత).

C) కొన్ని 'సంయుక్త పుంలింగ పదము'ల యందలి- ఒకటవ లేదా రెండవ పదము లను మార్చిన ఎడల....అవి- 'స్త్రీలింగ పదము'లుగా మారుతాయి. *Ex.*:-1] He-goat (మేకపోతు)- she goat (ఆడుమేక). 2] Pea-cock (మగ నెమిలి)- pea-hen (ఆడునెమిలి). 3] Cock-sparrow (మగపిచ్చుక)- hen-sparrow (ఆడుపిచ్చుక). 4] He-buffallo (దున్నపోతు)- She-buffalo (గేదె). 5] Land-lord (భూస్వామి)- Land-lady (భూస్వామిని). 6] Washer-man (చాకలివాడు)- washer woman (చాకలిది). 7] Jack-ass (మగ గాడిద)- Jenny-ass (ఆడుగాడిద). 8] He-bear (మగ ఎలుగుబంటి)-She bear (ఆడు ఎలుగుబంటి). 9] Bull-calf (కోడెదూడ)- Cow-Calf (ఆవుదూడ).

D) కొన్ని 'పుంలింగ పదము'లు- తత్సంబంధితమైన 'స్త్రీలింగ పదము'లుగా మారునపుడు.... పూర్తిగా క్రొత్తపదము లౌతాయి. *Ex.*:- 1] Boy (బాలుడు)-

Girl (బాలిక). 2] Bachelor (బ్రహ్మచారి)- Spinster (బ్రహ్మచారి 3] Husband (భర్త)- Wife (భార్య). 4] Father (తండ్రి)- Mot (తల్లి). 5] Cock (కోడిపుంజు)- Hen (కోడిపెట్ట). 6] Son (పుత్రుడు Daughter (పుత్రిక)- 7] Dog (మగకుక్క)- Bitch (ఆడుకుక్క 8] King (రాజు)- Queen (రాణి). 9] Wizard (మాంత్రికుడు)- Wit (మాంత్రికురాలు). 10] Ram (పొట్టేలు)- Ewe (ఆడుగొఱ్ఱె). 11] L బాలుడు)- Lass (బాలిక). 12] Monk (సన్యాసి)- Nun (సన్యాసిని 13] Drake (మగబాతు)- Duck (ఆడుబాతు).

E) 'పుంలింగ పదము'ల నుండి- 'స్త్రీలింగ పదము'లుగా మారునపుడు కొ పదములయందు జరుగు.... అరుదైన మార్పులను- గమనించండి! Ex

1] Hero (కథానాయకుడు)- Heroine (కథానాయకురాలు). 2] Execut (నిర్వాహకుడు)- Executrix (నిర్వాహకురాలు). 3] Proprietor (సొం గాడు)- proprietrix (సొంతగత్తె). 4] Widower (భార్యావిహీనుడు) Widow (భర్తృవిహీన). 5] Fox (నక్క)- Nixen (ఆడునక్క). 6 Bride-groom (వరుడు)- Bride (వధువు).

Case (విభక్తి)

ఒక వాక్యములోని- 'noun' లేదా 'pronoun' కూ.... ఇతర పదమ అగా గల సంబంధమును గానీ లేదా అట్టి సంబంధమును తెలుపు రూపమును గా "Case" అని అంటారు. సాధారణముగా 'nouns'కు మాత్రమే.... 'case' వి జన ఉంటుంది. ఐతే ... కొన్ని సందర్భములలో- 'pronouns'కూ ఈ విభజ ఉండగలదు. 'Case' విభజన- "1] Nominative or Subjective Case 2] Objective Case, 3] Vocative Case, 4] Possessive Case" అను నాలుగు రకములుగా చేయబడినది. తెలుగు భాషయందు- విభక్తులు ఎనిమిది రక ములుగా విభజింపబడి ఉన్నాయి.

1] Nominative or Subjective Case (ప్రథమా విభక్తి):- ఒక వాక్యమునందు- 'Subject (కర్త)' గా ఉన్న noun (నామవాచకము).... ఎల్లవేళలా "Nominative or Subjective Case"లోనే ఉంటుంది. ఉదాహర ణను- ఈ క్రింది వాక్యములను గమనించండి!

1] The *dog* is a faithful animal (కుక్క విశ్వాసము గల జంతువు)! ఈ వాక్యములో 'Subject'గా నున్న 'Noun'- 'dog' అనునది. ఇది 'Subjective Case'లో ఉన్నది.

2] *Kumar* kicked the ball (కుమార్ బంతిని తన్నాడు). ఈ వాక్యములోని "Kumar"అను 'Noun'- Subjectగా ఉన్నందున....'subjective Case' లో ఉన్నది.

2] Objective case (ద్వితీయా విభక్తి):- ఒక వాక్యములో 'Object (కర్మ)'గా ఉన్న 'noun (నామవాచకము)'.... ఎల్లవేళలా 'Objective Case' లోనే ఉంటుంది. ఈ క్రింది వాక్యములను చూడండి!

1] Chitra sang a *song* (చిత్ర ఒక పాట పాడెను). ఈ వాక్యములో 'Object'గా నున్న Noun "song" అనునది. ఇది 'Objective case'లో ఉన్నది.

2] The pen is in the *pocket* (కలము జేబులో ఉన్నది). ఈ వాక్యములో 'object'గా నున్న Noun- "pocket" అనునది. ఇది- 'objective case'లో ఉన్నది.

Note :- ఒక్కొసారి ఒకే వాక్యములో.... రెండు 'objects' ఉండుట జరుగ వచ్చును.

Ex.:- Renuka gave *Chandrika* a valuable *gift* (చంద్రికకు- రేణుక ఒక అమూల్య బహుమతిని అందజేసెను). ఈ వాక్యములోని "gave" అను క్రియకు- "Chandrika" మరియు "gift" అను రెండు 'objects' ఉన్నాయి. అయితే .. వీటిలో- "gift" అనునది వస్తువు! "Chandrika" అనునది- వ్యక్తి!! కాబట్టి.... వస్తువులకు చెందిన 'objects'ను- "direct objects" అనీ, వ్యక్తులకు చెందిన 'objects'ను- "indirect objects" అనీ అంటారు. 'Indirect Object'గా ఉన్న 'nouns'ను- "Dative Cases (చతుర్థీ విభక్తులు)" అని ప్రత్యేకముగా పేర్కొన్నారు.

3] Vocative case (సంబోధనార్థక విభక్తి):- సంబోధించుటకు లేదా పిలుచుటకు ఉపయోగించబడు 'nouns' ను- "vocative case" అని అంటారు.

Ex.:- 1] *O God*, forgive me (ఓ దేవుడా, నన్ను మన్నించు)! *O Swetha*, come in (ఓ శ్వేతా, లోపలికి రా)! 3] *Girls*, sit down(బాలికలారా, కూర్చోండి)!

Note :- 'Vocative Case'లో ఉన్న వాక్యభాగమును మిగతా వాక్యభాగము నుండి వేరుచేయుటకు 'కామా(,)'ను ఉంచాలి.

4] Possessive case (షష్ఠీవిభక్తి):- ఏ వాక్యములో నైననూ "object" అనునది- 'subject' యొక్క హక్కుగానో లేదా subject యొక్క ఆధీనము (possession) గానో ఉన్నపుడు.... ఇట్టి 'subject'గా ఉన్న 'nouns'ను- "possessive cases" లేదా "genitive cases" అని అంటారు.

Ex.:- Ramya bought *Meena's* car (రమ్య మీనా శకటమును కొనెను). 2] Keerthana has taken *officer's* charge (కీర్తన అధికారి యొక్క బాధ్యతను స్వీకరించెను). 3] Baby took *Brinda's* book (బేబి బృంద పుస్తకమును తీసికొనెను).

Note :- (i) సాధారణముగా 'verb'కు ముందు ఉన్న 'noun'- 'subjective case' లోనూ; 'verb'కు తరువాత ఉన్న 'noun'- 'objective case' లోను ఉంటాయి.

Ex.:- The *girl* kicked the *ball* (బాలిక బంతిని తన్నెను). ఈ వాక్యము నందలి- "kicked" అను 'verb'కు ముందు ఉన్న "girl" అను 'noun' 'subjective case' లోనూ, తరువాత ఉన్న "ball" అను 'noun'- 'objective case' లోనూ ఉన్నవి.

Note :- (ii) సాధారణముగా ఒక వాక్యమునందలి 'preposition' తరువాత ఉపయోగించబడిన- 'noun' గానీ, 'pronoun' గానీ.... 'objective case' లోనే- ఉంటాయి. *Ex.*:- 1] The pen is *on* the *table* (కలము మేజాబల్ల మీద ఉన్నది). 2] Sujatha is angry *with me* (సుజాత నామీద కోపముతో ఉన్నది). ఈ వాక్యములో- "on", "with" అను prepositions కు తరువాత వచ్చిన- "table" అను noun, "me" అను pronoun- 'objective case'లో ఉన్నవి.

Note :- (iii) సాధారణముగా 'nouns'- ఏ caseలో ఉన్నదీ తెలియాలంటే.... వీటికి వాక్యమందలి ఇతర పదములతోగల సంబంధమునుబట్టి మాత్రమే చెప్పవలసి ఉన్నది. ఐతే....'pronouns'లో-"you", "it"అను రెండింటిని తప్ప....మిగతా అన్నింటినీ యథాతథముగా 'రూపభేదము' ననుసరించియే చెప్పవచ్చును.

Ex.:- "I, We, He, She, Who, They" అనునవి-'Subjective Case'లో మాత్రమే ఉంటాయి. అనగా.... ఇవి 'subjects'గా మాత్రమే వాక్యములయందు ఉపయోగించబడతాయి. "Me, Her, Him, Them, Whom, Us" అనునవి- 'objective case'లో మాత్రమే ఉంటాయి. అనగా.... ఇవి- 'objects'గా మాత్రమే వాక్యములయందు ఉపయోగించబడతాయి.

Note :- (iv) ఏ నామవాచక పదమునకైననూ ... చివర- apostrophe (') ఉన్న ఎడల.... ఆ నామవాచకము 'possessive case'లో ఉన్నట్లు గ్రహించాలి.

Usage of Apostrophe (అపోస్ట్రోఫీ ప్రయోగము)

1] ప్రాణము ఉన్నవాటి నామములకు; కాలము (Time), తూనిక (Weight), స్థలము (space) లకు సంబంధించిన నామవాచకములకు చివర- apostrophe (') మరియు s అను ఉపయోగించాలి. సాధారణముగా.... apostrophe "of (యొక్క)" అను అర్థమును సూచిస్తుంది. *Ex*.:- Gayatri's pen, dog's legs donkey's milk, a week's journey, a month's time, a day's march, a pound's weight, a stone's throw, a hair's breadth, etc.

Note:- ప్రాణములేని వస్తువులకు మరియు అల్పప్రాణులకు సంబంధించిన నామవాచకములకు చివర apostrophe ని ఉపయోగించకూడదు. అందుకు బదులుగా 'of'ని మాత్రమే ఉపయోగించాలి.

Ex.:- a) The roof of the house (ఒప్పు)- The house's roof (తప్పు). b) The leg of a Chair (ఒప్పు)- A Chair's leg (తప్పు). c) The wings of the fly (ఒప్పు)- The fly's wings (తప్పు) d) The legs of the ant (ఒప్పు)-The ant's legs (తప్పు).

2] ప్రాణులకు చెందిన నామవాచక పదములకు చివర- apostrophe ని గానీ లేదా 'of'ను గాని ఉపయోగించవచ్చును. *Ex*.:- a) The horse's tail (or)

The tail of the horse. b) Sita was Rama's wife (or) S was the wife of Rama.

3] సమాస పదములతో కూడి ఉన్న నామవాచకములలో.... చివరి పదము మాత్రమే (apostrophe)ని ఉంచాలి. *Ex.*:- a) Mother-in law's ho b) Brother-in-law's building, c) Commander-in chief's ord etc.

4] ప్రాణము లేని కొన్ని నామవాచకములకు చివర అవి 'phrase'గా ఉపయోగింపబడిన సందర్భములో- apostrophe ని ఉంచాలి.
Ex.:- a) for mercy's sake, b) a ship's crew, c) death's d etc.

5] బహువచన రూపములో ఉన్న నామవాచక పదములకు చివర- s లేని ఎడల, ఆ పదముల చివర- apostrophe ని ఉంచి, s ను కూడ చేర్చాలి.
Ex.:- a) women's club, b) children's society, c) men's sh etc.

6] బహువచన నామవాచక పదములకు చివర- s గాని, **es** గాని వున్నపుడు, apostrophe ని మాత్రము ఉంచిన చాలును. *Ex.*:- a) boys' play grou b) girls' school, c) foxes' tails, d) asses' burden etc.

7] ఒక పద సముదాయములోని నామవాచకములన్నీ.... ఒకే వ్యక్తికి చెం దినపుడు- చివరి నామవాచకమునకు చివర మాత్రమే apostrophe ని మరియు s ని వుంచాలి. *Ex.*:- a) The Governer of Tamilnadu's residenc b) The Nizam of Hyderabad's palace, c) Our sister Surekha marriage etc.

8] ఒక వాక్యములోని రెండు నామవాచకములు- ఒకదానికొకటి సంబంధము కలిగియున్నప్పుడు.... రెండవ నామవాచకము చివర మాత్రమే apostroph మరియు s ను ఉంచాలి. *Ex.*:- a) Rajasekhar and Jeevitha's marri**age**, b) B.J.P. and B.S.P' s rule, c) William and Mary's Com**pany etc.**

9] ఒక పదముతో కలుపబడిన ఏదైనా పదములోని- ఒక అక్షరముగాని లేక అక్షరములుగాని మినహాయింపబడినప్పుడు.... ఆ అక్షరముల స్థానములో apo-

strophe ని ఉంచాలి. *Ex*.:- a) I've (I have), b) Don't (Do not), c) It's (It is), d) Can't (Can not), e) Didn't (Did not) etc.

Usage of Capital Letters
(పెద్ద అక్షరముల ప్రయోగము)

సాధారణముగా ఆంగ్ల పదములన్నియు 'small letters (చిన్న అక్షరములు)' తోనే వ్రాయబడతాయి. *Ex*.:- eye, ear, finger, they, cat etc. *Note* :- కొన్ని ఆంగ్లపదములలోని అక్షరములన్నియు 'small Letters' తో వ్రాయబడినప్పటికీ.... తొలి అక్షరమును మాత్రము 'Capital letter (పెద్ద అక్షరము)'గా వ్రాయాలి. *Ex*.:–Rama, Ramya, God, The Ganges etc.

ఏ యే పదములలోని తొలి అక్షరము- 'Capital Letter'గా వ్రాయవలసి ఉంటుందో.... ఈ క్రింది నియమముల ననుసరించి గ్రహించండి!

1] ప్రతి వాక్యములోని మొదటి పదము యొక్క తొలి అక్షరమును- 'capital letter'గా వ్రాయాలి. *Ex*.: 1] **W**hat is your name? 2] **M**y sister is a teacher. 3] **T**he pen is on the table.

2] English poetry(ఆంగ్లపద్యము)లోని ప్రతి పాదము(line=పంక్తి)యొక్క తొలి పదములోని అక్షరమును 'Capital Letter'గా వ్రాయాలి. *Ex*.:- **J**ack and Jill, **W**ent up the hill, **T**o fetch a pail of water.

3] "Proper Nouns" అనగా.... నదుల పేర్లు, మనుష్యుల పేర్లు, దేశముల పేర్లు మున్నగు పదములనందలి తొలి అక్షరమును- 'Capital Letter'గా వ్రాయాలి. *Ex*.:- **T**he **G**anges, **G**eetha, **I**ndia, **C**hennai, **T**enali, **T**he **H**imalayas, **A**ndhra **P**radesh etc.

4] "I" అను పదమును గానీ; 'God' మరియు ఆ పదమునకు సంబంధించిన- 'సర్వనామ (pronoun)' పదముల తొలి అక్షరమును గానీ.... 'capital letter' గానే వ్రాయాలి. *Ex* :- a) When **I** went to Hyderabad, **I** saw the zoo. b] I pray **G**od to shower **H**is mercy on our family.

5] ఒక వాక్యములోని 'Direct speech'కు సంబంధించిన భాగమునందలి- తొలి పదము యొక్క తొలి అక్షరమును- 'Capital Letter'గా వ్రాయాలి. *Ex*.

a) Roopa said, "**M**y mother brought some new bangles." b) Chowdary told, "**O**ur business improved a lot."

6] కొన్ని వాక్యములలో.... మహాత్ముల సూక్తులను- Quotations (" ")లో ప్రత్యేకముగా సూచిస్తారుగదా.... ఆ Quotations ప్రారంభ పదములోని తొలి అక్షరమును- 'Capital Letter'గా వ్రాయాలి. *Ex.*:- Gandhiji said, "**T**ruth is God".

7] ఒక వాక్యములో ప్రాముఖ్యతను సంతరించుకున్న పదముల తొలి అక్షరములను 'Capital Letters'గా వ్రాయాలి. *Ex.*:- The **G**overner of **A.P.** was received by the **C**ollector and the **D**istrict **J**udge at the **G**annavaram **A**ir-**P**ort.

8] కొన్ని ప్రాధాన్యతలేని పదములకు- అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి, వీటిని- వాక్యములయందు ప్రయోగించినపుడు.... ఆ పదముల తొలి అక్షరమును- 'capital letter'గా వ్రాయాలి. *Ex.*:- a) **O D**eath, what a great relief you give to us. b) **O S**leep, what a great comfort you give to all creatures. c) **O S**word, give me an everlasting victory against my enemies.

Silent letters (అనుచ్చారిత అక్షరములు)

తెలుగు భాషలో.... పదమునందలి అన్ని అక్షరములను ఉచ్చరించాలి. ఇట్లు ఉచ్చరించని ఎడల.... ఆ పదమునందలి- అర్థము, భావము; అందలి సొగసూ సరిగా తెలియదు. ఐతే.... ఆంగ్లభాష- అట్లు కాదు. ఈ భాషలో.... కొన్ని కొన్ని పదములనందు- ఒకటిగానీ, అంతకు మించిగానీ అక్షరములు అనుచ్చారితముగా ఉంటాయి. ఇట్టి అక్షరములను- ఉచ్చరించిన ఎడల.... ఆ పదము నందలి- అర్థము, భావము; అందలి సొగసూ తెలియకపోవుటయేగాక.... ఆ పదమే 'తప్పు' ఔతుంది. *Ex.*:- Bomb (బాంబ్). Hour (హవర్). Palm (పాల్మ్), Island (ఐస్ ల్యాండ్), Wednesday (వెడ్ నెస్ డే) ఈ పదముల ఉచ్చారణను- కుండలీకరణములనందు ఇచ్చిన విధముగా ఉచ్చరించరాదదు. అట్లు ఉచ్చరించుట తప్పు! కారణము.... ఆ పదముల నందలి కొన్ని అక్షరములు ఉచ్చరింపబడవు. ఇట్లు ఉచ్చరించబడని ఆంగ్లపదములలోని అక్షరములను- "Silent Letters (అనుచ్చారిత

అక్షరములు)" అని అంటారు. ఇప్పుడు.... ఆ పదముల సరైన ఉచ్చారణను అందలి 'silent leters'ను ఈ క్రింద గమనించండి!

KEY :- **Bomb** (బామ్), **Hour** (అవర్). **Palm**(పామ్). **Island**(ఐలండ్) **Wednesday** (వెన్స్‌డే). ఇట్లు ... కొన్ని ఆంగ్ల పదములందు ఉచ్చరించ బడని ఆయా అక్షరములను- ఈ క్రింద పరిశీలించండి!

'B' ఉచ్చరించబడని కొన్ని పదములు :- 1] **Bomb** (బామ్)= బాంబ్, 2] **Comb**(కోమ్)=దువ్వెన. 3] **Debt**(డెట్)=అప్పు, 4] **Doubt**(డౌట్)= అనుమానము. 5] **Dumb** (డమ్)= మూగ. 6] **Lamb** (లేమ్)= గొఱ్ఱెపిల్ల. 8] **Thumb** (థమ్)=బొటనవ్రేలు. 8] **Tomb** (టోమ్)=సమాధి.

'C' ఉచ్చరించబడని కొన్ని పదములు :- 1] **Scent**(సెంట్)= అత్తరు, 2] **Scene** (సీన్)=దృశ్యము, 3] **Sceptic** (సెప్టిక్)= సంశయాత్మ, 4] **Science** (సైన్స్)= విజ్ఞానము, 5] **Scion** (సియాన్)= అంకురము, 6] **Scissors** (సిజర్స్)=కత్తెర.

'G' ఉచ్చరించబడని కొన్ని పదములు:- 1] **Benign** (బినైన్)= దయ గల, 2] **Consign** (కన్‌సైన్)=ఒప్పగించు, 3] **Design** (డిజైన్)=రూప కల్పన, 4] **Gnat** (నేట్)=యుద్ధ విమానము, 5] **Reign** (రేన్)= పాలన, 6] **Resign** (రిజైన్)=త్యజించు; 7] **Sign** (సైన్)=గుర్తు, చిహ్నము; 8] **Sovereign** (సావెరేన్)=అధిపతి.

'H' ఉచ్చరించబడని కొన్ని పదములు :- 1] **Heir** (ఏర్)=వారసుడు, 2] **Honest** (ఆనెస్ట్)= నిజాయతీ, 3] **Honour** (ఆనర్)= గౌరవము, 4] **Hour** (అవర్)=గంట, 5] **Hotel** (ఓటెల్)= పూటకూళ్ళ ఇల్లు; 6] **Humor** (యూమర్)=తడి, తేమ.

'K' ఉచ్చరించబడని కొన్ని పదములు :- **Knack** (నేక్)= చమత్కా రము, 2] **Knave** (నేవ్)=మోసగాడు, 3] **Knee** (నీ)= మోకాలు, 4] **Knicker** (నిక్కర్)=చెడ్డీ, 5] **Knife** (నైఫ్)= కత్తి, 6] **Knit**(నిట్)= అల్లుట; 7] **Knob** (నాబ్)=గుబ్బ, గుబురు; 8] **Knock** (నాక్)=తట్టుట, 9] **Knot** (నాట్)=ముడి, 10] **Know** (నా)= తెలిసికొను; 11] **Knowledge** (నొలెడ్జ్)=తెలివి, విజ్ఞానము; 12] **Knight** (నైట్)=వీరుడు.

'L' ఉచ్చరించబడని కొన్ని పదములు :- 1] Alms (ఆమ్స్)=భిక్షము, దానము; 2] Balm (బామ్)= సువాసన తైలము, 3] Calm (కామ్)= నిశ్శబ్దము, 4] Calf=ఆవుదూడ, 5] Folk (ఫోక్)=జనసమూహము, 6] Half (హాఫ్)=సగము, 7] Talk (టాక్)=మాట్లాడుట, 8] Walk (వాక్)=నడచుట, 9] Would (వుడ్) చేయబడును.

'N' ఉచ్చరించబడని కొన్ని పదములు :- 1] Autumn (ఆటమ్)= ఆకురాలు కాలము, 2] Column (కాలమ్)= ఒక భాగము; 3] Condemn (కన్డెమ్)=నిందించు, దూషించు; 4] Damn (డ్యామ్)=శపించుట, 5] Hymn (హైమ్)=స్తోత్రము.

'P' ఉచ్చరించబడని కొన్ని పదములు :- 1] Psalm (సామ్)= భక్తి గీతము, 2] Psychology (సైకాలజీ)=మనస్తత్వ శాస్త్రము, 3] Pseudo (స్యూడో)=అబద్ధమైన, 4] Psoas (సోస్)=వస్తిస్నాయువు.

'R' ఉచ్చరించబడని కొన్ని పదములు :- 1] Arms (ఆమ్స్)=చేతులు, 2] Harm (హామ్)=కీడు, హాని.

'T' ఉచ్చరింపబడని కొన్ని పదములు :- Hasten (హేసెన్)=తొందర పడుట, 2] Listen (లిసెన్)=వినుట, 3] Often (ఆఫెన్)= తఱచుగా, 4] Soften (సాఫెన్)=మెత్తబడుట.

'U' ఉచ్చరించబడని కొన్ని పదములు :- 1] Guard (గార్డ్)= కాపలాదారు, 2] Guava(గావా)=జామపండు, 3] Cuess(గెస్)=ఊహ, 4] Guest అతిథి, 5] Guide (గైడ్)=దారిచూపు, 6] Guild (గిల్డ్)=సభ, సమాజము; 7] Guilt (గిల్ట్)=నేరము.

'W' ఉచ్చరించబడని కొన్ని పదములు:- 1] Answer (ఆన్సర్)= జవాబు, 2] Sword (సోర్డ్)=కత్తి, 3] Wrapper (రేపర్)= మూత, 4] Wrong (రాంగ్)=తప్పు, 5] Wreath (రీత్)=మాల. 6] Wrist (రిస్ట్)= మణికట్టు, 7] Write (రైట్)=వ్రాయు.

'GH' ఉచ్చరించబడని కొన్ని పదములు :- 1] Bright (బ్రైట్)= ప్రకాశము, 2] Caught (కాట్)= పట్టుబడెను, 3] Delight (డిలైట్)= సంతోషము, 4] Fight (ఫైట్)=పోట్లాట, 5] Light (లైట్)= దీపము,

6] **Might** (మైట్)= బలము, 7] **Night** (నైట్)=రాత్రి, 8] **Tight** 9] **Thigh** (థై)=తొడ, 10] **Thought**(థాట్)=ఆలోచన, 11] **Though** (దో)=ఐనప్పటికీ, 12] **Through**(త్రూ)=ద్వారా, 13] **Weight**(వెయిట్)= బరువు. ఆయా అనుచ్చారిత అక్షరములు గల కొన్ని పదములు:- 1] **Drachm** (డ్రామ్)=ఒక కొలత/తూనిక, 2] **Island**(ఐలెండ్)=ద్వీపము, 3] **Parliament** (పార్లమెంట్)=ప్రతినిధి సభ, 4] **Wednesday**(వెన్స్‌డే)= బుధవారము, 5] **Could** (కుడ్)= చేయగలుగుట, 6] **Should** (షుడ్)= వలెను/యాలి, 7] **Would** (వుడ్)= చేయబడుట, 8] **Youth** (యూత్=) యువత. ఇట్టి పదముల నన్నిటినీ.... తెలిసికొని, వాటిని- అభ్యాసము చేయుట చాలా మంచిది.

Active Voice and Passive Voice
(కర్త్రర్థక మరియు కర్మార్థకము)

1] ఒక వాక్యములోని- 'కర్త' చేయుపనిని తెలియజేయు 'క్రియా రూపము'ను.... "Active voice (కర్త్రర్థకము)" అని అంటారు.

Ex.:- Shilpa **kissed** the child (శిల్ప బిడ్డను ముద్దు పెట్టుకొనెను). ఈ వాక్యములో— "Shilpa" అను పదము- Subject (కర్త)! కర్త చేసిన పని- 'kissed' గనుక.... "kissed" అను verb (క్రియ)- "Active voice" అని గ్రహించాలి.

2] ఒక వాక్యములోని- 'కర్మ' చేయుపనిని తెలియజేయు 'క్రియా రూపము'ను.... "Passive voice (కర్మార్థకము)" అంటారు.

Ex.:- The child **was kissed** by Shilpa(బిడ్డ శిల్పచేత ముద్దాడబడినది).

పై వాక్యములో- "Child" అను పదము Object (కర్మ)! ఈ కర్మ చేసిన పని 'was kissed (ముద్దాడబడినది)' గనుక.... ఈ 'Verb form (క్రియారూపము)'ను- "Passive Voice" అని అంటారు.

వాక్యములు- ఏ 'voice'లో ఉన్ననూ.... చెప్పుటలో తేడా తప్ప.... అర్థము మారదు. అనగా.... "శిల్ప బిడ్డను ముద్దు పెట్టుకొనెను" అని చెప్పినా.... లేదా "బిడ్డ శిల్పచేత ముద్దాడబడినది" అని చెప్పినా.... అర్థము మారుట లేదు.

ఐతే.... ఆయా సందర్భములను అనుసరించి, ప్రాధాన్యతను బట్టి.... అనగా... "కర్తకు ప్రాముఖ్యత నిచ్చుటయా...."లేదా"కర్మకు ప్రాధాన్యత నిచ్చుటయా...." అన్న విషయమును నిర్ణయించుకోవాలి.

Def. :- "బిడ్డ ముద్దుపెట్టుకొనుట" అన్న విషయమునకు- ప్రాధాన్యత నిచ్చిన ఎడల.... ఆ వాక్యమును- 'Active Voice' లో చెప్పాలి. "బిడ్డ ముద్దాడబడుట" అన్న విషయమునకు- ప్రాముఖ్యత నీయదలచిన ఎడల.... ఆ వాక్యమును- 'passive voice'లో చెప్పాలి. ఏదైనా వాక్యమును- ఒక 'voice' నుండి-మరొక 'voice' లోనికి మార్చినప్పుడు.... ఆ వాక్యార్థము మారకున్ననూ.... వాక్యనిర్మాణములో- కొన్ని మార్పులు, చేర్పులు, మినహాయింపులు చోటుచేసికొంటాయి.

FROM ACTIVE VOICE TO PASSIVE VOICE :-

'Active Voice' లో ఉన్న ఒక వాక్యమును- 'passive voice' వాక్యముగా మార్చాలంటే .. సాధారణముగా- మూడు మార్పులూ, రెండు చేర్పులూ చేయవలసి ఉంటుంది.

మార్పులు:- 1] 'Object (కర్మ)'ను- 'Subject (కర్త)'గా మార్చాలి. 2] క్రియారూపమును- దాని 'Tense'ను అనుసరించి ... మారిన Subject కు తగినట్లుగా మార్చాలి. 3] verb ను- దాని 'past participle' రూపమునకు మార్చాలి.

చేర్పులు :- 1] సాధారణముగా.... "by" అను పదమును- 'Object' నకు ముందు చేర్చాలి. 2] 'Subject'ను.... 'by'కి- 'Object'గా చేర్చాలి. ఈ క్రింది ఉదాహరణను గమనించండి!

Active Voice:- **Raju killed the bird.**

Passive Voice:- **The bird was killed by Raju**

Def. :- 'Active voice'లోని "bird"అను 'object'- 'passive voice'లో 'Subject'గా మారినది. అలా మారిన 'Subject'కు తగినట్లుగా- verb form **"was killed"** అను 'past participle'గా మారినది. దీనికి "by" అనుపదము అదనముగా చేరినది. దీని తరువాత.... 'Active Voice' లోని.... "Raju" అను 'Subject'- 'passive voice'లో.... 'object'గా చేరినది.

Active Voice :- Sarika beats the dog.

Passive Voice:- The dog is beaten by Sarika

Def.:- 'Active voice'లోని.... "dog" అను 'Object'- 'passive voice'లో.... 'subject'గా మారినది. అలా మారిన'Subject'కు తగినట్లుగా.... verb form ఐన- "is beaten" అను 'past participle'గా మారినది. "by" అను పదము అదనముగా చేరినది. దీని తరువాత.... 'Active Voice' లోని "Sarika" అను 'Subject'- 'passive voice'లో 'object'గా చేరినది.

FROM PASSIVE VOICE TO ACTIVE VOICE :-

'Passive Voice'లో ఉన్న ఒక వాక్యమును- 'Active Voice' లోనికి మార్చాలంటే.... సాధారణముగా- మూడు మార్పులు, రెండు మినహాయింపులు ఉండవలెను.

మార్పులు :- 1] 'Object'- 'Subject'గా మారుతుంది. 2] 'Subject'- 'Object'గా మారుతుంది. 3] మారిన 'object'కు అనుగుణముగా.... 'verb form' కూడ మారుతుంది.

మినహాయింపులు:-1] 'passive voice'లో సర్వసాధారణముగా ఉపయోగించబడు- "By" అను 'preposition' తొలగించబడుతుంది. 2] "be" యొక్క రూపము తొలగించబడుతుంది. ఈ క్రింది ఉదాహరణలను గమనించండి!

Passive voice :- She is loved by me.

Active Voice :- I love her.

Def. :- 'Passive Voice'లోని.... "me" అను 'object'- 'Active Voice'లో.... "I" అను 'Subject'గా మారినది. అలాగే....'passive voice' లోని.... "She" అను 'Subject'- 'active voice'లో.... "her" అను 'object'గా మారినది. "by" అను preposition తొలగించబడినది. అలాగే.... "is" అను- 'be' యొక్క రూపమూ తొలగించబడినది. "loved" అను verb form- మారిన object కు అనుగుణముగా.... "love"గా మారినది.

Passive Voice :- Mangoes are sold by him.

Active Voice :- He sells mangoes.

Def.:- 'Passsive Voice' లోని.... "him" అను 'object'- 'Active

Voice'తో.... "He" అను Subject గా మారినది. అలాగే.... "Mango అను 'Subject'- 'Object'గా మారినది. "sold" అను verb form- మా. objectకు అనుగుణముగా... 'sells'గా మారినది. 'By' ఉపయోగింపబడి. అలాగే.... "are" అను- 'be' యొక్క రూపమును మినహాయించబడినది.

ఈ క్రింది మరికొన్ని ఉదాహరణ వాక్యములను పరిశీలించి, మరికొ అవగాహనను పొందండి!

Active Voice :- I love you.

Passive Voice :- You are loevd by me.

A.V.:- The Headmaster will promote the students.

P.V.:- The students will be promoted by the Headmaster.

A.V.:- She does the work.

P.V-:- The work is done by her.

A.V.:- She has milked the cows.

P.V.:- The cows heve been milked by her.

A.V.:- I sent her for the job.

P.V.:- She was sent for the job by me.

A.V.:- The peon is ringing the school bell.

P.V.:- The school bell is being rung by the peon.

Direct Speech and Indirect Speec

(ప్రత్యక్ష భాషణ మరియు పరోక్ష భాషణ)

ఎవరో ఒకరు చెప్పిన మాటలను- విని, ఆ మాటలను-"మరొకరికి చెప్ప అన్నది సర్వసాధారణము!! ఇలా చెప్పటను- ఆంగ్ల భాషయందు- "1] Dire Speech (ప్రత్యక్ష భాషణ), 2] Indirect Speech (పరోక్ష భాషణ)" అ రెండు విధములుగా విభజించి ఉంటుంది.

1] Direct Speech (ప్రత్యక్ష భాషణము):- ఎవరో ఒకరు చెప్ప మాటలను- సరిగ్గా అదే విధముగా చెప్పటను.... "Direct Speech" అ అంటారు. *Ex*.:- She said, "I will come" ("నేను వచ్చెదను" అని ఆమె చెప్పెను).

Note :- 'Direct Speech'లో- ఒకరు చెప్పిన మాటలను.... తిరిగి సరిగ్గా అదే విధముగా చెప్పుట జరుగుతుంది కాబట్టి.... సదరు వాక్యమునందు- ఆ మాటలకు ముందు ... Comma (,) ను వ్రాసి, ఈ మాటలు ప్రత్యేకముగా కనిపించుటకొరకు- వీటిని.... Quotation Mark (" " = అనువాద చిహ్నము)ల మధ్యన వ్రాయాలి. అలాగే ... ఈ అనువాద చిహ్నము(Quotation Mark=" ")ల మధ్యన ఉన్న మాటలలోని తొలి పదము యొక్క తొలి మాటను- capital letter (పెద్ద అక్షరము)గా వ్రాయాలి. *Ex.*:- Asha said, "My mother is a teacher" ("నా తల్లి ఒక ఉపాధ్యాయిని" అని ఆషా చెప్పెను).

FROM DIRECT SPEECH TO INDIRECT SPEECH:- 'Direct Speech'లో వున్న వాక్యమును కొన్ని మార్పులతో.... 'Indirect speech' లోనికి మార్చవచ్చును. ఈ క్రింది ఉదాహరణను చూడండి!

Direct Speech:- Jalaja said, "Now I am going to temple" ("ఇప్పుడు నేను గుడికి వెళుతున్నాను" అని జలజ చెప్పినది).

Indirect Speech :- Jalaja said that she was then going to temple (తాను అప్పుడు గుడికి వెళుతున్నట్లుగా జలజ చెప్పినది).

Def. :- పై ఉదాహరణ ననుసరించి ... 'Direct Speech'లో ఉన్న మొదటి వాక్యమును- 'Indirect Speech'లో ఉన్న రెండవ వాక్యముగా మార్చుటకు జరిగిన.... ఈ క్రింది మార్పులను గమనించండి!

1] అనువాద చిహ్నములు (" ") తీసివేయబడినవి. 2] అనువాద చిహ్నములకు ముందు ఉన్న కామా (,)- తొలగించబడినది. 3] అనువాద చిహ్నముల మధ్య గల మాటలన్నింటికంటే ముందు- "that" అను conjunction వచ్చి చేరినది.

4] "Now" అను Adverb- 'then'గా మారినది. 5] "I" అను pronoun 'she' గా మారినది. అనగా.... ఆ verb యొక్క 'Tense' మారినది.

Note:- Quotation Marks కు ముందు ఉండే 'verb'ను- "Reporting Verb" అని అంటారు.

Changes in verb forms: From Direct Speech to Indirect Speech:-

ఇప్పుడు.... 'Direct Speech'లో ఉన్న వాక్యములు- 'Indirect Speech' లోనికి మారునప్పుడు.... 'verbs' నందు సంభవించు మార్పులను గమనించండి!

1] "Reporting Verb" అనునది- 'present tense'లో ఉన్న ఎడల.... 'Direct Speech'లో ఉన్న 'verbs' యొక్క 'Tense' మారదు.

Direct Speech:- She **says** "The dog **is running**".

Indirect Speech:- She **says** that the dog **is running**.

పై వాక్యములోని "says"అను Reporting Verb-'present tense'లో ఉండుటవలన ... 'Direct Speech'లో ఉన్న verbs (is running) యొక్క Tense మారలేదు. *Note*:- 'says'కు బదులుగా.... "will say" అను 'Reporting Verb' ఉన్ననూ.... 'Tense' మారదు.

2] 'Direct Speech' వాక్యములో.... Quotation Marks లోపల ఉన్న simple present tense రూపము- 'indirect speech' వాక్యముగా మారునపుడు.... 'simple past tense'గా రూపాంతరము చెందుతుంది. *Ex.*:- *Direct Speech*:- Jayaprada said, "I **am** an artist". *Indirect Speech*:- Jayaprada said that she **was** an artist.

3] 'Present perfect tense' రూపము- 'past perfect tense'గా రూపాంతరము చెందగలదు. *Ex.*:- *Direcr Speech*:- Taboo said, "I **have got** an award". Indirect Speech:- Taboo said that she **had got** an award. 4] 'Present continuous tense' రూపము- 'past continuous tense' రూపాంతరము చెందగలదు. *Ex.*:- *Direct Speech*:- He said, "My father *is reading* news paper". *Indirect Speech*:- He said that his father *was reeding* news paper.

5] 'Direct speech' లో ఉన్న 'past tense' రూపము— 'Indirect Speech'లో కూడ 'past tense' రూపములోనే ఉంటుంది. ఐతే.... కొన్ని సందర్భములలో 'simple past tense' రూపము- 'past perfect tense'గా రూపాంతరము చెందగలదు. *Ex.*:- (a) *Direct Speech*:- Stefi Graf said, "I *played* tennis for twelve years". *Indirect speech*:- Stefi Graf said that she *played* tennis for twelve years.

(b) *D.S.*:- He said, "Our sister *went* away in the night" *I.S.*:- He said that their sister *had gone* in the night.

6] 'Reporting verb'....'past tense'లో ఉన్నప్పుడు....'Direct Speech' లోని- "will, shall, may, can" అను 'సహాయ క్రియ'ల రూపము.... 'Indirect Speech'లో వరుసగా- "would, should, might, could" గా రూపాంతరము చెందగలవు. *Ex.*:- (a) *D.S.*:- She said, "Sudha *will* come." *I.S.*:-She said that Sudha *would* come.(b) *D.S.*:- Nagma said, "I *shall* go to Hyderabad". *I.S.*:- Nagma said that she *should* go to Hyderabad. (c) *D.S.*:- He said, "Ravali *may* come to-morrow." *I.S.*:- He said that Ravali *might* come the next day. (d) *D.S.*:- Suman said, "I *can* do this work". *I.S.*:- Suman said that he *could* do that work.

7] "Reporting verb" అనునది 'Direct Speech' నందు- 'said'గా ఉంటే.... 'Indirect speech' లోనూ.... 'said' గానే ఉండగలదు. ఐతే.... "said to" అని ఉన్నపుడు మాత్రము... అది 'Indirect Speech' నందు- 'told'గా రూపాంతరము చెందుతుంది. *Ex.*:- *D.S.*:- Suresh *said to* Naresh, "Ramesh is wrong". *I.S.*:- Suresh *told* Naresh that Ramesh was wrong.

Changes in 'Pronoun forms' : From Direct Speech to Indirect Speech:-

ఇప్పుడు.... 'Direct Speech'లో ఉన్న 'pronouns'- 'Indirect Speech'లో ఏమి మార్పులు చెందునో.... ఈ క్రింద గ్రహించండి!

1] 'Direct Speech' లో ఉన్న.... '1st person'కు చెందిన 'pronouns' అన్నియూ 'Indirect Speech' నందు- 'Reporting Verb' తాలూకు 'subject'- ఏ 'person'లో ఉంటే.... ఆ 'person' లోనికి మారుతాయి. *Ex.*:- (a) *D.S.*:- *She* said, "I will go." *I.S.*:- *She* said that *she* would go. (b) *D.S.*:- *I* said, "I will go." *I S.*:- *I* said that *I*

would go. (c) *D.S.*:- *You* said, "I will go." *I S.*:- *you* said that *you* would go.

2] 'Direct Speech'లో ఉన్న '2nd person'కు చెందిన 'pronouns' అన్నీ... 'Reporting Verb' యొక్క 'object'- ఏ 'person' లో వుంటే.... ఆ 'person'గా మారుతాయి.

Ex.:- (a) *D.S.*:- She said to *me*, "You are clever." *I.S.*:- She told *me* that *I* was clever. (b) *D.S.*:- She said to *you*, "you are clever." *I.S.*:- She told *you* that *you* were clever. (c) *D.S.*:- She said to *them*, "you are clever." *I.S.*:- She told *them* that *they* were clever.

Changes in 'Adverb forms' : From Direct Speech to Indirect Speech:-

ఇప్పుడు.... 'Direct Speech'లో ఉన్న 'Adverbs'- 'Indirect Speech'లో ఎట్టి మార్పులు చెందునదీ గ్రహించండి!

1] This- that, 2] These- those, 3] Thus- so లేక in the same way, లేక that way, 4] Here- there, 5] Now- then, 6] To-day- that day, 7] To-morrow- the next day, 8] yester day- the previous day, 9] Last night- the previous night, 10] Ago- before, 11] Hence- thence, 12] Hither- thither.

Interrogative Sentences (ప్రశ్నావాక్యములు) : From 'Direct Speech' to 'Indirect Speech':- ప్రశ్నావాక్యములను 'Direct Speech' నుండి 'Indirect Speech' లోనికి మార్చినపుడు.... ఈ క్రింది మార్పులు సంభవిస్తాయి.

1] 'Reporting verb' సాధారణముగా 'ask'గా గాని లేదా 'enquire'గా గాని మారుతుంది. 2] ప్రశ్నార్థకము, అనువాద చిహ్నములు తొలగించబడతాయి. 3] "that" అనుపద ప్రయోగము ఉండదు.

Ex.:- (a) *D.S*:- He said to me, "Who has gone to Warangal!" *I S.*:- He *asked* me who had gone to warangal! "హూ" లేదా

"కాదు". అని జవాబు చెప్పవలసి ఉన్న ప్రశ్నావాక్యములు-'Indirect Speech'లో ఉన్నప్పుడు .. వీటికి ముందు- 'if' గాని లేదా 'whether' గాని వస్తుంది.

(b) *D.S.*:- The guest said to the girl, "where is your mother"

I.S.:- The guest *enquired* the girl where her mother was.

Ex.:- (a) *D.S.*:- She said to me, "Did you see the Governer?"

I.S.:- She enquired me *if* I had seen the Governer.

(b) *D.S.*:- He said to me, "Do you like Coffee?

I.S.:- He asked me *whether* I like Coffee.

Commands and Requests (ఆజ్ఞలు మరియు అభ్యర్థనలు) : From 'Direct Speech' to 'Indirect Speech':- 'Direct Speech'లో ఉన్న 'ఆజ్ఞలు-అభ్యర్థనల'కు సంబంధించిన వాక్యము(Imperative Sentence)లను- 'Indirect Speech' లోనికి మార్చునప్పుడు.... ఈ క్రింది మార్పులు సంభవిస్తాయి.

1] 'Reporting verb'నకు బదులుగా.... సందర్భమును అనుసరించి- 'commanded', 'ordered', 'requested', 'advised', 'prayed'వంటి పదములు వస్తాయి. 2] 'Imperative mood'లో ఉన్న 'verb'- 'Infinitive Mood' లోనికి మారుతుంది.

Ex.:- (a) *D.S.*:- The teacher *said* to the boy,"*Get out* from the class-room." *I.S.*:- The teacher *ordered* the boy *to get out* from the class room.

(b) *D.S.*:- My mother *said* to me, "Never *keep* bad company." *I.S.*:- My mother *advised* me never *to keep* bad company.

(c) *D.S.*:- The boy *said* to the teacher, "please *grant* me leave." *I.S.*:- The boy requested the teacher *to grant* him leave.

(d) *D.S.*:- The woman *said* to the queen,"kindly *save* my life." *I.S.*:- The woman *prayed* the queen *to save* her life"

(e) *D.S.*:- The beggar *said* to the passenger, "please *give* me one rupee." *I.S.*:- The beggar begged the passenger *to give* him one rupee.

Verb-Complement (క్రియా-సమ్మానము)

క్రియలు ముఖ్యముగా- "Transitive Verbs, Intransitive Verbs" అను రెండు రకములుగా విభజింపబడి ఉంటాయి. ఈ రెండు క్రియల అర్థమును పూర్తి (complete) చేయుటకు ఉపయోగపడు మాటను గాని లేదా మాటల సముదాయమును గాని "Complement (సమ్మానము)" అని అంటారు. ముందుగా.... క్రియలను గురించి తెలిసికొందాము.

1] Transitive Verbs (సకర్మక క్రియలు):- కర్మ (object) ను కలిగియుండి, పూర్తి అర్థమును ఇచ్చు క్రియలను- "Transitive Verbs" అని అంటారు.

Ex.:- The boy *kicked* a dog (బాలుడు కుక్కను తన్నెను). ఈ వాక్యములో "dog" అను 'object' ఉన్నది. వాక్యము- పూర్తి అర్థమును ఇచ్చుచున్నది. కనుక.... ఇందలి "kicked" అను 'verb'ను- 'Transitive Verb'గా పేర్కొవాలి.

2] Intransitive Verbs (అకర్మక క్రియలు):- కర్మ (object)ను కలిగి యుండకపోయినప్పటికీ.... పూర్తి అర్థమును ఇచ్చు క్రియలను- "Intransitive Verbs" అని అంటారు.

Ex.:- 1] Horses *run* (గుఱ్ఱములు పరుగెత్తును). 2] Rivers *flow* (నదులు ప్రవహించును). ఈ వాక్యములో 'objects' లేవు. ఐనను.... పూర్తి అర్థమును కలిగియున్నవి. కనుక.... అందలి "run", "flow" అను 'verbs'ను- "Intrasitive Verbs"గా పేర్కొవాలి.

పై రెండు క్రియల అర్థమును పూర్తిచేయుటకు ఉపయోగపడు 'complements'-"1] Subjective Complement, 2] Objective Complement" అను రెండు విధములుగా విభజింపబడి ఉన్నాయి.

1] Subjective Complement :- 'Object' లేకుండా.... 'subject' మాత్రమే ఉన్న 'Intransitive Verbs'కు- సంపూర్ణార్థమును కల్పించుటకు ఉపయోగపడు పదమును లేదా పద సముదాయమును.... "Subjective Complement" అని అంటారు. ఉదాహరణకు- ఈ క్రింది పట్టికను చూడండి!

S. No.	*Subject*	*Verb*	*Complement*
1]	Tenali	is	a town.
2]	Sukanya	became	rich.
3]	Richard	lives	in comfort.
4]	She	seems	upset.
5]	He	looks	well.
6]	Our doubt	is	that she will fail.

2] Objective Complement :- 'Transitive Verbs'- 'object'ను కలిగియుండుట వలన ... వీటికి- సంపూర్ణార్థమును కల్పించు పదమును లేదా పద సముదాయమును.... "objective complement" అని అంటారు. ఉదాహరణకు- ఈ క్రింది పట్టికను చూడండి!

S.No.	*Subject*	*Verb*	*Object*	*Complement*
1]	I	found	her	running.
2]	They	elected	him	as chairman.
3]	We	made	her	what she is.
4]	He	got	his watch	repaired.
5]	The teacher	put	the class	in order.
6]	The Judge	ordered	him	to be punished.

Verb-Mood (క్రియ-రీతి)

ఆంగ్లభాషలో.... వేలాది క్రియారూపములు ఉన్నాయి. వీటిలో- ఏవో కొన్ని క్రియలు తప్ప ... మిగతా అన్ని క్రియలూ- సాధారణముగా వేర్వేరు ప్రత్యేక పనుల (Special functions)ను చేస్తాయి.. ఇట్లు.. verb(క్రియ) ద్వారా సూచించబడుతూ.... ఒక పని (Action) జరుగు రీతిని స్పష్టము చేయు క్రియా రూపము (verb form)ను- "Mood (రీతి)" అని అంటారు. ఈ 'Moods'ను

ఆంగ్ల వ్యాకరణ పండితులు.... "1] Indicative mood, 2] Impe
mood, 3] Infinitive mood, 4] Subjunctive mood" అను
విధములుగా విభజించారు.

1] Indicative mood (స్వార్థక ప్రయోగము):- ఏదైనా
వాంశమును ప్రకటించుటకు గాని, ప్రశ్నను అడుగుటకు గాని, సంభవమైన
నను తెలియజేయుటకు గాని, ఆశ్చర్య ప్రకటన చేయుటకుగాని.... వాక్యము
ఉపయోగింపబడిన క్రియ- "Indicative Mood'లో ఉంటుంది.

Ex.:- 1] Subhadra *reads* news paper every day (సుభద్ర
రోజూ వార్తాపత్రిక చదువును).—ఇది వాస్తవికాంశము. 2] *Is* this
pen (ఇది నీ కలమా)?— ఇది ప్రశ్నావాక్యము! 3] If it *rains*, I ca
go to school (వర్షము కురిసినచో.... నేను బడికి వెళ్ళలేను).— ఇది స
మైన ఊహ! 4] How beautiful this is (ఇది ఎంత సుందరమైనది)!
ఇది ఆశ్చర్యప్రకటన!

2] Imperative Mood (విధ్యర్థకము/ప్రార్థనార్థకము):-
(order)','కోరిక (request)', సలహా (Advise)', 'ఆశీస్సులు (Blessin
మున్నగువాటిలో దేనినైనా తెలియజేయుటకు వాక్యమునందు ఉపయోగించబ
క్రియ- 'Imperative mood'లో ఉంటుంది.

Ex.:- 1] *Stand up* on the bench (బల్లమీద నిలబడు)!— ఇది
2] *Let* me go (నన్ను వెళ్ళనివ్వండి)!— ఇది కోరిక! 3] *Speak* alw
truth (ఎల్లప్పుడూ సత్యమునే మాట్లాడుము).— ఇది సలహా! 4] God *bl*
you (దేవుడు నిన్ను కరుణించుగాక)!— ఇది ఆశీర్వాదము! 5] Oh G
Have mercy upon us (హే భగవాన్! మా మీద దయచూపుము)!!—
ప్రార్థన!

3] Infinitive Mood (క్రియ యొక్క ధాత్వర్థక రూపము)
ఒక వాక్యమునందు కేవలము చేయు పనిని పేర్కొనుటకు మాత్రమే ఉపయో
గింపబడిన క్రియ- 'Infinitive Mood'లో ఉంటుంది.

Ex.:- 1] I wish *to see* her (నేను ఆమెను చూచు కోరికతో ఉన్నాను
2] I asked him *to go home* (ఇంటికి వెళ్ళమని అతనిని అడిగాను)

Give me milk *to drink* (త్రాగుటకు పాలనిమ్ము.)! 4] *To err* is human (తప్పు చేయుట మానవ సహజము)! 5] Kanchana went *to meet* her mother (కాంచన తన తల్లిని కలిసికొనుటకు వెళ్ళెను).

NOTE :- 'Infinitive mood'లో ఉన్న క్రియా రూపమునకు ముందు- సాధారణముగా 'to' వస్తుంది. ఒక్కోసారి సందర్భానుసారముగా 'Infinitive mood'లో ఉన్న verb- 'noun'గా గాని, 'adjective'గా గాని లేదా 'Adverb'గా గాని పనిచేయవచ్చును. ఉదాహరణకు:- పై వాక్యములలో.... "to drink" అనునది- 'adjective' గాను; "to meet" అనునది- 'advreb' గాను పని చేస్తున్నాయి.

4] Subjunctive mood (చేదర్థక ప్రయోగము):- అవాస్తవమైన లేదా అసంభవమైన- ఊహలు, కోరికలు, ఉద్దేశ్యములు మున్నగు వాటిని తెలియ జేస్తూ.... వాక్యమునందు ఉపయోగించబడిన క్రియ "subjunctive mood" లో ఉంటుంది.

Ex.:- 1] I *should* not do so if I were you (నీవే నేనైతే.... నేను అలా చేసి తీరే వాడిని కాదు).— అసంభవమైన ఊహ! 2] God *save* the country (దేశమును- భగవంతుడే రక్షించాలి)!— ఇది అసంభవమైన కోరిక! 3] Who lives if crops *fail* (పంటలు పండకపోతే ఎవరు జీవిస్తారు)?— ఇది అసంభవమైన ఉద్దేశము!

Tense (క్రియాకాలము)

'క్రియ' తాను చేయుపనిని లేదా తన రూపమును ఆచరణకు తెచ్చికొను సమయమును- "Tense (క్రియయొక్క కాలము)" అని అంటారు. ఈ క్రియా కాలము (Tense) ముఖ్యముగా.... "1] Present Tense, 2] Past Tense, 3] Future Tense" అను మూడు విధములుగా విభజించబడి ఉంటుంది.

1] Present Tense (వర్తమాన కాలము):- ఒక 'క్రియ'- జరుగు తున్న కాలము (వర్తమాన కాలము)ను సూచించు చున్న ఎడల.... ఆ 'క్రియ (verb)'- 'present tense' లో ఉంటుంది. *Ex.*:- 1] I *am* a boy (నేను బాలుడనై యున్నాను). 2] She *is going* to school (ఆమె బడికి వెళ్ళుతూ ఉన్నది).

2] Past Tense (భూతకాలము):- ఒక 'క్రియ'- జరిగిపోయి (భూతకాలము)ను సూచించుచున్న ఎడల.... ఆ క్రియ(verb)'- 'past ఉంటుంది. *Ex.*:- 1] Rajani *went* to Nellore (రజని నెల్లూరు 2] Mangala *wrote* a letter (మంగళ ఉత్తరము వ్రాసెను).

3] Future Tense (భవిష్యత్కాలము):- ఒక 'క్రియ'- జరు కాలము (భవిష్యత్కాలము)ను సూచించుచున్న ఎడల.... ఆ 'క్రియ 'Future Tense' లో ఉంటుంది. *Ex.*:- 1] **Kumar** *will come* row (కుమార్ రేపు రాగలడు). 2] I *shall go* within few mini నిమిషములలో నేను వెళ్ళ తీరాలి).

KINDS OF TENSES (క్రియాకాలముల రకములు

పైన చెప్పబడిన మూడు విధములగు క్రియాకాలములు- తిరిగి ఒక్కొక్కటి విధములుగా విభజింపబడి ఉంటాయి.

1] Present Tense రకములు:-

(i) present indefinite tense (అనిర్దిష్ట వర్తమానకాల వర్తమానము అప్పుడప్పుడు జరుగుతున్న పనిని అనగా.... వర్తమాన (అనిర్దిష్టముగా) జరుగుతున్న పనిని తెలియజేయు క్రియారూపమును "I indefinite tense" లేదా "simple present tense" అని అంటారు. *Ex.*:- 1] The child *sleeps* (బిడ్డ నిద్రించును). 2] I *go* to (నేను బడికి వెళ్ళుదును).

(ii) present continuous tense(అసంపూర్ణ వర్తమానకాల ఒక పని పూర్తికాకుండా... వర్తమానమున అనగా.... ప్రస్తుతకాలమున కొ ఉండుటను తెలియజేయు క్రియారూపమును- "present conti tense" అని కూడా అంటారు. *Ex.*:- 1] I *am going* to school బడికి వెళుతూ ఉన్నాను). 2] She *is coming* towards me (ఆ వైపుకు వస్తూ ఉన్నది).

(iii) present perfect tense (సంపూర్ణ వర్తమాన కాలము వర్తమాన కాలములో.... పూర్తియైన పనిని గురించి తెలియజేయు క్రియా మును- "present perfect tense" అని అంటారు. *Ex.*:- 1] I *have*

to school (నేను బడికి వెళ్ళి యుంటిని). 2] He *has come* towards me (అతడు నావైపుకు వచ్చియున్నాడు).

(iv) present perfect continuous tense (నిరంతర సంపూర్ణ వర్తమాన కాలము):- వర్తమాన కాలమునందే ప్రారంభింపబడి, ఇంకనూ కొనసాగుతూనే ఉన్న పనిని తెలియజేయు క్రియారూపమును- "present perfect continuous tense" అని అంటారు. *Ex.*:- 1] I *have been reading* a book (నేనొక పుస్తకమును చదువుతూనే యుంటిని). 2] I *have been going* to school (నేను బడికి వెళుతూనే యుంటిని).

2] Past Tense రకములు :-

(i) past indefinite tense (అనిర్దిష్ట భూతకాలము):- గతములో జరిగియున్న అనగా... భూతకాలములో జరిగిన పనిని తెలియజేయు క్రియారూపమును- "past indefinite tense" అని అంటారు. *Ex.*:- 1] The child *slept* (బిడ్డ నిద్రపోయెను). 2] I *went* to school (నేను బడికి వెళ్ళాను).

(ii) past continuous tense (అసంపూర్ణ భూతకాలము):- గతములో జరిగిన పనిని- ఆ గతములో కొనసాగుతున్నట్లుగా తెలియజేయు క్రియారూపమును- "past continuous tense" అని అంటారు. *Ex.*:- 1] I *was going* to school (నేను బడికి వెళుతూనే యుంటిని). 2] She *was reading* a book (ఆమె పుస్తకమును చదువుతూనే యున్నది).

(iii) past perfect tense (సంపూర్ణ భూతకాలము):- గతించిన కాలమునందు- నిర్ణీత సమయములో పూర్తిగా జరిగిపోయినపనిని తెలియజేయు క్రియారూపమును-"past perfect tense"అని అంటారు. *Ex.*: 1] I *had gone* to school (నేను బడికి వెళ్ళి యుంటిని). 2] She *had read* a book (ఆమె పుస్తకమును చదివియున్నది).

(iv) past perfect continuous tense (నిరంతర సంపూర్ణ భూతకాలము):- గతించిన కాలమునందు- నిర్ణీత సమయము వరకు కొనసాగుతూనే యున్న పనిని తెలియజేయు క్రియా రూపమును- "past perfect continuous tense" అని అంటారు. *Ex.*:- 1] I *had been going* to

school (నేను బడికి వెళుతూనే ఉండి యుంటిని). 2] She *had been reading* a book (ఆమె పుస్తకమును చదువుతూనే ఉండి యున్నది).

3] Future Tense రకములు :-

(i) Future indefinite tense (అనిర్దిష్ట భవిష్యత్కాలము):- రాబోవు కాలములో... అనిర్దిష్టముగా జరుగబోవు పనిని తెలియజేయు రూపమును "Future indefinite tense" అని అంటారు. *Ex.*:- 1] I *shall go* to school (నేను బడికి వెళ్ళెదను). 2] She *shall read* a book (ఆమె పుస్తకమును చదువ గలదు).

(ii) Future continuous tense (అసంపూర్ణ భవిష్యత్కాలము):- రాబోవు కాలమునందు.... జరుగబోయే పనిని కొనసాగబోతున్నట్లుగా తెలియజేయు క్రియా రూపమును- "Future continuous tense" అని అంటారు. *Ex.*:- 1] I *shall be going to* school (నేను బడికి వెళ్ళుతూ ఉండెదను). 2] She *shall be reading* a book (ఆమె పుస్తకమును చదువుతూ ఉండగలదు).

(iii) Future perfect tense (సంపూర్ణ భవిష్యత్కాలము):- భవిష్యత్ కాలమునందు ... నిర్ణీత సమయములో పూర్తియగు పనిని తెలియజేయు క్రియా రూపమును- "Future perfect tense" అని అంటారు. *Ex.*:- 1] I *shall have gone* to school (నేను బడికి వెళ్ళి యుండగలను). 2] She *shall have read* a book (ఆమె పుస్తకమును చదివి యుండగలదు).

(iv) Future perfect continuous tense (నిరంతర సంపూర్ణ భవిష్యత్కాలము):- భవిష్యత్కాలమునందు.... నిర్ణీత సమయము వరకు కొనసాగు పనిని తెలియజేయు క్రియా రూపమును- "Future perfect continuous tense" అని అంటారు. *Ex.*:- 1] I *shall have been going* to school (నేను బడికి వెళ్ళుతూనే ఉండి యుండగలను). 2] She *shall have been reading* a book (ఆమె పుస్తకమును చదువుతూనే ఉండి యుండగలదు).

Participle (అసమాపక క్రియ)

ఒకే పదము.... అటు- క్రియ (verb)గానూ, ఇటు- విశేషణము(Adjective)గానూ పని చేసినచో.... అట్టి పదమును- "participle" లేదా "Verbal

Adjective(క్రియాజన్య విశేషణము)"అని అంటారు. ఈ participles- '[illegible]'వలన మాత్రమే ఏర్పడగలవు. *Ex*.:- She kissed the *weeping child* (ఆమె ఏడుస్తున్న బిడ్డను ముద్దాడెను). ఈ వాక్యములోని "weeping" అను పదము.... "weep"అను క్రియకు"ing"అను 'అంత్యప్రత్యయము'ను చేర్చుటవలన ఏర్పడినది. "weeping child" అనగా.... "ఏడుస్తున్న బిడ్డ" అని అర్థము! "Child" అను noun ను- "weeping" అను verb- 'abjective' వలెనే qualify చేస్తున్నది. అనగా.... "weeping" అను verb- అటు verb గానూ, ఇటు adjective గానూ పనిచేయు చున్నది. కనుక ... పై వాక్యములోని "weep" అను verb నకు- 'ing' కలియుటచే ఏర్పడిన "weeping" అను verb form- 'participle'గా పేర్కొబడినది.

Kinds of participles (అసమాపక క్రియల రకములు):-

క్రియాకాలము (Tense) ననుసరించి.... ఈ 'participles'- ముఖ్యముగా "1] present participle, 2] past participle, 3] perfect participle" అను మూడు రకములుగా విభజించబడినాయి.

1] Present participle(వర్తమానకము):- Simple present tense లో ఉన్న verb నకు- 'ing'ను చేర్చుటవలన ఏర్పడు క్రియా రూపమును "present participle" అని అంటారు. *Ex*.:- go+ing= going; see+ing= seeing; look+ing=looking; sing+ing=singing etc.

2] Past participle(భూతార్థక క్రియాజన్య విశేషణము):-Simple present tense నందు ఉన్న verb నకు- "en, n, d, ed, t" అను అంత్య ప్రత్యయములలో ఏదో ఒక దానిని చేర్చుట వలన ఏర్పడు క్రియా రూపమును- "past participle" అని అంటారు.

Ex.:- eat+en=eaten; show+n=shown; love+d=loved; talk+ed=talked; learn+t=learnt etc.

3] Perfect participle (సంపూర్ణ క్రియాజన్య విశేషణము):- past participle రూపమునకు ముందు-"having" అను వర్తమానకమును ఉంచుట వలన ఏర్పడిన క్రియా రూపమును- "perfect participle" [illegible]

Ex.:- having eaten, having shown, having loved, having t[illegible] having learnt etc.

Uses of 'Participles' (అసమాపక క్రియల ఉపయోగ[illegible])

1) 'present participle'నకు ముందు- సంబంధిత 'be' form ను [illegible] [illegible]... "a) She *is* reading (*Present continuous tense*). b) [illegible] *was* reading (*Past continuous tense*). c) She *shall be* re[illegible] (*Future continuous tense*)" అను 'continuous tense' లు [illegible] [illegible].

2) 'past participle' నకు ముందు-'have'ను గానీ, 'has'ను గానీ, 'h[illegible] గానీ ఉంచుటవలన ... "a) I *have* seen a lion (*present perfect te*[illegible] b) She *has* written a letter (*P.P.T.*). c) The king *had* [illegible] into forest (*past perfect tense*). d) I shall *have* read the [illegible] (*Future perfect tense*)" అను 'perfect tense'లు ఏర్పడుతున్నవి.

3) 'past participle' నకు ముందు- సంబంధిత 'be' form ను ఉ[illegible] [illegible] ... "a) Ravana *was* killed by Rama (*passive voice* [illegible] This book *is* written by me (*P.V.*). c) The pupils *were* [illegible] by their teachers (*P.V.*)" అను 'passive voice'లు ఏర్పడుతున్న[illegible]

4) 'participles'తో ఏర్పడి ఉన్న.... "participle phrase" అనునది- [illegible] [illegible] ఉపయోగపడుతుంది.

Ex.:- *Having lost* all her hopes she killed herself (ఆమె [illegible] అన్నిటిని పోగొట్టుకొని పోగా.... ఆమె తనను తానే చంపుకొన్నది). ఇది.... [illegible] lost all her hopes", "she killed her self" అను రెండు వాక్యముల [illegible] "having lost" అను 'participle phrase'తో కలుపబడి, ఒకే వాక్య[illegible] [illegible].

GERUND ([illegible]) :- 'present participle'గా [illegible] [illegible] 'verb' వలెనూ మరియు 'adjec[illegible] [illegible]... కొన్ని కొన్ని సందర్భములలో- 'verb' [illegible]

'noun' వలెనూ మాత్రమే పనిచేయగలవు. అట్టి క్రియారూపము(verb form)ను- "Gerund" లేదా "verbal noun (క్రియానామవాచకము)" అని అంటారు.

Ex.:- 1] *Reading* is a good habit (చదువుట ఒక మంచి అలవాటు)! ఈ వాక్యములో ..."is" అను క్రియకు- "reading" అనునది 'subject'గా ఉన్నది. అనగా.... 'noun' వలెనే పనిచేయుచున్నది.

Ex.:- 2] I like *reading novels* (నవలలను చదువుట నాకు ఇష్టము)! ఈ వాక్యములో .. "like" అను క్రియకు- "reading" అనునది 'object' గా ఉన్నది. అనగా.... 'noun' వలెనే పనిచేయుచున్నది. ఇందులోని మరో విశేషము ఏమిటంటే.... "reading"అను పదము- తనకు తాను 'object'గా ఉంటూనే.... తిరిగి తాను "novels" అను 'object' నూ కలిగియున్నది.

Note:- 'present participle' మరియు 'Gerund'లు రెండూ ఒకే రూపములో ఉంటాయి. ఎందుచేతననగా.... ఈ రెండునూ 'verb'కు- 'ing'ను కలుపుట చేతనే ఏర్పడతాయిగాబట్టి! ప్రయోగమును బట్టి.... ఈ రెండింటి భేదమును గ్రహించవలసి ఉంటుంది. ఉదాహరణకు ఈ క్రింది వాక్యములను గమనించండి! 1] *Running* is an exercise (పరుగెత్తుట ఒక మంచి అభ్యాసము)! 2] *Running* along the road, I saw a horse (బాటవెంట పరుగెత్తుతూ, నేనొక గుఱ్ఱమును చూచాను). ఈ రెండు వాక్యములలోను "running" అను పదము కలదు. ఐతే.... మొదటి వాక్యములోని "running" అనునది- "is" అను క్రియకు 'subject'గా ఉన్నది. కనుక.... అది 'verbal noun' లేదా'Gerund' అగుచున్నది.

ఇక.... రెండవ వాక్యములోని "running" అనునది- "పరుగెత్తుతున్న" అను అర్థముతో.... "I" అను 'pronoun'ను- 'adjective' వలె Qualify చేయుచున్నది. కనుక.... ఇది 'verbal adjective' లేదా 'present participle' అగుచున్నది.

'Usage of the simple present Tense (సామాన్య వర్తమాన కాల ప్రయోగము):- 'Present indefinite tense'నే- "simple present tense" అని అంటారు. మిగతా క్రియాకాల (Tense) పదముల ప్రయోగము సాధారణముగా ఉన్ననూ.... 'simple present tense'ను ఉపయోగించునపుడు మాత్రము.... ఈ క్రింది సందర్భములను 'ప్రత్యేకము'గా గుర్తుంచుకోవాలి!

1] కాలభేదముతో నిమిత్తము లేకుండా .. మూడు (వర్తమాన, భూత, భవిష కాలము లందునూ- ఒకే విధముగా మార్పు లేకుండా జరుగు పనులను తెలియ సందర్భములయందు- 'simple present tense'ను మాత్రమే ఉపయోగిం *Ex*.:- a) The sun *rises* in the east (సూర్యుడు తూర్పున ఉదయించు b) The Earth *rotates* round the Sun(భూమి సూర్యుని చుట్టూ : మించును).

2] అలవాట్లను తెలియజేయు సందర్భములలో.... *Ex*.:- a) I *take* coffe the morning (నేను ఉదయము కాఫీ తీసికొంటాను). b) She *goe* gymnasium in the early hours every day (ఆమె ప్రతిరోజూ ప్రాత మున వ్యాయామశాలకు వెళ్ళును).

3] సహజ గుణములను తెలియజేయు సందర్భములలో.... *Ex*.: a) The *gives* milk (ఆవు పాలు ఇచ్చును). b) The lion *roars* (సింహము చును).

4] సహజ అవయవ సంపదను తెలియజేయు సందర్భములలో.... *Ex*.:- a) horse *has* a long tail (గుఱ్ఱము పొడవైన తోకను కలిగియుండును) b) The elephant has a trunk(ఏనుగు తొండమును కలిగి యుండును)

5] సహజశక్తిని తెలుపు సందర్భములలో.... *Ex*.:- a) She *speaks* Ta as well as Telugu (తెలుగు వలెనే ఆమె తమిళమూ మాట్లాడును). b) *knows* western music besides classical music (శాస్త్రీయ సంగీతవ పాటు అతనికి పాశ్చాత్య సంగీతమూ తెలియును).

6] ఆచారములను, సంప్రదాయములను తెలుపు సందర్భములలో.... *Ex* a) The muslims *pray* Allah (మహ్మదీయులు అల్లాను ప్రార్థింతు b) The Hindus *burn* the dead (హిందువులు మృతులను దహనము చే దురు).7] నిర్ణీతకాలమునందు జరిగెడు పనులనుగుఱించి తెలియజేయు సందర్భ లలో.... *Ex*.:- a) The Christians *visit* Church every Sunday (ఆదివారమూ క్రైస్తవులు ఆరాధనా మందిరమును దర్శింతురు). b) We *get* o salaries on the 1st of every month (ప్రతినెలా ఒకటవ తేదీన : జీతములను మేము పొందెదము).

8] వర్తమాన స్థితిని తెలియజేయు సందర్భములలో.... a) She *has* two bangles to her right hand(ఆమె తన కుడిచేతికి రెండు గాజులను కలిగియున్నది). b) The rain *is* heavy (వర్షము భారీగా ఉన్నది).

9] భవిష్యత్తునందు జరుగబోవు పనిని గురించి కచ్చితముగా తెలియజేయు సందర్భములలో.... *Ex*.:- a) I *go* to Bangalore next month (వచ్చేనెలలో నేను బెంగుళూరు వెళ్ళుదును). b) She *comes* here in a day or two (ఒకటి- రెండు రోజులలో ఆమె ఇక్కడకు వచ్చును).

10] జరిగిపోయిన వాటిని ప్రత్యక్షముగా ఇప్పుడు జరుగుతున్నట్లుగా వర్ణించు సందర్భములలో.... (గమనిక:- జరిగిపోయిన చారిత్రక ఘట్టములను, ఐతిహాసిక సంఘటనలను- వర్తమానములో జరుగుతున్నట్లుగా కథకులు తమ రచనలలో వర్ణిస్తూ ఉంటారు). *Ex*.:- a) Krishnadevaraya now *leads* his army to reach the battle field (కృష్ణదేవరాయలు ఇప్పుడు తన సైన్యము యుద్ధ రంగము చేరుటకు దారిచూపుతున్నాడు). b) Kuchela now explains Sri Krishna about his poverty(కుచేలుడు ఇప్పుడు తన దారిద్ర్యస్థితిని గురించి శ్రీకృష్ణునకు వివరిస్తున్నాడు).

Usage of verb forms in various tenses(వివిధ కాలక్రియల యందు క్రియా రూపముల వినియోగము):- మొత్తము 12 విధములుగా ఉన్న కాలక్రియ(Tense)లలో.... ఒక్కొక్క క్రియ(verb)-వివిధ క్రియారూపము (verb form) లు గా మారి, ఉపయోగ పడుతున్నాయి. కాలముతోపాటు- వచనము (number), పురుష (person) లను అనుసరించి కూడ ఈ 'verb forms' మారుతున్నాయి. ఈ క్రింద వరుసగా.... 'present tense', 'past tense', 'Future Tense'ల యందు- "go" అను verb (క్రియ)- person (పురుష), number (వచనము)లను అనుసరించి ఏ యే క్రియా రూపములలో.... ఏ విధముగా వినియోగించబడినదీ గ్రహించండి!

8] వర్తమాన స్థితిని తెలియజేయు సందర్భములలో.... a) She *has* two bangles to her right hand(ఆమె తన కుడిచేతికి రెండు గాజులను కలిగియున్నది). b) The rain *is* heavy (వర్షము భారీగా ఉన్నది).

9] భవిష్యత్తునందు జరుగబోవు పనిని గురించి కచ్చితముగా తెలియజేయు సందర్భములలో.... *Ex*.:- a) I *go* to Bangalore next month (వచ్చేనెలలో నేను బెంగుళూరు వెళ్ళుదును). b) She *comes* here in a day or two (ఒకటి- రెండు రోజులలో ఆమె ఇక్కడకు వచ్చును).

10] జరిగిపోయిన వాటిని ప్రత్యక్షముగా ఇప్పుడు జరుగుతున్నట్లుగా వర్ణించు సందర్భములలో.... (గమనిక:- జరిగిపోయిన చారిత్రక ఘట్టములను, ఐతిహాసిక సంఘటనలను- వర్తమానములో జరుగుతున్నట్లుగా కథకులు తమ రచనలలో వర్ణిస్తుంటారు). *Ex*.:- a) Krishnadevaraya now *leads* his army to reach the battle field (కృష్ణదేవరాయలు ఇప్పుడు తన సైన్యమును యుద్ధరంగము చేరుటకు దారిచూపుతున్నాడు). b) Kuchela now explains Sri Krishna about his poverty(కుచేలుడు ఇప్పుడు తన దారిద్ర్యస్థితిని గురించి శ్రీకృష్ణునకు వివరిస్తున్నాడు).

Usage of verb forms in various tenses(వివిధ కాలక్రియలయందు క్రియా రూపముల వినియోగము):- మొత్తము 12 విధములుగా ఉన్న కాలక్రియ(Tense)లలో.... ఒక్కొక్క క్రియ(verb)-వివిధ క్రియారూపము (verb form) లు గా మారి, ఉపయోగ పడుతున్నాయి. కాలముతోపాటు- వచనము (number), పురుష (person) లను అనుసరించి కూడ ఈ 'verb forms' మారుతున్నాయి. ఈ క్రింద వరుసగా.... 'present tense', 'past tense', 'Future Tense'ల యందు- "go" అను verb (క్రియ)- person (పురుష), number (వచనము)లను అనుసరించి ఏ యే క్రియా రూపములతో.... ఏ విధముగా వినియోగించబడినదీ గ్రహించండి!

PRESENT TENSE CHART Verb 'go'

Person	Number	Indefinite	Continuous	Perfect	Perfect continuous
I	S.	I go	I am going	I have gone	I have been going.
	P.	we go	we are going	we have gone	we have been going.
II	S.	You go	you are going	you have gone	you have been going.
	P.	You go	you are going	you have gone	you have been going.
III	S.	He goes	He is going	He has gone	He has been going.
	P.	She goes	She is going	She has gone	She has been going.
	S.	It goes	It is going	It has gone	It has been going.
	P.	They go	They are going	They have gone	They have been going.

PAST TENSE CHART Verb 'go'

Person	Number	Indefinite	Continuous	Perfect	Perfect continuous
I	S.	I went	I was going	I had gone	I had been going.
	P.	we went	we were going	We had gone	We had been going.
II	S.	You went	you were going	You had gone	You had been going.
	P.	You went	you were going	You had gone	You had been going.
III	S.	He went	He was going	He had gone	He had been going.
	P.	She went	She was going	She had gone	She had been going.
	S.	It went	It was going	It had gone	It had been going.
	P.	They went	They were going	They had gone	They had been going.

FUTURE TENSE CHART Verb 'go'

Person	*Number*	*Indifenite*	*Continuous*	*Perfect*	*Perfect continuous*
I	S.	I will go	I will be going	I will have gone	I will have been going.
	P.	We will go	We will be going	We will have gone	We will have been going.
II	S.	You shall go	You shall be going	You shall have gone	You shall have been going.
	P.	You shall go	You shall be going	You shall have gone	You shall have been going.
III	S.	He shall go	He shall be going	He shall have gone	He shall have been going.
	P.	She shall go	She shall be going	She shall have gone	She shall have been going.
	S.	It shall go	It shall be going	It shall have gone	It shall have been going.
	P.	They shall go	They shall be going	They shall have gone	They shall have been going.

Conjugation of Verbs (క్రియారూప నిష్పత్తి):- పైన తెలిపిన విధముగా క్రియారూపములను.... 'Tense'కు అనుగుణముగా మార్చు విధానమును-"Conjugation of Verbs" అని అంటారు. ఇట్లు మార్చుటకు అనుకూలముగా ఉండుటకోసము- 'verbs'ను ...."1| Weak Verbs, 2| Strong Verbs"అను రెండు విధములుగా విభజించారు.

[1] Weak Verbs (దుర్బల క్రియలు):- వర్తమాన కాలము (pres tense)లో ఉన్న క్రియ (verb)కు చివరన- 'd' గాని, 'ed' గాని లేదా 't' చేర్చుటవలన.... భూతకాలము (past tense) లోనికి మారు క్రియలను- "W Verbs" లేదా "Regular Verbs (సాధారణ క్రియలు)" అని అంటారు. ఉదాహరణకు- ఈ క్రింది పట్టిక చూడండి!

Present Tense	*Past Tense*	*(Suffix)*
love (ప్రేమించు)	loved (ప్రేమించెను)	(+d)
talk (మాట్లాడు)	talked (మాట్లాడెను)	(+ed)
deal (నిర్వహించు)	dealt (నిర్వహించెను)	(+t)

[2] Strong Verbs (ప్రబల క్రియలు):- వర్తమాన కాలము (prese tense) లో ఉన్న క్రియ (verb) నందలి అచ్చు (vowel) లు మారు టవలన.... భూతకాలము (past tense) లోనికి మారు క్రియలను- "Stro Verbs" లేదా "Irregular Verbs (నిపాతన క్రియలు)" అని అంటారు. ఉ దాహరణకు- ఈ క్రింది పట్టికను చూడండి!

Present Tense	*Past Tense*
sing (గానముచేయు)	sang (గానము చేసెను)
come (వచ్చు)	came (వచ్చెను)
abide (శిరసావహించు)	abode (శిరసావహించెను)
bear (భరించు)	bore (భరించెను)

Conjugation of some 'Weak Verbs':-

(a) 'd' లేక 'ed' చేర్చుటవలన.... 'present tense' నుండి- 'past tens లోనికి మారునట్టి కొన్ని క్రియలను ఈ క్రింది పట్టికలో చూడండి!

Present Tense	*Past Tense*	*Past Participle*
Ask (అడుగు)	Asked (అడిగెను)	Asked (అడిగి)
Believe (విశ్వసించు)	Believed	Believed
Chase (తరుము)	Chased	Chased
Climb (ఎక్కు)	Climbed	Climbed

Dare (సాహసించు)	Dared	Dared
Flow (ప్రవహించు)	Flowed	Flowed
Found (స్థాపించు)	Founded	Founded
Hear (విను)	Heard	Heard
Help (సాయపడు)	Helped	Helped
Laugh (నవ్వు)	Laughed	Laughed
Melt (కరుగు)	Melted	Melted
Order (ఆజ్ఞాపించు)	Ordered	Ordered
Pray (ప్రార్థించు)	Prayed	Prayed
Prove (రుజువు చేయు)	Proved	Proved
Propose (ప్రతిపాదనచేయు)	Proposed	Proposed
Report (నివేదించు)	Reported	Reported
Request (కోరికోను)	Requested	Requested
Save (రక్షించు)	Saved	Saved
Sign (సంతకముచేయు)	Signed	Signed
Store (నిలువచేయు)	Stored	Stored
Talk (మాట్లాడు)	Talked	Talked
Touch (తాకు)	Touched	Touched
Walk (నడచు)	Walked	Walked
Wash (ఉతుకు)	Washed	Washed
Work (పనిచేయు)	Worked	Worked

(b) 'd' లేక 'ed' చేర్చకుండానే.... వేఱువిధముగా- 'present tense' ను 'past tense' నకు మారు కొన్ని క్రియలను ఈ క్రింది పట్టికనందు చూడండి!

Present Tense	*Past Tense*	*Past Participle*
Bend (వంగు)	Bent (వంగెను)	Bent (వంగి)
Beseech (వేడికొను)	Besought	Besought
Bring (తెచ్చు)	Brought	Brought
	Built	Built

Catch (పట్టుకొను)	Caught (పట్టుకొనెను)	Caught (
Creep (ప్రాకు)	Crept	Crept
Deal (వ్యవహరించు)	Dealt	Dealt
Dream (కలగను)	Dreamt	Dreamt
Dwell (నివసించు)	Dwelt	Dwelt
Feel (అనుభవించు)	Felt	Felt
Flee (పారిపోవు)	Fled	Fled
Have (కలిగియుండు)	Had	Had
Hide (దాగుకొను)	Hid	Hid
Keep (ఉంచు)	Kept	Kept
Kneel (మోకరిల్లు)	Knelt	Knelt
Learn (నేర్చుకొను)	Learnt	Learnt
Leave (విడిచి పెట్టు)	Left	Left
Lend (అప్పు ఇచ్చు)	Lent	Lent
Loose (పోగొట్టుకొను)	Lost	Lost
Make (చేయు)	Made	Made
Meet (కలిసికొను)	Met	Met
Pay (చెల్లించు)	Paid	Paid
Say (చెప్పు)	Said	Said
Sell (అమ్ము)	Sold	Sold
Send (పంపు)	Sent	Sent
Sleep (నిద్రించు)	Slept	Slept
Spend (ఖర్చుపెట్టు)	Spent	Spent
Sweep (ఊడ్చు)	Swept	Swept
Teach (బోధించు)	Taught	Taught
Tell (చెప్పు)	Told	Told
Think (అనుకొను)	Thought	Thought
Weep (ఏడ్చు)	Wept	Wept

(c) "Present tense, Past tense, Past participle" అను మూడు క్రి కాలములయందునూ.... ఒకే విధముగా ఏ మార్పు చెందకుండా ఉండు క్రియలను- ఈ క్రింద గమనించండి!

Present tense	*Past tense*	*Past participle*
Bet (పందెము కాయు)	Bet (పందెము కాసెను)	Bet (పందెముకాసి)
Cut (తెగు)	Cut	Cut
Hit (కొట్టు)	Hit	Hit
Hurt (నొప్పించు)	Hurt	Hurt
Let (అనుమతించు)	Let	Let
Put (ఉంచు)	Put	Put
Set (అస్తమించు)	Set	Set
Shed (రాల్చు)	Shed	Shed
Shut (మూయు)	Shut	Shut
Spread (వ్యాపించు)	Spread	Spread
Thrust (త్రోయు)	Thrust	Thrust

Conjugation of some "Strong Verbs" :-

Present tense	*Past tense*	*Past participle*
Abide (కట్టుబడియుండు)	Abode (క॥యుండు)	Abode (క॥యుం
Arise (లేచు)	Arose	Arisen
Awake (మేల్కొను)	Awoke	Awaken
Bear (సహించు)	Bore	Born, Borne
Begin (ప్రారంభించు)	Began	Begun
Bite (కఱచు)	Bit	Bit, Bitten
Blow (వీచు)	Blew	Blown
Break (బద్దలు చేయు)	Broke	Broken
Chide (చివాట్లు పెట్టు)	Chid	Chid, Chidden
Choose (ఎన్నుకొను)	Chose	Chosen

Come (వచ్చు)	Came (వచ్చెను)	Come (వ
Dig (త్రవ్వు)	Dug	Dug
Do (చేయు)	Did	Done
Draw (లాగు)	Drew	Drawn
Drink (త్రాగు)	Drank	Drunk
Eat (తిను)	Ate	Eaten
Fall (పడు)	Fell	Fallen
Fight (పోట్లాడు)	Fought	Fought
Find (కనుగొను)	Found	Found
Fly (ఎగురు)	Flew	Flown
Forget (మఱచిపోవు)	Forgot	Forgotten
Get (పొందు)	Got	Got, Gotten
Give (ఇచ్చు)	Gave	Given
Go (వెళ్ళు)	Went	Gone
Grow (పెరుగు)	Grew	Grown
Hide (దాగుకొను)	Hid	Hid, Hidden
Hold (పట్టుకొను)	Held	Held
Know (తెలిసికొను)	Knew	Known
Ride (స్వారీచేయు)	Rode	Ridden
Ring (మ్రోగించు)	Rang	Rung
Rise (లేచు, ఉదయించు)	Rose	Risen
Run (పరుగెత్తు)	Ran	Run
See (చూచు)	Saw	Seen
Shake (కదలు)	Shook	Shaken
Shine (ప్రకాశించు)	Shone	Shone
Shrink (ముడుచుకొను)	Shrank	Shrunk
Sing (పాడు)	Sang	Sung
Sink (మునుగు)	Sank	Sunk

Slay (వధించు)	Slew	Slain
Swim (ఈదు)	Swam	Swum
Swing (ఊగు)	Swang	Swung
Take (తీసికొను)	Took	Taken
Tear (చింపు)	Tore	Torn
Throw (విసరివేయు)	Threw	Thrown
Wake (మేల్కొను)	Woke	Waken
Wear (ధరించు)	Wore	Worn
Weave (నేయు)	Wove	Woven
Win (గెలుపొందు)	Won	Won
Wring (చుట్టుకొను)	Wrung	Wrung
Write (వ్రాయు)	Wrote	Written

Note :- కొన్ని అరుదైన క్రియలకు- 'Strong Verb' రూపము మరియు 'Weak Verb' రూపము ఉంటుంది. అట్టికొన్ని క్రియారూపములను- ఈ క్రింది పట్టికనందు గమనించండి!

present tense	*past tense*	*past participle*
Awake (మేల్కొను)	Awoke, Awaked (మేల్కొనెను)	Awaken, Awaked (మేల్కొని)
Crow (కాకి అఱచు, కోడి కూయు)	Crew Crowed	Crowen Crowed
Hang (వ్రేలాడు, ఉరితీయు)	Hung, Hanged	Hung, Hanged
Light (వెలిగించు)	Lit, Lighted	Lit, Lighted
Smell (వాసనచూచు, వాసనవేయు)	Smelt, Smelled	Smelt, Smelled
Thrive (వృద్ధిపొందు)	Throve, Thrived	Thriven, Thrived
Wake (మేల్కొలుపు)	Woke, Woked	Waken, Waked

Note :-అర్థభేదము ననుస రించి.... కొన్ని క్రియలు- 'present tense' లో ఉన్నపుడు....ఒక విధముగానూ, 'past tense'లో ఉన్నపుడుమరొక విధముగా తమ రూపమును మార్చుకుంటాయి. అట్టి కొన్ని క్రియలను- ఈ క్రింది పట్టిక చూడండి!

present tense	*past tense*	*past participle*
fall (పడు)	**fell** (పడెను)	fallen (పడి)
fell (పడగొట్టు)	felled	felled
lie (పండుకొను)	**lay**	lain
lay (ఉంచు)	laid	laid
find (కనుగొను)	**found**	found
found (స్థాపించు)	founded	founded

పై వానిలో.... "Fell", "Lay", "Found" అను క్రియా పదములు- అర్థభేదమును బట్టి.... వాక్యములయందు ఎట్లు ఉపయోగించబడినదీ.... క్రింది ఉదాహరణలను పరిశీలించి, గ్రహించండి!

1] She **fell** down from the tree (ఆమె చెట్టుమీదనుండి క్రిందపడెను) 2] Some people **fell** the trees for the sake of fire wood (కొందరు వంటచెరకు నిమిత్తము చెట్లను పడగొట్టెదరు). 3] I **lay** on the bed (నేను పరుపుమీద పడుకొంటిని). 4] I **lay** the pen on the table (నేను మేజాబల్లమీద కలమును ఉంచితిని). 5] She **found** her book in the kitchen (ఆమె తన పుస్తకమును వంటగదిలో కనుగొనెను). 6] I **found** this society (నేను ఈ సంఘమును స్థాపించితిని).

Degrees of Comparison
(తారతమ్య భావస్థితులు)

వ్యక్తుల గుణ-గణములను, వస్తువులు లేదా స్థలముల- వివరములను చెప్పునపుడు ఆధారముగా.... 'పోల్చు విధానము'ను లేదా 'తారతమ్య పద్ధతి'ని అనుసరిస్తారు. దీనినే.... "Degrees of Comparison" అని అంటారు.

Ex.:- a) Jaya is **tall** (జయ- పొడవైనది). b) Vijaya is **taller** than Jaya (విజయ- జయకంటె పొడవైనది). c) Srivijaya is the

tallest of all(శ్రీ విజయ-అందరికంటే.... పొడవైనది). ఈ వాక్యములలోని "tall, taller, tallest" అను మూడు పదములు- "జయ, విజయ, శ్రీ విజయ అను ముగ్గురు వ్యక్తుల 'పొడవు' నందలి తారతమ్య భేదములను తెలియజేయుట కోసము ఉపయోగించబడినాయి. ఇట్లు గుణములను తెలియజేయు విశేషణములు (Adjectives)- తారతమ్య దృష్ట్యా.... "1] Positive Degree, 2] Comparitive Degree, 3] Superlative Degree" అను మూడు భావ స్థితులుగా విభజింపబడినాయి.

1] Positive Degree (భావార్థక స్థితి) :- ఒక వ్యక్తికి లేదా వస్తువునకు లేదా స్థలమునకు గల గుణమును సామాన్యముగా తెలియజేయు 'Adjectives'ను "positive degree" అని అంటారు. *Ex.*:- 1] Nandini is *good* (నందిని మంచిది). 2] My house is *big* (నా ఇల్లు పెద్దది). 3] Calcutta is a great city (కలకత్తా గొప్పనగరము).

2] Comparative Degree (తరభావస్థితి):- ఒక వ్యక్తిని- మరొక వ్యక్తితోనూ; ఒక వస్తువును- మరొక వస్తువుతోనూ; ఒక స్థలమును- మరొక స్థలముతోనూ సంబంధిత గుణమును సరిపోల్చి తెలియజేయు 'Adjectives'ను- "Comparative Degree" అని అంటారు. *Ex.*:- 1] Nandini is *better* than Padmini (నందిని- పద్మినికంటె మంచిది). 2] My house is *bigger* than my brother's house (నా ఇల్లు నా సోదరుని ఇల్లు కంటే పెద్దది). 3] Cecutta is *greater* than Chennai (కలకత్తా చెన్నై కంటే గొప్పది).

3] Superlative Degree (తమభావ స్థితి) :- ఒక వ్యక్తిని- అనేక మంది వ్యక్తులతోను; ఒకక- వస్తువును- అనేక వస్తువులతోను; ఒక స్థలమును-అనేక స్థలములతోను సంబంధిత గుణమును సరిపోల్చి తెలియజేయు Adjectives ను- "Superlative Degree" అని అంటారు. *Ex.*:- 1] Kamini is the *best* of all the girls in the class (తరగతిలోని బాలిక లందరిలో కామిని చాల మంచిది). 2] My house is the *biggest* of all the houses in the street (నా ఇల్లు వీధిలోని ఇళ్ళన్నింటిలోనూ మిక్కిలి పెద్దది). 3] Calcutta is the *greatest* of all the cities in India (కలకత్తా భారత

FORMATION OF DEGREES (భావస్థితుల నిర్మాణము

positive degree లో ఉన్న 'Adjectives'ను- 'Comparative Deg లోనికి మరియు 'Superlative Degree' లోనికి మార్చుటకొఱకు.... ఈ క్ర 'మార్పులు-చేర్పులు' చేయాలి.

1] ఒకే Syllable ను కలిగియున్న Adjectives విషయములో....

(a) 'positive degree'లో ఉన్న 'single syllable adjective'కి చివర "er" అను అక్షరములను చేర్చుటవలన.... 'Comparative Degree' మరి "est" అను అక్షరములను చేర్చుటవలన.... 'Superlative Degree' ఏర్ప తుంది. *Ex*.:- (i) Long- Longer- Longest. (ii) Hard- Harde Hardest.

(b) 'Positive Degree' కి చివరన- 'e' ఉన్నపుడు....దీనికి- "r" అను అ మును చేర్చిన ఎడల.... 'Comparative Degree' మరియు "st" అను అ మును చేర్చుటవలన.... 'Superlative Degree' ఏర్పడుతుంది. *Ex*.:- Wis Wiser- Wisest, Late- Later- Latest

(c) 'Positive Degree' కి చివరన- 'y' ఉండి, దీని వెనుక - హల్లులు ఉ ఎడల.... ఆ 'y'ని 'i'గా మార్చి, 'er' మరియు 'est' లను చేర్చినచో....'Con parative' మరియు 'Superlative' Degrees ఏర్పడతాయి. *Ex*.:- Dry Drier- Driest; Easy- Easier- Easiest

(d) 'positive degree'కి చివర-'y' ఉండి. దీని వెనుక హల్లులు లేని ఎడల... మామూలుగానే'er' మరియు 'est' లను చేర్చినచో....'comparative' మరియ 'superlative' degress ఏర్పడగలవు. *Ex*.:- Gay- Gayer- Gayest.

(c)'positive degree' కి చివర- ఒకటే 'హల్లు' ఉండి, ఆ 'హల్లు' కు వెనుక ఒకటే 'అచ్చు' ఉన్న ఎడల.... ఆ చివరి హల్లును ద్విత్వము చేయుటతో పాటు- 'er' మరియు 'est' లను చేర్చినచో.... 'comparative' మరియు 'Superla- tive' degrees ఏర్పడతాయి. *Ex*.:- Thin- Thinner- Thinnest; Red- Redder- Reddest

(f) 'positive degree' కి చివర- రెండు హల్లులు ఉన్ననూ లేదా చివరి హల్లుకు వెనుక రెండు అచ్చులు ఉన్ననూ ... ఆ చివరి హల్లు...

కుండా....మామూలుగానే 'er' అను 'est' మరియు చేర్చినచో.... 'comparative' మరియు 'Superlative' degrees ఏర్పడతాయి. *Ex*.:- Thick- Thicker- Thickest; weak- weaker- weakest.

2] 'Positive Degree' లో ఉండి, రెండు 'Syllables' గల కొన్ని 'adjectives' నకు మరియు మూడు 'syllables' గల అన్ని 'adjectives' నకు- 'more' మరియు 'most' అను- ఆ పదములకు ముందు చేర్చిన ఎడల.... 'comparative' మరియు 'superlative' degrees ఏర్పడతాయి.

Ex.:- (i) Harmful- **More** harmful- **Most** harmful. (ii) Beautiful- **More** beautiful- **Most** beautiful.

3] కొన్ని 'Adjectives' ఒక క్రమములో లేకుండా.... 'irregular'గా compare చేయబడుతూ ఉంటాయి. ఇట్టి కొన్ని పదములను- ఈ క్రింద చూడండి!

Positive Degree	*Comparative Degree*	*Superlative Degree*
Bad (చెడ్డ)	Worse (చాల చెడ్డ)	Worst (మిక్కిలి చెడ్డ)
Good (బాగైన)	Better (చాలబాగైన)	Best (మిక్కిలిబాగైన)
Much (అధికమైన)	More (చాల అధికమైన)	Most (మిక్కిలి అధికమైన)
Old (పాత)	Older (చాల పాత)	Oldest (మిక్కిలి పాత)
Little (తక్కువ)	Lesser (చాల తక్కువ)	Least(మిక్కిలితక్కువ)

COMPARISON OF 'ADVERBS' (క్రియా విశేషణముల పోలిక):- 'Adjectives' వలెనే పని చేయు అనగా.... ఉపయోగించు 'Adverbs' కూడ పై పద్ధతి ప్రకారమే.... మూడు విధములుగా విభజింపబడతాయి. "Adverbs of Manner", "Adverbs of Degree", "Adverbs of Time" అను మూడు రకముల 'Adverbs'కు మాత్రమే ఈ Degrees of comparison వర్తిస్తుంది. ఉదాహరణకు- ఈ క్రింది పట్టిక చూడండి!

Positive Degree	*Comparative Degree*	*Superlative Degree*
Fast (వేగముగా)	Faster (చాల వేగముగా)	Fastest (మిక్కిలి వేగముగా)

Soon (త్వరగా)	Sooner (చాల త్వరగా)	Soonest (మిక్కిలి త్వరగా)
Early (పెందలకడ)	Earlier (చాల పెందలకడ)	Earliest (మిక్కిలి పెందలకడ)
Badly (చెడ్డగా)	Worse (చాలచెడ్డగా)	Worst (మిక్కిలిచెడ్డగా)
Well (మంచిగా)	Better (చాల మంచిగా)	Best (మిక్కిలిమంచిగా)
Much (అధికముగా)	More (చాల అధికముగా)	Most (మిక్కిలి అధికముగా)
Far (దూరముగా)	Farther (చాలదూరముగా)	Farthest (మిక్కిలి దూరముగా)
Swiftly (వడిగా)	More swiftly (చాలవడిగా)	Most swiftly (మిక్కిలి వడిగా)
Skilfully (నేర్పరితనముగా)	More skilfully (చాల నేర్పరితనముగా)	Most skilfully (మిక్కిలి నేర్పరితనముగా)

Punctuation Marks (విరామ చిహ్నములు)

మనము వ్రాయునప్పుడుగానీ లేదా చదువునప్పుడుగానీ.... ఎక్కడెక్కడ ఆపవలెనో సూచించు గుర్తులను లేదా విరామ చిహ్నములను- "punctuation marks" అని అంటారు. మనము వ్రాసిన వాక్యముల భావము- స్పష్టముగా తెలియుటకు, సులభముగా అవగాహన చేసికొనుటకు, వాక్యములయందలి పదముల పరస్పర సంబంధమును తెలిసికొనుటకు మరియు వ్రాసిన దానిని- అర్థయుక్తముగా, భావస్ఫోరకముగా చదువుటకు ఈ 'punctuation marks' సహాయపడగలవు. ఆంగ్లములో- ముఖ్యముగా ఈ క్రింది 'punctuation marks' వాడుకలో ఉన్నాయి.

1 | The Full Stop mark=పూర్ణ విరామ చిహ్నము (.)
2 | The Question mark=ప్రశ్నార్థక చిహ్నము (?)
3 | The Exclamation mark=ఆశ్చర్యార్థక చిహ్నము (!)
4 | The Comma=అల్ప విరామచిహ్నము (,)
5 | The Colon=అపూర్ణ విరామ చిహ్నము (:)
6 | The Semi-Colon=అర్ధ విరామచిహ్నము (:)

7] The Brackets=కుండలీకరణ చిహ్నములు ([ ],( ))
8] The Dash= శూన్య చిహ్నము (—)
9] Inverted Commas marks=ముఖ్యపదముల గుర్తించు చిహ్నములు(' ')
10] Double Quotation marks=అనువాద చిహ్నములు(" ")
11] Hyphen=సమాసపద చిహ్నము లేదా సూక్ష్మశూన్య చిహ్నము (-)
12] Apostrophe=లోపాక్షర చిహ్నము (')
13] Three dots=మూడు చుక్కలు (మార్గదర్శక చిహ్నములు లేదా ఆలోచనార్థక చిహ్నము (...)
14] Capital Letters=పెద్ద అక్షరములు (ప్రాధాన్యతా చిహ్నములు).
15] The Colon and Dash=(:-)

USAGE OF PUNCTUATION MARKS

(విరామ చిహ్నముల ప్రయోగము):-

1] Full Stop :-(a) ప్రశ్నార్థక మరియు ఆశ్చర్యార్థక వాక్యములు తప్ప... మిగతా వాక్యముల చివరన- ఆ వాక్యములు పూర్తియైనట్లు గుర్తుగా ఈ 'Full Stop (.)'ను ఉంచుతారు. *Ex*.:- 1] I am a boy. 2] She is a girl. 3] Amani is clever. etc.

(b) 'Abbreviation (సంకేతాక్షరము)'లకు- ఒక్కొక్క అక్షరము తరువాత ఈ 'Fullstop'ను ఉంచుతారు. *Ex*.:- 1] M.A. (Master of Arts), 2] S. S. C. (Secondary School Certificate), 3] H. M. (Head Master) etc.

(c) ఈ క్రింది విధముగా ఉన్న 'Abbreviations' విషయములో.... ఆ పదము చివర ఒక్కచోట మాత్రము 'Full stop' ఉంచితే సరిపోతుంది. *Ex*.:-1] Jan. (January), 2] Lat. (Latin), 3] Mr. (Mister), 4] Govt. (Government), 5] Co. (Company), 6) Ltd.(Limited), 7] Bros. (Brothers) etc.

2] Question mark :- ప్రశ్నావాక్యములకు చివరన 'Full Stop'ను పెట్టరాదు. అవి "ప్రశ్నావాక్యములు" అని తెలియుట కొరకు... 'Question mark (?)'ను ఉంచవలెను. *Ex*.:- 1] What is your name ? 2] Who are you ?

3] Exclamation mark :- ఆశ్చర్యార్థక వాక్యములకు చివరన- 'Full Stop'ను ఉంచరాదు. అవి "ఆశ్చర్యార్థక వాక్యములు" అని తెలియుట కొఱకు, 'Exclamation mark (!)'ను మాత్రమే వ్రాయాలి. మరియును చిన్న చిన్న ఆజ్ఞలకు చివర, 'Interjection' రూపములకు చివర కూడ ఈ గుర్తునే ఉంచాలి. *Ex.*:- 1] How beautiful she is! (ఆశ్చర్యార్థక వాక్యము). 2] Get out! or Sit down! (చిన్న ఆజ్ఞ). 3] Hurrah! (Interjection).

4] Comma :- ఇది 'అల్ప విరామము'ను సూచించును. చదువునపుడు ఈ Comma (,)' ఉన్నచోట కొద్దిగా విరామమును పాటించాలి. దీనిని ఎక్కడెక్కడ ఉపయోగించాలో గమనించండి!

(a) ఒకే భాషాభాగమునకు సంబంధించిన కొన్ని పదములు 'and'తో కలుపబడిన ఎడల- ఆ ఒక్కొక్క పదము తరువాత 'Comma (,)' ఉంచవలెను. *Ex.*:- 1] Dharmaraja, Bhima, Arjuna, Nakula and Sahadeva are known as Pandavas (ఈ వాక్యములో 'nouns' కలుపబడినవి). గమనిక:- 'and' నకు ముందు వున్న పదము తరువాత 'Comma' ఉంచరాదు. 2] The Old woman is poor, ugly, miserable and weak (ఈ వాక్యములో 'Adjectives' కలుపబడినవి). 3] N.T.R. spoke Telugu clearly, nicely, fluently and vehemently (ఈ వాక్యములో 'Adverbs' కలుపబడినవి).

(b) ఒక వాక్యములోని జంటపదములు- 'and' లేక 'or'తో కలుపబడిన ఎడల- ఆ జంట పదముల తరువాత 'Comma' ఉంచవలయును. *Ex.*:- 1] Rich and poor, high and low, wise and foolish must all die. 2] At home or abroad, by night or by day, asleep or awake he always thinks motherland.

(c) సంబోధనా వాక్యములలో- సంబోధనా పదమును ఇతర పదముల నుండి విడదీయుట కొఱకు- 'comma'ను ఉపయోగించవలెను. *Ex.*:- 1] Taboo, you are my favourite star. 2] Boys, please go to play ground. 3] Friends, Romans, Countrymen, lend me your ears.

(d) వాక్యములలోని 'క్రియా లోపము'ను సూచించుట కొఱకు 'Comma'ను వ్రాయాలి. *Ex.*:- 1] To err is human, to forgive, devine (ఈ వాక్యములో- 'forgive' తరునాత "is" అను క్రియ లోపించినది. కనుక.... 'Comma, వ్రాయబడినది). 2] Reading maketh a full man; conference, a ready man; and writing, an exact man (ఈ వాక్యములో- 'conference' 'writing' ల తరువాత 'maketh' అను క్రియ లోపించినది. కనుక.... 'Comma' వ్రాయబడినది). *Note* :- "క్రియాలోప ప్రయోగము"అనునది.... సాధారణముగా 'సూక్తులు-సామెతలు'కు సంబంధించిన వాక్యముల యందు జరుగుతూ ఉంటుంది.

(e) దాదాపుగా వాక్యార్థము పూర్తియై ఉండి, ఆ వాక్యము పొడిగించబడినపుడు.... పొడిగించబడిన పదములకు ముందు 'comma'ను వ్రాయాలి. *Ex.*:- 1] The Sun rising, the workers commenced their work. 2] The Sun having set, they all went home.

(f) 'Direct Speech'లో ఉన్న వాక్యమునందలి- Quotations మధ్యన ఉన్న మాటలకు ముందు 'comma'ను వ్రాయాలి. *Ex* :- 1] She said,"I will go" 2] He said, "Ramya is clever".

(g) 'Compound sentence' నందలి- చిన్న చిన్న 'Co-ordinate' clause లను విడదీయుటకు 'Comma' లను వ్రాయాలి. *Ex.*:- 1] Men may come, men may go, but I go on for ever. 2] He called at my office, but I was absent.

5] Colon :- ఇది 'semi colon' కంటె ఎక్కువ విరామమును సూచిస్తుంది. జాబితాలు, సామెతలు, సూక్తులకు ముందు ఈ 'colon (:)'ను వ్రాయాలి.

Ex.:- 1] The important tenses of a verb are : the present tense, the past tense, the future tense. 2] The proverb says: 'Honesty is the best policy'.] Dickens said : "It is better to be three hours early than one minute late."

6] Semicolon:- ఇది 'Comma' కంటె ఎక్కువ విరామమును సూచిస్తుంది. ఒక వాక్యములో- దగ్గఱ సంబంధము లేని 'clause'లను, పెద్ద పెద్ద

వాక్యములోని 'కామా'లతో కలుపబడిన 'clause' లను మరియు ఒకే వి 'clause'లను విడదీయుటకు ఈ 'Semicolon(;)'ను వ్రాయాలి. *Ex*.:- 1] came; she saw; she conquered. 2] The coconut trees giv food; it gives us oil; it gives us milk; it gives us rop supplies us, indeed, with all the necessaries of life. 3] heart was pure; his life was peaceful and happy.

7] **Brackets :-** (a) ఒక వాక్యములో మిగిలిన 'clause' లతో వా్య సంబంధము లేని clause (Parenthetical)ను- 'Brackets ()' వ్రాయాలి. *Ex*.:- Abou Ben Adhem (may his tribe incre Awoke one night from a deep dream of peace.

(b) ఒక్కొక్క సందర్భములో Abbreviations లేదా కఠిన పదములు. లేదా పదములకు వాటి అర్థమును తెలియజేయవలసి ఉంటుంది. - ఇట్టి పదము 'Brackets ( )'లో వ్రాయాలి. ఇట్లే.... కొన్ని వాక్యముల చివర ముఖ్య వి వ్రాయవలసి రావచ్చును. ఇటువంటి వాటిని కూడ 'Brackets' లోనే వ్రాయా

Ex.:- 1] Rajakumari studied B.Sc. (Home Science). 2] H a B.Sc. (Agriculture) graduate. 3] Ranjitha bought a la calculator (15 digits). 4] My father got an award from Ras pathi (The president of India). 5] Indian population touc the ... million mark (10 millions=1 crore). 6] Write essay about The Simla Agreement? (U P.S.C., Mar: 79.) ఆ వాక్యము. ఒక ప్రశ్న! దీనిని- 'మార్చి-79'లో 'U.P.S.C.' వారు నిర్వహిం పరీక్షయందు ఇచ్చినట్లుగా తెలియజేయుట కొఱకు 'Brackets'లో వ్రాయ బడినది.

8] **Dash:-** ఏ కారణము చేతనైనా సరే.... వాక్యములోని మాట లేదా ము వ్రాయకుండా.... ఖాళీ (Blank)గా వదలి వేయవలసి రావచ్చును. ఇట్టి ... 'Dash (—)'ను వ్రాయాలి. *Ex*.:- 1] Gayathri is a —. 2] Rajeswari — Rameswari are— friends. *NOTE* :- సాధార

ముగా ఈ మాదిరి వాక్యములను- "Fill up the blanks:-" అన్న శీర్షికతో, పరీక్షల యందు ఆ ఖాళీలను "పూర్తి చేయమ"ని ప్రశ్నలుగా ఇస్తారు.

9] Single Quotation marks:- (a) వాక్యములో- ప్రత్యేకముగా ఏదైనా పదమునకు ప్రాధాన్యము నీయవలసి రావచ్చును. ఇట్టి పదములను- Single Quotation marks (' ') లేదా Inverted commas మధ్యన వ్రాయాలి. *Ex*.:- 1] Mahatma Gandhi was also called as 'Bapuji'. 2] Kondapalli Seetharamaiah is the founder of 'Naxalite movement' in Andhra pradesh. 3] M.G.R. was awarded 'Bharatha Ratna' posthumously, 4] 'Aamuktha Maalyada' was written by Sri Krishna Devaraya. 5] Indira Gandhi was popular with 'Bank Nationalisation' and '20 point programme'.

(b) Quotations మధ్య ఉన్న వాక్యము లోపల- Quotations పెట్టవలసిన మరియొక మాట లేదా వాక్యము వచ్చినపుడు.... లోపలి 'Quotations'ను- 'Single Quotation Marks' గా వ్రాయాలి. *Ex*.:. Mr. Robert replied, "Was it not Shakespeare who observed : 'Give every man ear but few thy voice'?"

(c) సామెతలు- సూక్తులను- 'Single Quotation marks'లో వ్రాయాలి. *Ex*.:- 1] 'Tit for tat (కుక్క కాటుకు చెప్పుదెబ్బ)'. 2] 'Truth is God (సత్యమే దైవము)'.

10] Double Quotation marks:- Direct Speech నందు ఉన్న వాక్యములను- Double Quotation marks లేదా Double Inverted commas (" ") మధ్యన వ్రాయాలి. *Ex*.:- 1] Lalitha Said, "I am going to market." 2] Aruna said, "I got U.P S.C. selection". 3] "Never mind", she replied, "it made known to me who were wellwishers". ఈ మూడవ వాక్యమునందు- Reporting Verb మధ్యలో వచ్చుటవలన ... ముందు మాటలకు మరియు వెనుక మాటలకు రెండు సార్లు Quotation marks వ్రాయవలసి వచ్చినది.

11] Hyphen :- ఆంగ్లభాషనందు వాడుకలో ఉన్న 'compound word నందలి పదములను కలుపుటకు Hyphen(-)ను వ్రాయాలి. ఇది Dash(—)కం చిన్నదిగా ఉంటుంది. *Ex*.:- 1] To-morrow, 2] Short-sight, 3] Lamp stand 4] Father-in-law, 5] Daughter-in-law, 6] Sister-in-law 7] Commander-in-chief. etc.,

12] Apostrophe :- (a) 'Possessive case'ను సూచించు నిమిత్తః 'noun' మరియు 's' కు మధ్యన Apostrophe (') ని వ్రాయాలి *Ex*.:-1] Rekha's bag, 2] Deepika's purse, 3] Leela's ring etc (b) ఒక పదమునందలి- ఒక అక్షరము లోపించినట్లుగా సూచించు నిమిత్తమ ఆ లోపించిన చోట Apostrophe ని వ్రాయాలి. *Ex*.:- 1] It's (It is) 2] Don't (Do not) etc. ఈ Apostrophe ప్రయోగమును గురించి ఇంతకు పూర్వమే సమగ్రముగా వివరించబడినది.

13] Three dots :- ఆలోచనకు అవకాశము ఇవ్వవలసినచోట- మూడు చుక్క (...) లను వ్రాయాలి. ఈ గుర్తు అరుదుగా ఉపయోగింపబడుతుంది *Ex*.:-1] Out of thirty boys....some are clever and some are useless. 2] If so.... you have to face serious consequences 3] Recently.... I have been to Singapore.

14] Capital letters :- వాక్యములోని మొదటి పదము యొక్క మొదటి అక్షరమునూ, 'proper nouns'కు చెందిన పదముల తొలి అక్షరమునూ Direct Speech నందలి తొలి పదముయొక్క తొలి అక్షరమునూ- 'capital letter'గా వ్రాయాలి. *Ex*.:- 1] She is going to school. 2] I have seen Sujatha at Lalbaug in Bangalore. 3] Bindu said, "We are rich." (ఈ 'Capital letters' ప్రయోగమును గురించి ఇంతకు పూర్వమే సమగ్రముగా వివరించబడినది).

15] Colon and Dash :- ఒకే వ్యక్తికి లేదా వస్తువుకూ లేదా అంశము నకు సంబంధించిన వివరములను జాబితా (list) గా సూచించు సందర్భములో.... 'colon and dash (:-)' ను వ్రాయాలి. *Ex*.:- 1] The articles found in the thief's suitcase are as follows :- a) two wrist-watches,

b) one transistor, c) one gold ring, d) 1200 rupees in cash, e) two pairs of clothes etc. 2) The assets of Sudhakar are given below :- a) one tea estate, b) three big houses, c) one imported car, d) two petrol bunks, e) one cashewgrove etc.

Same Words in Different Parts of Speech (వివిధ భాషాభాగములలో ఒకే పదములు)

కొన్ని ఆంగ్లపదములు- వివిధ భాషాభాగములుగా ఉపయోగించబడుతూ ఉంటాయి. ఈ పదములు ఉపయోగించబడు సందర్భమునసరించి.... వాటి అర్థము మారుతూ ఉంటుంది. తద్వారా వాటి భాషాభాగములూ మారుతూ ఉంటాయి. ఏ యే ఆంగ్ల పదములు- ఏ యే సందర్భముల యందు ఏ యే భాషాభాగములుగా. ఏ యే అర్థములలో ఉపయోగపడు చున్నదీ.... క్రింది ఉదాహరణలను పరిశీలించి, గ్రహించండి!

1] **A** :- 'Article'గా.... He bought a two-wheeler(అతడు ఒక ద్విచక్ర వాహనమును కొనెను). 'Preposition'గా.... She takes meal twice a day (ఆమె రోజుకి రెండుసార్లు భోజనము చేస్తుంది).

2] **About** :- 'preposition' గా.... They are discussing *about* the elections (వారు ఎన్నికలను గురించి చర్చిస్తున్నారు). 'Adverb'గా.... She is *about* twenty years old (ఆమె సుమారు ఇరవై ఏండ్ల వయసు గలది).

3] **above** :- 'Adjective'గా.... Explain the *above* lines (పై పంక్తులను వివరించుము). 'Noun'గా.... The *above* is an accurate colour (పైది సరైన రంగు). 'Adverb'గా.... Look *above* (పైకి చూడుము). 'preposition'గా.... They are placed *above* us (వారు మా మీద నియమించబడిరి).

4] **After** :- 'Adverb'గా.... She came here at 6 PM and her husband soon *after* (ఆమె సాయంత్రము 6 గంటలకు ఇక్కడకు రాగా.... ఆమె భర్త ఆ వెంటనే వచ్చెను). 'Adjective'గా ... She was more peaceful in *after* life (ఆమె చరమ జీవితము మిక్కిలి ప్రశాంతముగా

ఉన్నది). 'Conjunction'గా.... She arrived *after* the plane left (విమానము వెళ్ళిపోయిన తరువాత ఆమె వచ్చెను). 'preposition'గా.... She visited me *after* mid-night (అర్థరాత్రి దాటిన పిదప ఆమె నన్ను సందర్శించినది).

5] **As** :- 'Pronoun'గా.... This is the same book as I read yesterday (నేను నిన్న చదివినది ఇదే గ్రంథము)! 'Adverb'గా.... She is *as* beautiful as you (నీవు ఎంత అందమైన దానివో.... ఆమె కూడ అంతే అందమైనది). 'conjunction'గా.... They did *as* they were told (వారికి చెప్పినట్లుగానే వారు చేసారు).

6] **Both** :- 'Adjective'గా.... *Both* girls went there (ఇద్దరు బాలికలు అక్కడకు వెళ్ళిరి). 'conjunction'గా.... She is *both* an educated and intelligent (ఆమెకు- చదువూ మరియు తెలివి రెండూ ఉన్నాయి). 'preposition'గా.... *Both* of them are married (వారిద్దరున్నూ వివాహితులు)!

7] **Down** :- 'Noun'గా.... His life contains many ups and *downs* (అతని జీవితము చాల ఔన్నత్యములు మరియు పతనములతో నిండి ఉన్నది). 'Adjective'గా.... She has taken the *down* portion (ఆమె క్రింది భాగమును తీసికొన్నది). 'Adverb'గా.... She sat *down* (ఆమె క్రింద కూర్చొనెను). 'preposition'గా.... He sailed *down* the river (అతడు నది దిగువకు ప్రయాణము చేసెను).

8] **Each** :- 'Adjective'గా.... *Each* girl has a mango (ప్రతి బాలిక ఒక మామిడిపండును కలిగియున్నది). 'preposition'గా.... He gave them *each* a mango (అతడు హరి ఒకొక్కరికి ఒక మామిడిపండును ఇచ్చెను).

9] **Enough** :- 'Noun'గా.... *Enough* has been paid for this work (ఈ పనికి కావలసినంత చెల్లించబడినది). 'Adjective'గా.... There is *enough* time for you(నీకు చాలినంత సమయమున్నది). 'Adverb'గా.... She is not clever *enough* (ఆమె సరిపడినంత తెలివి లేకుండా ఉన్నది).

10] **In** :- 'Adverb'గా.... come *in* (లోపలకు రా!). 'Noun'గా.... I came here to know the *ins* and outs of the bride-groom (వరునియొక్క లోపములను, మెరుగులను తెలిసికొనుటకు నేను ఇక్కడకు వచ్చితిని). 'preposition'గా:... She came *in* time (ఆమె సకాలములో వచ్చెను).

11] **Less** :- 'Noun'గా.... I don't take *less* (నేను తక్కువ తీసికోను). 'Adjective'గా.... You Should eat *less* rice (నీవు తక్కువ అన్నమును తినాలి). 'Adverb'గా.... She is less known than her sister (ఆమె సోదరికంటె ఆమె తక్కువగా తెలిసినది). 'preposition'గా.... She paid the wages *less* the expenses (ఆమె ఖర్చులను తగ్గించి జీతమిచ్చెను).

12] **Like** :- 'Adjective'గా.... The earth is round *like* a ball (భూమి బంతివలె గుండ్రముగా ఉన్నది). 'Adverb'గా.... She behaves *like* a lunatic (ఆమె ఒక ఉన్మాది వలె ప్రవర్తించును). 'preposition'గా.... She cannot do it *like* you (నీవలెగా ఆమె దానిని చేయలేదు). 'Verb'గా.... I *like* N.T.R. Films (N.T.R. చిత్రములను నేను ఇష్టపడుదును). 'Noun'గా.... she has her own *likes* and *dislikes* (ఆమె తనకంటూ సొంత ఇష్టా ఇష్టములను కలిగియున్నది.)

13] **More** :- 'Noun' గా.... *More* has been heard about him (అతనిని గురించి అధికము విన్నాము). 'Adjective'గా.... She has *more* friends than you (నీ కంటె ఆమె హెచ్చు మిత్రులను కలిగియున్నది). 'Adverb'గా....She will come once *more* (ఆమె మరోసారి రాగలదు).

14] **Near** :- 'Adjective' గా.... She is a *near* relation to me (ఆమె నాకు దగ్గరి బంధువు)! 'Verb' గా.... The ship is *nearing* the shore (ఓడ తీరమునకు దగ్గరౌతూ వున్నది). 'Adverb'గా .... come *near* (దగ్గరగా రమ్ము!), 'preposition'గా.... there is a medical stores *near* our school (మా బడికి దగ్గరలో ఒక మందుల అంగడి కలదు).

15] **Next** ;- 'Adjective'గా *Next* month I will go to Delhi (వచ్చేనెల నేను ఢిల్లీ వెళ్ళెదను) 'Adverb'గా.... She speaks *next* (ఆమె తరువాత మాట్లాడును). 'Noun'గా.... she did not write anything

about her marriage in this letter but informed to do it *next* (ఆమె ఈ ఉత్తరములో తన పెండ్లిని గురించి ఏమియును వ్రాయలేదు గానీ.... తరువాత దానిలో ఆపని చేయుదునని తెలిపినది). 'prepostion' గా.... The girl *next* me is very clever (నా తరువాతి అమ్మాయి చాల తెలివైనది).

16] **None**:- 'pronoun'గా.... *None* of the players were present till 6 A.M. (ఉదయము 6 గంటల వరకు ఆటగాళ్ళు ఎవరూ రాలేదు). 'Adjective' గా.... He has two wives but I have *none* (అతనికి ఇద్దరు భార్యలు గానీ.... నాకు లేరు). 'Adverb'గా.... She is *none* the better for it (ఆమె అందుకు మెరుగైనది ఏమీ కాదు).

17] **One** :- 'Adjective'గా.... Always do *One* thing at a time (ఎల్లప్పుడూ ఒక సమయములో ఒక్కపనినే చేయుము)! 'Noun'గా.... Any *One* may do this (ఏ ఒకరైనా దీనిని చేయవచ్చును). 'Pronoun'గా.... This is *One* of his horses (ఇది అతని గుఱ్ఱములలో ఒకటి)!

18] **Only** :- 'Adjective'గా.... She is my *only* daughter (ఆమె నా ఏకైక కుమార్తె)! 'Adverb'గా.... She came *only* yesterday (ఆమె నిన్న మాత్రమే వచ్చెను).

19] **past** :- 'Noun'గా.... Forget the *past* (గతమును విస్మరించుము). 'Adjective'గా.... Her prime is *Past* (ఆమెది గత వైభవము). 'Pre-position'గా.... She is an old woman *past* eighty (ఆమె ఎనభై దాటిన వృద్ధురాలు).

20] **Right** :- 'Noun'గా.... You have no *right* on this property (ఈ ఆస్తిపై నీకు హక్కు లేదు). 'Adjective'....గా She lost her *right* hand (ఆమె తన కుడి చేతిని పోగొట్టుకొనెను). 'Verb'గా.... If you have ability the wrong will be *righted* (నీకు సమర్థత వుంటే తప్పును సరిదిద్దుకొనవచ్చును). 'Adverb'గా.... The drunkard drove his car *right* into the canal (త్రాగుబోతు తన కారును సరాసరిగా కాలువలోనికి తోలెను).

21] Round :- 'Noun'గా.... Kaveri finished three *rounds* around the temple (కావేరి గుడిచుట్టూ మూడు ప్రదక్షిణలు చేసెను). The Cobbler *rounded* the leather (చెప్పులు కుట్టే వ్యక్తి తోలును గుండ్రము చేసెను). 'Adjective'గా.... The ball is *round* (బంతి గుండ్రముగా నున్నది). 'Adverb'గా.... Any wheel turns *round* (ఏ చక్రమైనను గుండ్రముగానే తిరుగును). 'Preposition'గా.... The girls sat *round* the fire (బాలికలు మంట చుట్టునూ కూర్చొనిరి).

22] Since :- 'Adjective'గా.... I met her last night and I have not seen her *since* (గతరాత్రి నేను ఆమెను కలిసాను. అప్పటి నుండి ఆమెను నేను చూడలేదు). 'Conjunction'గా.... *Since* you are my well wisher, I will surely help you (నీవు నా శ్రేయోభిలాషివి కావటం వలన నీకు తప్పక సాయపడెదను). 'Preposition'గా.... I did not see her *since* last Friday (గత శుక్రవారము నుండి ఆమెను నేను చూడలేదు).

23] Some :- 'Adjective'గా.... Bring *some* milk (కొంచెము పాలు తీసికొనిరా!). 'Adverb'గా.... I saw her *some* six months ago (సుమారు ఆరునెలలకు పూర్వము ఆమెను నేను చూసాను). 'Pronoun'గా.... *Some* passed in first class remaining in second class (కొందరు ప్రథమ తరగతిలోను మిగిలినవారు రెండవ తరగతిలోను ఉత్తీర్ణులైరి).

24] Still :- 'Verb'గా.... When the tempest *stills*, the fishermen will resume their catching (తుఫాను నిశ్చలము కాగానే జాలరివారు (చేపలు) పట్టుట ప్రారంభింతురు). 'Adjective'గా.... This is a *still* lake (ఇది ఒక నిశ్చలమైన సరస్సు). 'Adverb'గా.... She is *still* writing the examination (ఆమె ఇంకను పరీక్ష వ్రాయుచునే యున్నది). 'Conjunction'గా... She had fever, *still* she attended the function (ఆమె జ్వరపడినది అయినా ఆమె వేడుకకు హాజరైనది).

25] While :- 'Noun'గా.... Sit here for a *while* (ఒకింతసేపు ఇక్కడ కూర్చొనుము.) 'Verb'గా.... Dont *while* away your money

(నీ డబ్బును వృథా చేయువద్దు). 'Conjunction'గా.... Make hay while the Sun shines (దీప ముండగానే ఇల్లు చక్కబెట్టుకొనుము).

గమనిక :- పైన పేర్కొనబడిన పదములే కాక మరెన్నో ఆంగ్ల పదములు వేర్వేరు భాషాభాగములుగా ఉపయోగింపబడుచున్నవి. అట్టి పదములను కనుగొని పట్టికగా తయారు చేసికొనిన ప్రయోజనకరముగా నుండగలదు.

Formation of Words (పదముల స్వరూపము)

సాధారణముగా ఏ భాషలోనైనను 'పదములు'- ఒక భాషాభాగము నుండి కొద్ది మార్పులతో మరో భాషాభాగముగా రూపొందగలవు. ఆంగ్ల పదములు కూడ అట్లే పలు భాషాభాగములుగా రూపొందినవి. ఏవి మార్పులతో, 'ఏయే భాషాభాగములు'- ఏయే భాషాభాగములుగా రూపొందినదీ ఈ క్రింద పేర్కొనబడినవి. పరిశీలించి గ్రహించుడి !

1] Formation of Nouns (నామవాచకముల స్వరూపము) :-

(a) Formation of Nouns from Verbs (క్రియల నుండి ఏర్పడిన నామవాచకములు) :

Verbs (క్రియలు)	*Nouns* (నామవాచకములు)
Admit (ప్రవేశమునిచ్చు)	Admission (ప్రవేశము)
Agree (అంగీకరించు)	Agreement (అంగీకారము)
Announce (ప్రకటించు)	Announcement (ప్రకటన)
Apply (దరఖాస్తు చేయు)	Application (దరఖాస్తు)
Approve (ఆమోదించు)	Approval (ఆమోదము)
Arrive (వచ్చు)	Arrival (రాక)
Assist (తోడ్పడు)	Assistance (తోడ్పాటు)
Attend (హాజరగు)	Attendance (హాజరు)
Bless (దీవించు)	Blessing (దీవెన)
Cancel (రద్దుచేయు)	Cancellation (రద్దు)
Compel (నిర్బంధించు)	Compulsion (నిర్బంధము)
Deceive (మోసగించు)	Deception (మోసము)
Decide (నిశ్చయించు)	Decision (నిశ్చయము)

Deliver (బట్వాడాచేయు, ప్రసవించు)	Delivery (బట్వాడా, ప్రసవము)
Deny (తిరస్కరించు)	Denial (తిరస్కారము)
Dismiss (తొలగించు)	Dismissal (తొలగింపు)
Exceed (మించు)	Excess (అదనము)
Expect (నిరీక్షించు)	Expectation (నిరీక్షణ)
Expel (బహిష్కరించు)	Expulsion (బహిష్కారము)
Grow (పెరుగుట)	Growth (పెరుగుదల)
Hate (అసహ్యించుకొను)	Hatred (అసహ్యము)
Heal (నయముచేయు)	Health (ఆరోగ్యము)
Judge (తీర్పుచెప్పు)	Judgement (తీర్పు)
Know (తెలిసికొను)	Knowledge (జ్ఞానము)
Laugh (నవ్వుట)	Laughter (నవ్వు)
Manage (నిర్వహించు)	Management (నిర్వహణ)
Marry (పెండ్లిచేసికొను)	Marriage (పెండ్లి)
Move (కదలుట)	Motion (కదలిక)
Obey (విధేయత కలిగియుండు)	Obedience (విధేయత)
Object (అడ్డుచెప్పు)	Objection (అభ్యంతరము)
Oppose (వ్యతిరేకించు)	Opposition (వ్యతిరేకము)
Perform (ప్రదర్శించు)	Performance (ప్రదర్శన)
Please (సంతోషించు)	Pleasure (సౌఖ్యము)
Protect (రక్షించు)	Protection (రక్షణ)
Provide (ఏర్పాటుచేయు)	Provision (ఏర్పాటు)
Reduce (తగ్గించు)	Reduction (తగ్గింపు)
Reveal (వెల్లడించు)	Revelation (వెల్లడి)
Revolve (పరిభ్రమించు)	Revolution (పరిభ్రమణము)
Secure (భద్రపరచు)	Security (రక్షణ, హామీ)
Serve (సేవించు)	Service (సేవ)
Separate (వేరుచేయు)	Separation (వేర్పాటు)

Succeed (జయము పొందు)	Success (జయము)
Try (ప్రయత్నించు)	Trail (ప్రయత్నము)
Urge (త్వరపెట్టు)	Urgency (త్వరితము)
Vacate (ఖాళీచేయు)	Vacancy (ఖాళీ)
Vary (భేదించు)	Variety (వైవిధ్యము)
Wed (పెండ్లాడు)	Wedding (వివాహము)
Weigh (తూచు)	Weight (బరువు)
Write (వ్రాయు)	Writing (వ్రాత)

(b) Formation of Nouns from Adjectives (విశేషణముల నుండి ఏర్పడిన నామవాచకములు) :

Adjectives (విశేషణములు)	*Nouns* (నామవాచకములు)
Able (సామర్థ్యముగల)	Ability (సామర్థ్యము)
Brave (ధైర్యముగల)	Bravery (ధైర్యము)
Brief (సంగ్రహమైన)	Brevity (సంగ్రహము)
Broad (వెడల్పైన)	Breadth (వెడల్పు)
Certain (నిశ్చయమైన)	Certainity (నిశ్చయము)
Curious (వింతయైన)	Curiosity (వింత)
Deaf (చెవిటియైన)	Deafness (చెవుడు)
Deep (లోతైన)	Depth (లోతు)
Dense (దట్టమైన)	Density (సాంద్రత)
Equal (సమానమైన)	Equality (సమానత్వము)
False (అసత్యమైన)	Falsehood (అసత్యము)
Fertile (సారవంతమైన)	Fertility (సారము)
Free (స్వేచ్ఛగల)	Freedom (స్వేచ్ఛ)
Gay (సరదాయైన)	Gaiety (సరదా)
Generous (ఉదారమైన)	Generosity (ఔదార్యము)
Grand (వైభవోపేతమైన)	Grandeur (వైభవము)

Happy (సంతోషకరమైన)	Happiness (సంతోషము)
Hard (కఠినమైన)	Hardness (కాఠిన్యము)
High (ఎత్తైన)	Height (ఎత్తు)
Holy (పవిత్రమైన)	Holiness (పవిత్రత)
Honest (నిజాయతీగల)	Honesty (నిజాయతీ)
Inferior (తక్కువమైన)	Inferiority (తక్కువదనము)
Intelligent (తెలివిగల)	Intelligence (తెలివి)
Just (న్యాయమైన)	Justice (న్యాయము)
Local (స్థానికమైన)	Locality (ప్రాంతము)
Long (పొడవైన)	Length (పొడవు)
Mean (నీచమైన)	Meanness (నీచత్వము)
Merry (ఆనందమయమైన)	Merriment (ఆనందము)
Moist (తడిగల)	Moisture (తడి)
Necessary (అవసరమైన)	Necessity (అవసరము)
New (క్రొత్తదైన)	Newness (క్రొత్తదనము)
Noble (ఉదాత్తమైన)	Nobility (ఉదాత్తత)
Obedient (విధేయతకల)	Obedience (విధేయత)
One (ఒకటి)	Oneness (ఏకీభావము)
Possible (సాధ్యమైన)	Possibility (సాధ్యము)
Relative (సంబంధముగల)	Relation (సంబంధము, బంధుత్వము)
Shy (బిడియముగల)	Shyness (బిడియము)
Silly (వెంగలియైన)	Silliness (వెంగలితనము)
Tumid (ఉబ్బిన, వాచిన)	Tumidity (ఉబ్బు, వాపు)

(c) Formation of Nouns from Nouns (నామవాచకముల నుండి ఏర్పడిన నామవాచకములు) :

Nouns (నామవాచకములు)	*Nouns* (నామవాచకములు)
Act (పని)	Action (కార్యము)
Agent ([illegible])	Agency ([illegible])

Bond (బంధము)	Bondage (దాస్యము)
Child (బిడ్డ)	Childhood (బాల్యము)
Creature (జీవి)	Creation (సృష్టి)
Friend (మిత్రుడు)	Friendship (మైత్రి)
Hero (వీరుడు)	Heroism (వీరత్వము)
Infant (శిశువు)	Infancy (శైశవము)
Man (మగవాడు)	Manhood (పురుషత్వము)
Mother (తల్లి)	Motherhood (మాతృత్వము)
Owner (యజమాని)	Ownership (యాజమాన్యము)
Patriot (దేశభక్తుడు)	Patriotism (దేశభక్తి)
Priest (పురోహితుడు)	Priesthood (పౌరోహిత్యము)
Servant (సేవకుడు)	Service (సేవ)
Slave (బానిస)	Slavery (బానిసత్వము)
Widow (వితంతువు)	Widowhood (వైధవ్యము)
Woman (స్త్రీ)	Womanhood (స్త్రీత్వము)

2] Formation of Verbs (క్రియల స్వరూపము) :-

(a) Formation of Verbs from Nouns (నామవాచకముల నుం ఏర్పడిన క్రియా రూపములు) :

Nouns (నామవాచకములు)	*Verbs* (క్రియలు)
Apology (క్షమార్పణ)	Apologise (క్షమాభిక్ష వేడికొను)
Authority (అధికారము)	Authorise (అధికారమిచ్చు)
Beauty (అందము)	Beautify (అలంకరించు)
Black (నలుపు)	Blacken (నలుపుజేయు)
Camp (విడిది)	Encamp (విడిదిచేయుట)
Centre (కేంద్రము)	Concentrate (కేంద్రీకరించు)
Circle (వృత్తము)	Encircle (చుట్టుముట్టుట)
Class (తరగతి)	Classify (తరగతి వారీగా విభజించు)

Company (సహవాసము)	accompany (అనుసరించు)
Courage (ధైర్యము)	Encourage (ప్రోత్సహించు)
Critic (విమర్శకుడు)	Criticise (విమర్శించు)
Danger (అపాయము)	Endanger (అపాయము కలిగించు)
Economy (మితవ్యయము)	Economise (మితవ్యయముచేయు)
Electricity (విద్యుచ్ఛక్తి)	Electrify (విద్యుచ్ఛక్తి నేర్పరచుట)
Famine (కఱవు)	Famish (తిండిలేక బాధపడు)
Force (బలము)	Enforce (అమలుజరుపు)
Fraud (మోసము)	Defraud (మోసగించు)
Glory (కీర్తి)	Glorify (కీర్తించుట)
Habit (అలవాటు)	Habituate (అలవాటుపడు)
Hand (చేయి)	Handle (చేతితో పట్టుకుని పనిచేయు)
Head (తల)	Behead (శిరచ్ఛేదముచేయు)
Heir (వారసుడు)	Inherit (వారసత్వము పొందు)
Idol (దేవతా విగ్రహము)	Idolise (దైవముగా పూజించు)
Joy (ఆనందము)	Enjoy (సుఖముపొందు)
Justice (న్యాయము)	Justify (న్యాయము చేయు)
Knee (మోకాలు)	Kneel (మోకరిల్లు)
Length (పొడవు)	Lengthen (పొడిగించు)
Memory (జ్ఞాపకము)	Memorise (కంఠతాపట్టు)
Nation (జాతి)	Nationalise (జాతీయముచేయు)
Neuter (మధ్యస్థము)	Neutralise (సమత్వము కలిగించు)
Peace (శాంతి)	Pacify (శాంతింపజేయు)
Port (రేవుపట్టణము)	Deport (ప్రవాసమునకు పంపు)
	Export (ఎగుమతిచేయు)
	Import (దిగుమతిచేయు)
	Transport (రవాణాచేయు)
Prison (ఖైదు)	Imprison (ఖైదుచేయుట)

Slave (బానిస)	Enslave (బానిసగాచేయు)
Society (సంఘము)	Associate (సంఘముతో చేరు)
Sympathy (సానుభూతి)	Sympathise (సానుభూతి కలిగియుండ
Table (పట్టిక)	Tabulate (పట్టికలో చేర్చు)
Throne (సింహాసనము)	Enthrone (సింహాసన మెక్కించు)
Title (హక్కు)	Entitle (హక్కును కలిగియుండు)
Utility (ఉపయోగము)	Utilise (ఉపయోగించుట)
Vapour (ఆవిరి)	Evaporate (ఆవిరియగు)

(b) Formation of Verbs from Adjectives (విశేషణముల నుం ఏర్పడిన క్రియారూపములు) :

Adjectives (విశేషణములు)	*Verbs* (క్రియలు)
Able (సామర్థ్యముకల)	Enable (సామర్థ్యము కలిగించు)
Brief (సంగ్రహమైన)	Abbreviate (సంగ్రహము చేయు)
Broad (వెడల్పైన)	Broaden (వెడల్పుచేయు)
Certain (నిశ్చయమైన)	Ascertain(నిశ్చయముగా తెలిసికొను
Cheap (చౌకయైన)	Cheapen (చౌకచేయు)
Clean (శుభ్రమైన)	Cleanse (శుభ్రముచేయు)
Clear (స్పష్టమైన)	Clarify (స్పష్టపరచు)
Dark (చీకటియైన)	Darken (చీకటి కలిగించు)
Deep (లోతైన)	Deepen (లోతుచేయు)
Dense (దట్టమైన)	Condense (సాంద్రముచేయు)
Equal (సమానమైన)	Equalise (సమానముచేయు)
Faimiliar (పరిచయమైన)	Famaliarise (పరిచయము కలిగించుకొను
Flat (చదునైన)	Flatten (చదునుచేయు)
Fertile (సారవంతమైన)	Fertilise (సారవంతముచేయు, ఎరువువేయు

Fine (శ్రేష్ఠమైన)	Refine (శ్రేష్ఠముచేయు)
Glad (సంతోషకరమైన)	Gladden (సంతోషపరచు)
Large (పెద్దదైన)	Enlarge (పెద్దదిచేయు)
Little (చిన్నదైన)	Belittle (చిన్నబరచు, చిన్నబుచ్చు)
Mad (పిచ్చిగల)	Madden (పిచ్చిని కల్పించు)
New (క్రొత్తదైన)	Renew (పునరుద్ధరించు)
Popular (జనప్రియమైన)	Popularise (జనప్రియమును కలిగించు)
Proper (క్రమమైన)	Appropriate (క్రమముగా వినియోగించు)
Pure (పరిశుద్ధమైన)	Purify (పరిశుద్ధముచేయు)
Real (నిజమైన)	Realise (యదార్థమును గ్రహించు)
Rich (సంపన్నమైన)	Enrich (సంపదను కలిగించు)
Right (సరియైన)	Ratify (క్రమబద్ధీకరించు)
Solid (ఘనమైన)	Consolidate (ఏకీకరణచేయు)
Special (ప్రత్యేకమైన)	Specialise (ప్రత్యేక కృషిచేయు)
Specific (నిర్దిష్టమైన)	Specify (నిర్దేశించుట)
Stable (స్థిరమైన)	Stabilise (స్థిరపరచుట)
Timid (పిరికితనముగల)	Intimidate (బెదరించు)
White (తెల్లని)	Whiten (తెలుపుచేయు)
Wide (వెడల్పైన)	Widen (వెడల్పుచేయు)

3] Formation of Adjectives (విశేషణముల స్వరూపము) :-

(a) Formation of Adjectives from Nouns (నామవాచకముల నుండి ఏర్పడిన విశేషణములు) :

Nouns (నామవాచకములు)	*Adjectives* (విశేషణములు)
Accident (ఆకస్మిక సంఘటన)	Accidental (ఆకస్మికమైన)
Advantage (సౌకర్యము)	Advantageous (సౌకర్యమైన)
Adventure (సాహసకృత్యము)	Adventurous (సాహసముగల)

Affection (ప్రేమ)	Affectionate (ప్రేమగల)
Angel (దేవత)	Angelic (దేవతా సంబంధమైన)
Anger (కోపము)	Angry (కోపముగల)
Beauty (అందము)	Beautiful (అందమైన)
Black (నలుపు)	Blackish (నల్లనైన)
Bride (పెండ్లికూతురు)	Bridal (పెండ్లికూతురునకు సంబంధించి
Brother (సోదరుడు)	Brotherly (సోదరభావముగల)
Burden (భారము)	Burdensome (భారము కలిగించు)
Bush (పొద)	Bushy (కుచ్చువంటి)
Capacity (సామర్థ్యము)	Capable (సామర్థ్యము గల)
Centre (కేంద్రము)	Central (కేంద్ర సంబంధమైన)
Ceremony (లాంఛనము)	Ceremonial (లాంఛనప్రాయమైన)
Cheer (ఉత్సాహము)	Cheerful (ఉత్సాహము గల)
Circle (వృత్తము)	Circular (వృత్తాకారము గల)
Classic (మహాకావ్యము)	Classical (శ్రేష్ఠమైన)
Comfort (వసతి)	Comfortable (వసతి గల)
Coward (పిరికిపంద)	Cowardy (పిరికి స్వభావము గల)
Crime (నేరము)	Criminal (నేర స్వభావముగల)
Danger (అపాయము)	Dangerous (అపాయకరమైన)
Earth (భూమి)	Earthly (లౌకికమైన)
Ease (సులువు)	Easy (సులువైన)
East (తూర్పు)	Eastern (తూర్పునకు చెందిన)
Empire (సామ్రాజ్యము)	Imperial (సామ్రాజ్య సంబంధమైన)
Expense (ఖర్చు)	Expensive (ఖరీదైన)
Fable (కల్పితగాథ)	Fabulous (నమ్మ తగని)
Faith (విశ్వాసము)	Faithful (విశ్వాసము గల)
Fool (తెలివితక్కు, [illegible])	Foolish (తెలివిలేని)

Four (నాలుగు)
Fury (ఆగ్రహము)
Gas (వాయువు)
Gloom (చీకటి)
Heart (హృదయము)
Heir (వారసుడు)
Honour (గౌరవము)
Law (న్యాయశాస్త్రము)
Limit (హద్దు)
Meaning (అర్థము)
Mercy (కరుణ)
Miracle (అద్భుతము)
Money (ధనము)
Mystery (రహస్యము)
Nature (ప్రకృతి)
Number (సంఖ్య)
Origin (మూలము)
Peace (శాంతి)
Question (ప్రశ్న)
Science (విజ్ఞానశాస్త్రము)
Sense (లోకజ్ఞానము)
Silk (పట్టు)
Society (సంఘము)
System (క్రమపద్ధతి)
Thirst (దాహము)
Trouble (ఇబ్బంది)
Type (నమూనా)
Value (విలువ)

Fourth (నాలుగవది)
Furious (ఆగ్రహముతో కూడిన)
Gaseous (వాయుసంబంధమైన)
Gloomy (చీకటితో నిండిన)
Hearty (హృదయపూర్వకమైన)
Heriditary (వంశపారంపర్యమైన)
Honourable (గౌరవనీయమైన)
Lawful (న్యాయబద్ధమైన)
Limited (హద్దుకు లోబడిన)
Meaningful (అర్థయుక్తమైన)
Merciful (కరుణగల)
Miraculous (అద్భుతమైన)
Monetary (ధనసంబంధమైన)
Mysterious (రహస్యమైన)
Natural (సహజమైన)
Numeral (సంఖ్యను తెలుపు)
Original (మూలమునకు చెందిన)
Peaceful (శాంతియుతమైన)
Questionable (ప్రశ్నించదగిన)
Scientific (శాస్త్రీయమైన)
Sensible (లోకజ్ఞానము గల)
Silken (పట్టుతో చేయబడిన)
Social (సాంఘికమైన)
Systamatic (క్రమబద్ధమైన)
Thirsty (దాహముతోనున్న)
Troublesome (ఇబ్బందికరమైన)
Typical (నమూనాకు చెందిన)
Valuble (విలువైన)

Vigour (శక్తి)	Vigorous (శక్తివంతమైన)
Wood (కొయ్య)	Wooden (కొయ్యతో చేయబడిన)
Youth (యౌవనము)	Youthful (యౌవన సంబంధమైన)
Zeal (ఉత్సాహము)	Zealous (ఉత్సాహవంతమైన)

(b) **Formation of Adjectives from Verbs** (క్రియల నుం ఏర్పడిన విశేషణములు) :

Verbs (క్రియలు)	*Adjectives* (విశేషణములు)
Cease (నిలుపుచేయు)	**Ceaseless** (నిలుపుచేయని)
Envy (ఓర్వలేకుండ)	**Envious** (ఓర్వలేని)
Govern (పాలించు)	**Governable** (పాలింపదగిన)
Hesitate (సందేహించు)	**Hesitative** (అనుమానముతో కూడిన
Move (కదలుట)	**Movable** (కదల గలిగిన)
Talk (మాట్లాడు)	**Talkative** (మాట్లాడగలిగిన)
Tire (అలసిపోవు)	**Tiresome** (అలపు కలుగజేయునట్టి)

(c) **Formation of Adjectives from Adjectives** (విశేషణము నుండి ఏర్పడిన విశేషణములు) :-

Adjectives (విశేషణములు)	*Adjectives* (విశేషణములు)
Black (నల్లనైన)	**Blackish** (నల్లని ఛాయగల)
Comic (హాస్యపూరితమైన)	**Comical** (హాస్యముతో నిండిన)
Eight (ఎనిమిది)	**Eightfold** (ఎనిమిదిరెట్లుగల)
Red (ఎర్రని)	**Reddish** (ఎరుపు ఛాయగల)
Tragic (దుఃఖకరమైన)	**Tragical** (విషాదభరితమైన)
White (తెల్లని)	**Whitish** (తెలుపు ఛాయగల)

4] **Verbs, Adjectives, Adverbs from Nouns** (నామవాచకముల నుం ఏర్పడిన క్రియలు, విశేషణములు, క్రియా విశేషణములు) :-

Noun	*Verb*	*Adjective*	*Adverb*
Advice (సలహా)	Advise (సలహా ఇచ్చు)	Advisory (సలహా ఇచ్చెడు)	Advisable (సలహా ఇవ్వదగిన)
Beauty (అందము)	Beautify	Beautiful	Beautifully
Care (జాగ్రత్త)	Care	Careful	Carefully
Deciet (మోసము)	Decieve	Decietful	Decietfully
Decision (నిర్ణయము)	Decide	Decisive	Decidedly
Hope (ఆశ)	Hope	Hopeful	Hopefully
Ignorance (అజ్ఞానము)	Ignore	Ignorant	Ignorantly
Joint (చేరిక)	Join	Joined	Jointly
Knowledge (జ్ఞానము)	Know	Knowing	Knowingly
Learning (నేర్వడం)	Learn	Learned	Learnedly
Negligence (ఉపేక్ష)	Neglect	Neglectful	Neglectfully
Pleasure (ఆహ్లాదము)	Please	Pleasant	Pleasantly
Play (ఆట)	Play	Playful	Playfully
Push (త్రోపు)	Push	Pushful	Pushfully
Sleep (నిద్ర)	Sleep	Sleepy	Sleepily
Speed (వేగము)	Speed	Speedy	Speedily
Success (జయము)	Succeed	Successful	Successfully
Thought (ఆలోచన)	Think	Thoughtful	Thoughtfully
Use (ఉపయోగము)	Use	Useful	Usefully
Waste (వృథా)	Waste	Wasteful	Wastefully

Diminutives (సూక్ష్మార్థక నామవాచక పదములు)

అల్పతరమైన వస్తువులను తెలుపు నామవాచక పదములను- ఆంగ్లభాషలో "Diminutives" అని అంటారు. అసలు పదములలో కొన్ని అక్షరములను తొలగించుట, చేర్చుట ద్వారా ఈ సూక్ష్మార్థక పదములు ఏర్పడును.

సాధారణముగా 'let', 'et', 'ing' మున్నగు అంత్య ప్రత్యయము (suffix) అను చేర్చుట ద్వారా ఈ పదములు ఏర్పడును.

ఈ క్రింది ఉదాహరణములను గమనించినచో పై పదముల స్వరూ యోగము అవగాహన కాగలదు.

Orginal Word (అసలు పదము)	*Diminutive* (సూక్ష్మార్థక పద
Ankle (కాలి చీలమండ)	**Anklet** (అందె, పాద ఆభర
Arm (చెయ్యి)	**Armlet** (చేతి కడియము)
Babe (బిడ్డ)	**Baby** (ముద్దుబిడ్డ)
Book (పుస్తకము)	**Booklet** (బుల్లి పుస్తకము)
Brook (సెలయేరు)	**Brooklet** (కొండవాగు)
Bull (ఆబోతు)	**Bullock** (ఎద్దు)
Cabin (పెట్టె)	**Cabinet** (చిన్న పెట్టె)
Car (బండి, రథము)	**Chariot** (రథము)
Cat (పిల్లి)	**Kitten** (పిల్లికూన)
Change (మార్పు)	**Changeling** [మార్చివేయబడి
Circle (వృత్తము)	**Circlet** (చిన్న వృత్తము)
Cock (కోడిపుంజు)	**Chicken** (కోడిపిల్ల)
Crown (కిరీటము)	**Coronet** (చిన్నకిరీటము)
Dame (స్త్రీ)	**Dasmel** (పడుచుపిల్ల)
Dear (ప్రియమైన)	**Darling** (ప్రియమైనది, ము ప్రేయసి, ప్రియుడు)
Duck (బాతు)	**Duckling** (బాతుపిల్ల)
Eagle (గ్రద్ద)	**Eaglet** (గ్రద్దపిల్ల)
Eye (కన్ను)	**Eyelet** (కనుపాప)
Flower (పుష్పము)	**Floweret** (చిన్నిపువ్వు)
Globe (గోళము)	**Globule** (చిన్న గోళము)
Hill (కొండ)	**Hillock** (దిబ్బ)
Home (ఇల్లు)	**Hamlet** (కుగ్రామము)
Isle (ద్వీపము)	**Islet** ([illegible])

Lamb (గొఱ్ఱెపిల్ల)	Lambkin (చిన్న గొఱ్ఱెపిల్ల)
Lance (ఈటె, బల్లెము)	Lancet (శస్త్రచికిత్సలో ఉపయోగించు బల్లెము వంటి చిన్న పరికరము)
Leaf (ఆకు)	Leaflet (చిన్న ఆకు)
Lock (తాళము)	Locket [లాకెట్ (ఆభరణము)]
Maid (అవివాహిత స్త్రీ)	Maiden (కన్నెపిల్ల)
Man (మనుష్యుడు)	Manikin (మరుగుజ్జు)
Mole (పుట్టుమచ్చ)	Molecule (నలుసు)
Nose (ముక్కు)	Nosle (చిన్నముక్కువలె వుండునది)
Nurse (దాది)	Nursling (చంటిబిడ్డ)
Pack (కట్ట)	Packet (చిన్నకట్ట)
Part (భాగము)	Particle (అణువు, పిసరు)
Pile (దొంతర)	Pillow (తలగడ)
Pipe (గొట్టము)	Pipkin (చిన్న మట్టిగొట్టము)
Puss (పిల్లి)	Pussy (పిల్లి కూన)
Ring (ఉంగరము)	Ringlet (చిన్న ఉంగరము)
River (నది)	Rivulet (చిన్న ఏఱు)
Root (వేరు)	Rootlet (పిల్లవేరు)
Seed (విత్తనము)	Seedling (చిన్న మొక్క)
Shade (ఛాయ)	Shadow (మనుష్యుని నీడ)
Sign (గుర్తు)	Signet (ముద్ర)
Spade (పాఱ)	Paddle (పడవనడుపు తెడ్డు)
Star (నక్షత్రము)	Asterick [నక్షత్రము గుర్తు (*)]
Statue (శిలావిగ్రహము)	Statuette (చిన్న శిలావిగ్రహము)
Stream (ప్రవాహము)	Streamlet (చిన్న యేఱు)
Table (మేజాబల్ల)	Tablet (ఫలకము)
Thumb (బొటనవ్రేలు)	Thimble (దర్జీలు వ్రేలికి పెట్టుకొను తొడుగు)
Top (పైభాగము)	Tip (కొన)
Young (యౌవనములోనున్న)	Youngster (కుఱ్ఱవాడు)

Confused Words (తికమకపెట్టు పదములు)

ఆంగ్ల పదములు కొన్ని- ఉచ్చారణలో ఇంచుమించుగా ఒకే విధముగా నున్నను.... అర్థములోను, Spelling లోను విభేదించి తికమక పెట్టగలవు. ఇట్టి పదములు కొన్ని క్రింద పేర్కొనబడినవి. మిగతా వానిని సేకరించి వ్రాసుకొనిన ఉపయుక్తముగా నుండగలదు.

Adapt (పొందుపరచు)	Adopt (అనుసరించు)
Affect(మార్పు కలుగజేయు, బాధించు)	Effect (ఫలము, ప్రయోజనము)
Altar (పూజావేదిక)	Alter (మార్పుచేయుట)
Ascent (ఆరోహణము)	Assent (ఆమోదము)
Bare (నగ్నమైన)	Bear (సహించు, ఎలుగుబంటి)
Berth (పడక)	Birth (పుట్టుక)
Break (బ్రద్దలుకొట్టు)	Brake (ఆపుచేయు సాధనము)
By (వలన, చేత, ద్వారా)	Buy (కొనుట)
Canvas (కేన్వాస్ గుడ్డ)	Canvass (ప్రచారము చేయు)
Ceiling(ఇంటి పైకప్పులోపలిభాగము)	Sealing (ముద్రవేయు)
Choir (గాయక గణము)	Coir (పీచు)
Cite (ఉదహరించు)	Site (నివాస స్థలము)
	Sight (చూపు)
Complementary (పూర్తిచేయునట్టి)	Complimentary (గౌరవప్రదమైన)
Confidant (విశ్వాసపాత్రుడు)	Confident (విశ్వాసముగల)
Corps (దళము)	Corpse (శవము)
Council (సంఘము)	Counsel (సలహా యిచ్చు)
Desk (వ్రాతబల్ల)	Dusk (సంధ్యచీకటి)
Dissent (భేదాభిప్రాయము చూపు)	Descent (అవరోహణము)
Diverse (వివిధములగు)	Divorce (విడాకులిచ్చు)
Dying (మరణించుట)	Dyeing (అద్దకము వేయు)
Emigrant (వలసపోయినవాడు)	Immigrant (వలస వచ్చినవాడు)
Eminent (ప్రసిద్ధమైన)	Imminent (త్వరలో తటస్థించు)

:y(నేరము గుఱించి ఆరాతీయుట)
సన్ను)
సంత, అంతమైన)
నేర్పుతో చేయుపని)
r (ముందు ఉదహరించబడిన)
(వెంద్రుకలు)

(పనుట)
(మదము)
పల)
t (యోధుడు)
(ముడి)
(తెలిసికొను)
(త్రోవచూపు)
(మాంసము)
ent (అధ్యక్షుడు)
బటానీ గింజలు)
(పూర్తిగా)
(హక్కు, సరైన)

(బాట, దారి)
దొర్లించుట, పాత్ర)
వేరు)
దొంగిలించు)
లెక్క, మొత్తము)
హద్యుడు)
(స్వేదము)
కు)

Inquiry (సమాచారము సేకరించుట)
I (నేను)
Fire (నిప్పు)
Feet (అడుగులు)
Farmer (రైతు)
Hire (బాడుగ);
Heir (వారసుడు)
Here (ఇక్కడ)
Heal (జబ్బు నయముచేయు)
Inn (భోజనశాల)
Night (రాత్రి)
Not (కాదు, లేదు)
No (కాదు, లేదు)
Lead (సీసము)
Meet (కలిసికొను)
Precedent (ఆచారము,సంప్రదాయము)
Peace (శాంతి); Piece (ముక్క)
Quiet (నిశ్శబ్దము)
Write (వ్రాయు);
Rite (మతసంబంధ కర్మ)
Rode (స్వారీ చేసెను)
Roll (జాబితా)
Route (మార్గము)
Steel (ఉక్కు)
Some (కొంత)
Son (కుమారుడు)
Sweet (తీయని)
Two (రెండు); Too (కూడ)

Vary (విభేదించు) Very (చాల)

Waist (నడుము) Waste (వృధా)

Wait (నిరీక్షించు) Weight (బరువు)

Weather (శీతోష్ణస్థితి) Whether ("అవునా? కాదా??" తెలిసికొన)

Week (వారము) Weak (బలహీనమైన)

Wheel (చక్రము) Weal (క్షేమము)

Whole (మొత్తము) Hole (బెజ్జము)

Won (జయించెను) One (ఒకటి)

Year (సంవత్సరము) Ear (చెవి)

Yet (ఇంకను, ఇనప్పటికి) At (వద్ద)

Yoke (బండి కాడి) Yolk (గ్రుడ్డులోని పచ్చసొన)

Stress on Syllables (సిల్‌బల్స్‌మీద ఒత్తిడి)

సాధారణముగా పదములలోని కొన్ని అక్షరములను- 'ఒత్తి పలుకు (Stress)' జరుగుచుండును. దీనినే "Accent" అని అంటారు. ఒక పదములో ఒక 'Syllable' మీద- 'Accent' వుంచిన....ఒక భాషాభాగముగాను, మరొక 'Syllable' మీద వుంచిన....మరొక భాషాభాగముగాను మార్పుచెందుటయే గాక... అర్థము కూడ మారగలదు.

Ex.:- "Lead" అను పదములోని- తొలి Syllable 'Le'ని నొక్కిపలుకుతూ... "లీడ్" అని ఉచ్చరించిన...."త్రోవచూపు"అను అర్థము వచ్చును. ఈ పదము 'క్రియ (verb)' అగును. ఐతే.... అదే పదములోని- రెండవ Syllable 'ad'ని ఒత్తి పలుకుతూ...."లెడ్" అని ఉచ్చరించిన...."సీసము" అను అర్థము వచ్చును. సదర పదమే....'నామవాచకము (Noun)' అగును.

ఇప్పుడు- ఏ పదములోని ఏ Syllable మీద 'stress' వుంచిన.... ఆ పదము ఏ అర్థముతో....ఏ భాషాభాగముగా రూపొందునో.... ఈ క్రింది పట్టికలను చూచి గ్రహించండి! ఇట్టివే మరికొన్ని పదములను సేకరించి, పట్టికలు తయారు చేసికొనిన ఎడల....ఉపయుక్తముగా నుండగలదు.

1] తొలి Syllable మీద 'Stress' వుంచిన....'Noun' గాను; తరువాత

Noun (నామవాచకము):	*Verb* (క్రియ):
*Ab*stract (ఏబ్‌స్ట్రాక్ట్)=సారాంశము	Ab*stract* (ఎబ్‌స్ట్రాక్ట్)=ఆకర్షించు
*At*tribute (ఏట్రిబ్యూట్)=గుణము	At*tribute* (ఎట్రిబ్యూట్)=ఆరోపించు
*Ca*n (కేన్)=డబ్బా	Ca*n* (కెన్)=(చేయ) కలుగుట
*Con*cert (కాన్‌సెర్ట్)=ఏకీభావము	Con*cert* (కన్‌సెర్ట్)=బృందనృత్యము చేయు
*Con*duct (కాన్‌డక్ట్)=నడవడి	Con*duct* (కన్‌డక్ట్)=నిర్వహించుట
*Con*flict (కాన్‌ఫ్లిక్ట్)=సంఘర్షణ	Con*flict* (కన్‌ఫ్లిక్ట్)=వ్యతిరేకించు
*Con*vert (కాన్వర్ట్)=మతము మార్చుకొనిన వ్యక్తి	Con*vert* (కన్వర్ట్)=మార్పుచేయు
*Con*vict (కాన్విక్ట్)=శిక్షననుభవించు నేరస్థుడు	Con*vict* (కన్విక్ట్)=శిక్షవిధించు
*De*sert (డెసర్ట్)=ఎడారి	De*sert* (డిసర్ట్)=వదలివేయు
*Es*say (ఎస్సే)=వ్యాసము	Es*say* (ఎస్సే)=ప్రయత్నించు
*Ex*ile (ఎక్సైల్)=దేశభ్రష్టత	Ex*ile* (ఎక్సైల్)= దేశమునుండి వెళ్లగొట్టు
*Ex*tract (ఎక్స్ట్రాక్ట్)=ఒక గ్రంథము నుండి స్వీకరింపబడిన భాగము	Ex*tract* (ఎక్స్ట్రాక్ట్)=బలవంతముగా తీసికొను
*Im*port (ఇమ్పోర్ట్)=దిగుమతి చేయబడిన సరకు	Im*port* (ఇంపోర్ట్)=దిగుమతి చేసికొను
*Ob*ject (ఆబ్జక్ట్)=వస్తువు	Ob*ject* (అబ్జెక్ట్)=వ్యతిరేకించు
*Per*fume (పెర్‌ఫ్యూమ్)=సువాసన ద్రవ్యము	Per*fume* (పెర్ఫ్యూమ్)= సువాసనతో నింపు
*Per*mit (పర్‌మిట్)=అనుమతి	Per*mit* (పర్మిట్)=అనుమతించు
*Re*cord(రికార్డ్)=జ్ఞాపకార్థము వ్రాయు	Re*cord* (రెకార్డ్)=లిఖించినది,గ్రంథము
*Sub*ject (సబ్జెక్ట్)=విషయము	Sub*ject* (సబ్‌జెక్ట్)=లొంగదీయు

మొదటి Syllable మీద 'Stress' వుంచిన....'Adjective' గాను; తరువాత Syllable మీద 'Stress' వుంచిన....'Verb' గాను రూపొందు ఆంగ్ల పదములు :

Adjective (విశేషణము):	*Verb* (క్రియ):
*Ab*sent (ఏబ్సెన్ట్)=హాజరుకాని	Ab*sent* (ఎబ్ సెంట్)=హాజరు కాకుండుట
*Fre*quent (ఫ్రీక్వెన్ట్)=తఱచుగా సంభవించు	Fre*quent* (ఫ్రిక్వెంట్)=తఱచుగా దర్శించు
*Pre*sent (ప్రెజెంట్)=ప్రస్తుతమున్న	Pre*sent* (ప్రెజన్ట్)=హాజరగుట, బహుమతి చేయు
*Sub*ject (సబ్జెక్ట్)=వశమైన	Sub*ject* (సబ్ జెక్ట్)=స్వాధీనము చేసికొను

3] తొలి Syllable మీద 'Stress' వుంచిన.... 'Noun' గాను; తరువాత Syllable మీద Stress వుంచిన.... 'Adjective' గాను రూపొందు ఆంగ్ల పదములు :

Noun (నామవాచకము):	*Adjective* (విశేషణము):
*Au*gust (ఆగస్ట్)=ఒక ఆంగ్లమాసము	Au*gust* (ఆగస్ట్)=గంభీరమైన
*Com*pact (కామ్ పేక్ట్)=ఒడంబడిక	Com*pact* (కాం పెక్ట్)=ఇమిడిపోయిన
*Ex*pert (ఎక్స్పెర్ట్)=నేర్పరి	Ex*pert* (ఎక్స్పర్ట్)=నేర్పరియైన
*In*valid (ఇన్వేలిడ్)=అశక్తుడు	In*valid* (ఇన్ వేలిడ్)=పనికిరాని
*Mi*nute (మినట్)=నిమిషము	Mi*nute* (మైన్యూట్)=మిక్కిలి స్వల్పమైన
*Pre*cedent (ప్రిసిడెంట్)=ప్రమాణము, దృష్టాంతము	Pre*cedent* (ప్రెసిడెన్ట్)=ముందు జరిగిన

Figures of Speech (భాషా చిత్రములు)

సాధారణముగా- అభిప్రాయ ప్రకటన కొఱకు ఎవరైననూ.... సరళమైన, సామాన్య పదములను ఉపయోగించుట అలవాటు! ఐతే.... కొందఱు సరళముగా కాక....చమత్కారముగానో, వర్ణనగానో, వ్యంగ్యముగానో.... ఇలా పలు విధములుగా భావప్రకటనచేస్తూ వుంటారు. ముఖ్యముగా-కథకులు, రచయితలు, కవులు.... పాఠక హృదయములకు హత్తుకొను రీతిలో.... ఆయా భావములను కళ్ళకు కట్టినట్లుగా తెలుపుట కొఱకు- పైన తెలిపిన పలువిధములను అనుసరిస్తూ వుంటారు. ఇట్టి విధానముతో చేయబడిన 'రచనల'ను తెలుగులో-"అలంకారయుక్త రచనల"నీ;

ఆంగ్లమున "Figures of Speech" అనీ అంటారు. "Figures" అనగా 'చిత్రములు' గనుక.... బహుశా ఆంగ్లేయులు వీనికి- "భాషా చిత్రములు" అను అర్థము వచ్చేలా ఈ పేరు పెట్టారేమో?!

వాక్యములయందు- ఈ అలంకార ప్రయోగము....మితముగను, సందర్భోచితముగను, భావస్ఫోరకముగను, అర్థవంతముగను వున్నయెడల ...ఆ శైలి- రమణీయముగను, హృద్యముగను, మధురముగను వుండగలదు.

మన ప్రాచీన కవులు- అలంకార ప్రయోగములో సిద్ధ హస్తులు! సంస్కృత భాషలో- అలంకారములకు ప్రత్యేక శాస్త్రమూ, ఆ శాస్త్రమునకు- విశిష్టస్థానమూ వున్నది. తెలుగు కవులునూ అలంకార ప్రియులే! ప్రాచీన కవులే కాక ....ఆధునిక తెలుగు కవులును అలంకార ప్రయోగమున నిష్ణాతులే!!

ఆంగ్ల భాషనందు- ఎన్నెన్నో ఆంగ్ల అలంకారములు ప్రాచుర్యములో నున్ననూ....తెలుగు(సంస్కృత)అలంకారములకు తుల్యముగానున్న కొన్ని ప్రధాన ఆంగ్ల అలంకారములు మాత్రము ఈ క్రింద వివరించబడినవి. వీటి లక్షణములను- ఉదాహరణములను పరిశీలించి, గ్రహించండి!

1] Simile (ఉపమాలంకారము) :- ఒక వస్తువును లేదా వ్యక్తిని-మరొక వస్తువుతో గాని లేదా మరొక వ్యక్తితో గాని ఏదో ఒక సమాన గుణముతో సరిపోల్చి చెప్పుటను "Simile" అని అంటారు. *Ex.*: 1] She runs like a hare (ఆమె-కుందేలువలె పరుగెత్తును). 2] The water in this lake is as clear as crystal (ఈ సరస్సునందలి నీరు స్ఫటికమువలె స్వచ్ఛముగా నున్నది).

2] Metaphor (రూపకాలంకారము) :- ఇద్దరు వ్యక్తులను గాని లేదా రెండు వస్తువులనుగాని సమాన గుణముతో ఊహాత్మకముగా సరిపోల్చి చెప్పుటను "Metaphor" అని అంటారు. *Ex.*:- 1] Jhansi Lakshmi Bai was a tigress on the battle-field(ఝాన్సీలక్ష్మీ బాయి-యుద్ధరంగమున ఆడపులిగా నుండెను). 2] The news was dagger to his heart (ఆ వార్త- అతని హృదయమునకు కత్తిపోటయ్యెను). **3] Hyperbole (అతిశయోక్తి అలంకారము) :-** ఒక- అంశమును వాస్తవమునకు మించి వర్ణించి, 'అతిశయోక్తి'గా చెప్పుటను-"Hyperbole"అని అంటారు. *Ex.* :- 1] The buildings of this city are touching the sky(ఈ నగరమందలి భవనములు ఆకాశమును తాకుచున్నవి). 2] If the time Cooperates I can put this entire World into my pocket(కాలము సహకరిస్తే- ఈ యావత్ ప్రపంచమునూ నా జేబులో పెట్టుకోగలను).

4] Irony (వ్యాజస్తుతి) :- మాటలతో- 'స్తుతి', భావమునందు- 'నింద' స్ఫురించునట్లు చెప్పటను- "Irony" అని అంటారు. *Ex*.:- 1] He Smokes, drinks and gambles and may be said to possess all the virtues (అతడు పొగ త్రాగును. మధుపానము చేయును. మరియు జూదమాడును. మరీ.... సుగుణములన్నియు అతని సొత్తని చెప్పకోవచ్చు కదా!) 2] Chandraswami is an honourable man and Lallu Prasad Yadav is a gentle man (చంద్రస్వామి నిజాయతీపరుడు! లల్లూ ప్రసాద్ యాదవ్ పెద్దమనిషి!!)

5] Sarcasm (వ్యాజనింద) :- నిందను గాని, హేళననుగాని మేళవించి చెప్పటను- "Sarcasm" అని అంటారు. *Ex*.:- 1] If there are no trees, the castor tree will be the greatest tree (ఎక్కడా చెట్లు లేకుంటే.... ఆముదపుచెట్టే మహావృక్షము కాగలదు).2] She would be the best house-wife on this earth if god had, created nonelse (దేవుడు ఇంకెవరినీ సృష్టించకుండా వుంటే.... ఈ ప్రపంచములో ఆమే ఉత్తమ ఇల్లాలు!).

6] Pathetic Fallacy (ఉత్ప్రేక్షాలంకారము) :- ప్రాణము లేనివి సైతము- ప్రాణమున్న వానివలె భావప్రకటన చేసినట్లు వర్ణించి చెప్పటను "Pathetic Fallacy" అని అంటారు. *Ex*.:-1]When a poet dies, the nature mourns her worshipper and celebrates his obsequies (ఒక కవి మరణిస్తే ... ప్రకృతి తన ఆరాధకునికి సంతాపము తెలుపుతుంది. అతని మరణాంతర వేడుకలను నిర్వహిస్తుంది). 2] When a beggar dies, the nature shedstears (ఓ బిచ్చగాడు తనువు చాలిస్తే.... ప్రకృతే కన్నీరు గారుస్తుంది).

7] Oxymoron (విరోధాభాసాలంకారము) :- ఒక వ్యక్తికి గాని లేదా ఒక వస్తువునకు గాని పరస్పర విరుద్ధములగు విశేషణములను ఒకేసారి ఉపయోగించి చెప్పటను "Oxymoron" అని అంటారు. *Ex*.:- 1] He is an intelligent idiot (అతడొక తెలివైన వెర్రివాడు)! 2] She has terrific beauty (ఆమె భయంకరమైన అందము గలది).

8] Litotes (ఆక్షేపాలంకారము) :- వ్యతిరేక పదమును ఉపయోగించుట ద్వారా....విరుద్ధభావము వచ్చునట్లు చేసి, మరింత నిర్ధారణగా చెప్పటను "Litotes" అని అంటారు. *Ex*.:- 1] She is no fool (ఆమె తెలివి తక్కువది కాదు). పై వాక్యములో- "ఆమె చాల తెలివైనది" అని చెప్పుట అసలు ఉద్దేశము! 2] He is a mayor of no mean city (అతడు చిన్న నగరమునకు మేయర్ కాడు). ఈ వాక్యములో- "అతడు చాల పెద్ద నగరమునకు మేయర్" అని చెప్పుట అసలు ఉద్దేశము!

ఉ-71, Acc. No.—o— 425

'జనప్రియ' వారి- తెలుగు+ఇంగ్లీష్ భాషా ప్రచురణలు

'ఇంగ్లీష్ గ్రామర్'కు సంబంధించిన అనేక ప్రధాన అంశముల మీద- స
అవగాహన మరియు భాషాభాగ ప్రయోగములో ఆధిపత్యము సంపాదించుటక
ఈ క్రింది గ్రంథములు చక్కగా ఉపయోగపడగలవు. ఈ గ్రంథముల అ
నము వలన.... ఆంగ్లభాషనందు- పట్టునూ, ప్రావీణ్యమునూ సాధింపగలరన
సందేహము లేదు. ఈ గ్రంథములన్నియూ.... తెలుగు ద్వారా ఆంగ్లభాష మ
ఆంగ్ల వ్యాకరణమును నేర్చుకొను విధముగా- సులభశైలిలో.... సరళ భ
వ్రాయబడినవి గనుక.... తప్పక చదవండి! తద్వారా ఆంగ్లభాషాసిద్ధిని పొంద

ఆర్టికల్స్ (A, An & The) మరియు వొకాబ్యులరీ

(ఆర్టికల్స్ మరియు ఆంగ్లపదజాలము మీద- సాధికారత సాధించుటకై కూర్చి
గ్రంథము!) వెల : రూ॥ 14

ఎ డిక్షనరీ ఆన్ కాంజుగేషన్ ఆఫ్ వెర్బ్స్

(సమగ్ర క్రియారూప నిష్పత్తి నిఘంటువు) వెల : రూ॥ 20

ఎ డిక్షనరీ ఆన్ ఎడ్జెక్టివ్స్

(సర్వోత్కృష్ట విశేషణ పదప్రయోగ నిఘంటువు) వెల : రూ॥ 15

కాంప్రహెన్సివ్ బుక్ ఆన్ కామన్ ఎర్రర్స్

(ఆంగ్లపదములు మరియు వాక్యనిర్మాణమునందు సాధారణముగా దొరలు
ములు-దిద్దుబాట్లు) వెల : రూ॥ 16

పెర్ఫెక్ట్ డిక్షనరీ (తెలుగు-ఇంగ్లీష్ నిఘంటువు)

(అనేకానేక తెలుగు పదములకు....ఆంగ్లార్థముల వివరణ మరియు ఆంగ్ల వా
సందం-కొన్ని పదముల ప్రయోగము) వెల : రూ॥ 12

డెవలప్ యువర్ వర్డ్ పవర్

(మీ ఆంగ్లపద సామర్థ్యమును- పెంపొందించుకొనుటకై రూపొందించిన....
సమానార్థ పదముల, వ్యతిరేకార్థ పదముల, సమోచ్చారణ పదముల జాబితాల
వెల : రూ॥ 8

ఇడియమ్స్ అండ్ ఫ్రేజెస్

(ఆంగ్లభాషా జాతీయములను, పదబంధములను- సందర్భోచితముగా ప్రయో

ఎ యునీక్ బుక్ ఆన్ 'యూసేజ్ ఆఫ్ ఎడ్జెక్టివ్స్'

(665 ఆంగ్ల విశేషణ పదములకు- తెలుగు అర్థములు; 1139 ఇంగ్లీష్- వాక్యములయందు- ఆయా పద ప్రయోగములు) వెల : రూ॥

ఎ యునీక్ బుక్ ఆన్ యూసేజ్ ఆఫ్ యాడ్‌వెర్బ్స్

(427 ఆంగ్ల క్రియా విశేషణ పదములకు- తెలుగు అర్థములు; 627 తెలుగు వాక్యములయందు ఆయా పదప్రయోగములు) వెల : రూ॥

డెస్క్‌వర్క్- 'ఇంగ్లీష్ గ్రామర్' పార్ట్-I : పార్ట్స్ ఆఫ్

(నిర్వచనములు-ఉదాహరణలు; అభ్యాసములు-జవాబులు) వెల : రూ॥

డెస్క్‌వర్క్- 'ఇంగ్లీష్ గ్రామర్, పార్ట్-II : టెన్స్

(కాలరీతులు నిర్వచనములు; పట్టికలు; అభ్యాసములు-జవాబులు)

వెల : రూ॥

'జనప్రియ' ఆంగ్ల భాష

('బ్రిలియంట్ ఇంగ్లీష్ లెర్నింగ్ కోర్స్' ఇంగ్లీష్ నేర్చుకోగోరే తెలు ప్రత్యేకముగా కూర్చిన.... 'ఆంగ్ల స్వబోధిని') వెల : రూ॥

స్పీడెక్స్ (ఇంగ్లీష్ స్పీకింగ్ కోర్స్)

(కేవలము '8 వారముల'లోనే- ఇంగ్లీష్ మాట్లాడుటను నేర్చుకునే స్పెష

వెల : రూ॥ 1

---

30 రోజులలో... ఇంగ్లీష్ నేర్చుకోండి!

(ఇంగ్లీష్‌లో- ధారాళముగా మాట్లాడుటకు సైంటిఫిక్ మెథడ్స్‌తో రూపొ విశిష్ట గ్రంథము!) వెల : రూ॥

ఇన్‌స్ట్రక్టివ్ ఇంగ్లీష్ గ్రామర్

(S.S.C., ఇంటర్, I.T.I , T.T.I., B.Ed. ట్రైనింగ్ పొందే వారికి ఆంగ్ల వ్యాకరణాభిమానులకూ అత్యంత ప్రయోజనాత్మక గ్రంథము!)

వెల : రూ॥ 1

పై గ్రంథములలో.... మీకు కావలసిన గ్రంథముల ఖరీదును- '**జన పబ్లికేషన్స్, తెనాలి-522 201**'కి M. O. ద్వారా పంపండి!

M.O. అందగానే .. సదరు పుస్తకములను- కేవలము **Rs.1-00**కి **V.P.B.**

"జనప్రియ" ప్రచురణలు :

"ఆంగ్ల భాష"ను అభ్యసించువారికి మరియు "పోటీ పరీక్ష"లకు హాజరయ్యే వారికి 'ఇంగ్లీష్' సమగ్ర పరిజ్ఞానాన్ని పెంపొందింపజేయు గ్రంథములు :

1) ఎ డిక్షనరి ఆన్-కాంజుగేషన్ ఆఫ్ "వెర్బ్స్"

(A Dictionary on Conjugation of "VERBS")

(ఇంగ్లీష్-తెలుగు) వెల : **Rs. 15-00**

2) ఆర్టికల్స్ (Articles) (A or an & the)

మరియు

వకాబ్యులరి (Vocabulary=పదజాలము)

హైస్కూల్, కాలేజి విద్యార్థులకు మరియు ఆంగ్ల-భాష, గ్రామర్... నేర్చుకొనగోరే- ఉత్సాహవంతుల కొరకై కూర్చిన... విశిష్ట గ్రంథము।

వెల : **Rs. 12-00**

3) లెర్నర్స్ డిక్షనరి (Learners DICTIONAR

(తెలుగు-ఇంగ్లీష్ వాక్య నిఘంటువు) వెల : Rs.

నూతన విధానం ద్వారా- ఆంగ్ల భాషను ఎవరికి వారే స్వయంగా- ఇంటివద్దనే నేర్చుకోవడానికి... ఉపకరించే పుస్తకం

4) స్పీడెక్స్ "ఇంగ్లీష్ స్పీకింగ్ కోర్స్"

(SPEEDEX "English Speaking Cou

కేవలం- "3" వారాల్లో- నూతన విధానం 'ఇంగ్లీష్ భాషను.... సులభంగా- మాట్లాడటం నేర్చుకోండి!

వెల : **Rs. 10-00**